RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 | సంచిక : 201 | ఆదివారం 16 - 02 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

## మా ప్రమేయం లేని ఒప్పందాలను అంగీకరించం



యుద్ధ విరమణపై తమ ప్రమేయం లేని ఎలాంటి చర్చలు తమకు ఆమోదయోగ్యం కాదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు.

కెమెల్‌నిత్‌స్కీ (ఉక్రెయిన్): యుద్ధ విరమణపై తమ ప్రమేయం లేని ఎలాంటి చర్చలు తమకు ఆమోదయోగ్యం కాదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. మిగతా 2లో

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధింపు




రాష్ట్రపతి పాలన విధిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్

ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా చేసిన రోజుల వ్యవధిలోనే రాష్ట్రపతి పాలన

జాతుల మధ్య ఘర్షణతో అట్టుడుకుతున్న మణిపూర్

మణిపూర్‌లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధించింది. జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తున్నట్లు మిగతా 2లో

## అన్ని దేశాలపైనా ప్రతీకార సుంకాలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికా దిగుమతులపై సుంకాలు విధించే అన్ని దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తామని ప్రకటించారు.

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికా దిగుమతులపై సుంకాలు విధించే అన్ని దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తామని ప్రకటించారు. మిగతా 2లో

### తెలంగాణకు పెట్టుబడులు

## వెల్లువెత్తుతున్నాయి




- హైబిజ్ టీవీ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- వాణిజ్యం, వ్యాపారం లేకుండా ప్రభుత్వాలు, వ్యవస్థలు నడవలేవని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు
- మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో హైబిజ్ టీవీ బిజినెస్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ 2వ ఎడిషన్‌ను ప్రారంభించారు.

## బీసీ రిజర్వేషన్‌పై

# కాంగ్రెసకు చిత్తశుద్ధి లేదు

### 19న విస్తృత స్థాయి సమావేశంపై కేటీఆర్, హరీశ్‌తో చర్చ

ఆ పార్టీ మోసాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లండి.. బీసీ నాయకులకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచన

సిల్వర్ జూబ్లీ వేడుకలు, భారీ సభ నిర్వహణపై దిశానిర్దేశం

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ సర్కార్‌కు లేదని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దుయ్యబట్టారు.

అధినేత అధ్యక్షతన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

పార్టీ రజతోత్సవాల నిర్వహణ, సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణంపై చర్చించనున్న నేతలు

పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్న మాజీ సీఎం

హైదరాబాద్ : స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ సర్కార్‌కు లేదని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దుయ్యబట్టారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. మిగతా 2లో



## పోలీసుల నుంచి ప్రాణహాని ఉంది




- పోలీసుల నుంచి తనకు ప్రాణ హాని ఉందని మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ న్యాయమూర్తికి ఫిర్యాదు చేశారు.
- 'నాకు శ్వాసకోశ ఇబ్బంది ఉందని చెబుతున్నా పోలీసులు నా పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారు.

## ఆర్డీఎస్ఎస్ పథకంలో చేరతాం

### ఆర్ఆర్ఆర్‌కి నిధుల కొరత లేదు

విద్యుత్ సంస్కరణల పథకంలో చేరికపై స్పష్టతనిచ్చిన ఉప ముఖ్యమంత్రి..

విద్యుత్‌పై మీడియాకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

ఆర్ అండ్ బీ ఆస్తుల సంరక్షణకు చర్యలు చేపట్టండి

ఉద్యోగ కల్పన కేంద్రాలుగా బీసీ స్టడీ సెంటర్లు

ప్రీ బడ్జెట్ సమావేశంలో మంత్రులు, అధికారులతో డిప్యూటీ సీఎం భేటీ



హైదరాబాద్: విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక పునర్వ్యవస్థీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్డీఎస్ఎస్)లో రాష్ట్రం చేరనుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం రాత్రి ప్రజాభవన్‌లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించి, మిగతా 2లో

### ఖజానా ఖాళీ.. తలలు పట్టుకుంటున్న సీఎం,డిప్యూటీ సీఎం



కేసీఆర్ ఖజానా ఖాళీ చేశారు. ఇప్పుడు నిధులు సర్దుబాటు చేయలేక సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తలలు పట్టుకుంటున్నారని' తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

హైదరాబాద్ : కేసీఆర్ ఖజానా ఖాళీ చేశారు. ఇప్పుడు నిధులు సర్దుబాటు చేయలేక సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం తెలంగాణ డిప్యూటీ సీఎం మిగతా 2లో

## గొప్ప నాయకుడు

# దామోదరం సంజీవయ్య

### చంద్రబాబుపై 420 కేసు నమోదు చేయాలి : వైఎస్ జగన్

పీలేరులో యువతిపై ప్రేమోన్మాది దాడిని ఖండించిన వైఎస్ జగన్

మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులు అర్పించారు.

'దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి..పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప నాయకుడు దామోదరం సంజీవయ్యగారు.



తాడేపల్లి : మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా మిగతా 2లో

## కూటమి నేతలకు అధికార మదం తలకెక్కింది




- ఏపీలో కూటమి ప్రభుత్వం అధికార మదాన్ని తలకి ఎక్కించుకుందని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్.
- కూటమి ప్రభుత్వంలో దుర్మార్గాలు, అరచకాలు పెచ్చరిల్లాయి. ఎవరికీ రక్షణ లేకుండా పోయిందన్నారు.
- కక్షలనే కర్తవ్యంగా మార్చుకున్నారని ఘాటు విమర్శలు చేశారు.

తాడేపల్లి: ఏపీలో కూటమి ప్రభుత్వం అధికార మదాన్ని తలకి ఎక్కించుకుందని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్. కూటమి ప్రభుత్వంలో దుర్మార్గాలు, అరచకాలు పెచ్చరిల్లాయి. ఎవరికీ రక్షణ లేకుండా పోయిందన్నారు. కక్షలనే కర్తవ్యంగా మార్చుకున్నారని ఘాటు విమర్శలు చేశారు. గన్నవరం కేసులో సత్యవర్ధన్‌ని మిగతా 2లో

## సంజీవయ్య జీవిత ప్రస్థానం

# స్ఫూర్తిదాయకం

నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులు అర్పించారు.

దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేసిన సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమని అన్నారు.

ఆ మహానుభావుని జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం తెలుగుజాతికి గర్వకారణమన్నారు.

దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన దేశసేవను, దళిత జనోద్ధరణను స్మరించుకుందామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

కర్నూలు నగరంలో నేడు అంతర్భాగంగా ఉన్న కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో ఓ సామాన్య నిరుపేద దళిత కుటుంబంలో 1921 ఫిబ్రవరి 14న దామోదరం సంజీవయ్య జన్మించారు మునెయ్య, సుంకలమ్మ దంపతులకు ఆయన ఐదో సంతానం.

అన్నమయ్య జిల్లాలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు.




అమరావతి: నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేసిన సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమని అన్నారు. ఆ మహానుభావుని జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం తెలుగుజాతికి గర్వకారణమన్నారు. దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన దేశసేవను, మిగతా 2లో

### ఆనందయ్య మందు విషయంలో

## అక్రమ కేసు పెట్టారు



- జగన్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై అక్రమ కేసు నమోదైంది.
- రైల్వే కోర్టులో వాయిదాకు శుక్రవారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు.
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పుణ్యమా అంటూ కోర్టులో ముద్దాయిగా నిలబడాల్సి వచ్చిందని చెప్పారు.

నెల్లూరు: జగన్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై అక్రమ కేసు నమోదైంది. మిగతా 2లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

ఆదివారం 16 - 02 - 2025

# అన్ని దేశాలపైనా ప్రతీకార సుంకాలు



ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంతో భారత్పై తీవ్ర ప్రభావం పడే అవకాశముంది. ప్రధాని మోదీతో భేటీకి కొన్ని గంటల ముందే ట్రంప్ ఈ ప్రకటన చేయడం గమనార్హం.” విదేశీ వాణిజ్యంలో న్యాయమైన ప్రయోజనాల కోసం ప్రతీకార సుంకాలను వసూలు చేయాలని నిర్ణయించుకున్నాను. అంటే అమెరికా దిగుమతులపై ఏ దేశాలు సుంకాలు వసూలు చేసినా.. తిరిగి ఆయా దేశాలపై సుంకాలు వసూలు చేస్తాం. అలాగని ఎక్కువ, తక్కువ కాకుండా.. ఆయా దేశాలకు మాకు ఎంత మేర సుంకం విధిస్తున్నాయో, దానికి తగ్గట్లే మేం కూడా వసూలు చేస్తాం” ట్రంప్ స్పష్టం చేశారు. వాణిజ్య పాలసీల విషయంలో కొన్ని సార్లు అమెరికా మిత్ర దేశాలు శత్రువులకంటే దారుణంగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.కార్యనిర్వాహక చర్య ద్వారా ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వచ్చే అవకాశాలు లేవు. అయితే, ట్రంప్ ఆర్థిక బృందం పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాత వారాల వ్యవధిలోనే అమల్లోకి రావొచ్చని ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ పేర్కొంది.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధింపు

కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం కొద్ది రోజుల వ్యవధిలోనే కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది.మణిపూర్ గవర్నర్ సమర్పించిన నివేదికతో పాటు ఇతర నివేదికల సమాచారాన్ని పరిశీలించిన మీదట అక్కడ రాజ్యాంగబద్ధ పాలనను కొనసాగించే పరిస్థితి లేదని అంచనాకు వచ్చామని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతికి సంక్రమించిన అధికారాలతో రాష్ట్రపతి పాలన విధిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాల్లో పేర్కొన్నట్లు వెల్లడించింది.

# సంజీవయ్య జీవిత ప్రస్థానం స్ఫూర్తిదాయకం

దళిత జనోద్ధరణను స్మరించుకుందామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.కర్నూలు నగరంలో నేడు అంతర్భాగంగా ఉన్న కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో ఓ సామాన్య నిరుపేద దళిత కుటుంబంలో 1921 ఫిబ్రవరి 14న దామోదరం సంజీవయ్య జన్మించారు మునెయ్య, సుంకలమ్మ దంపతులకు ఆయన ఐదో సంతానం. కూలి పనులకు వెళ్తే తప్ప పూట గడవని కుటుంబం వారిది. జీవనాధారం కోసం పశువులు కాయడం, కూలి పనులకు వెళ్లడం, పొలాలు కౌలుకు తీసుకొని సాగు చేయడం, ఖాళీ సమయాల్లో చేనేత వస్త్రాలు విక్రయించేవారని అప్పటి పెద్దల ద్వారా తెలుసుకున్నామని స్థానికులు గుర్తుచేసుకుంటున్నారు. ఆయన జన్మించేనాటికి ఇంట్లో అందరూ నిరక్షరాస్యులే. అయితే, సంజీవయ్యకు చదువు పట్ల అమిత ఆసక్తి. అది గుర్తించిన అన్న చిన్నయ్య, మేనమామల ప్రోత్సాహంతో సంజీవయ్య చదువులో ఒక్కో మెట్టు ఎక్కారు. బ్రిటిష్ పాలనలో పలు ప్రభుత్వ ఉద్యోగాలు చేశారు. కేంద్ర ప్రజా పనుల తనిఖీ అధికారిగా పని చేస్తుండగా న్యాయమూర్తి జస్టిస్ కేఆర్ కృష్ణయ్యతో పరిచయం అయింది ఆయన ప్రోత్సాహంతో మద్రాస్‌లో న్యాయవిద్యను అభ్యసించారు. గణపతి శాస్త్రి, జాస్తి రామలక్ష్మమ్మ దగ్గర జూనియర్‌గా పనిచేశారు. 1950లో భారత్ గణతంత్ర దేశంగా ఆవిర్భావం తర్వాత ఒక వ్యక్తికి ఒకే పదవి అనే నిబంధన వచ్చింది. కర్నూలుకు చెందిన సర్దార్ నాగప్ప ఎమ్మెల్యే, ఎంపీ రెండు పదవుల్లో ఉండగా.. ఎమ్మెల్యే పదవి ఉంచుకుని ఎంపీ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఆ సీటు ఎస్సీ రిజర్వుడు కావడంతో, రామలక్ష్మమ్మ సిఫారసుతో ఆ పదవి సంజీవయ్యను వరించింది. 1952లో ఎమ్మెల్యేగా గెలిచి రాజాజీ కేబినెట్‌లో చేరారు. అప్పటికి ఆయన వయసు 31ఏళ్లే. ఆంధ్ర రాష్ట్రం తొలి సీఎం ప్రకాశం పంతులు కేబినెట్‌లోను, బెజవాడ గోపాలరెడ్డి కేబినెట్‌లోను, ఉమ్మడి ఏపీ తొలి సీఎం నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలోను బాధ్యతలు చేపట్టారు. ప్రధానులు నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ మంత్రివర్గంలో పనిచేశారు. నెహ్రూ, ఇందిర హయాంలో రెండు పర్యాయాలు ఏఐసీసీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించారు. నీలం సంజీవరెడ్డి కొన్ని కారణాలతో 1960లో పదవి కోల్పోయారు. నీలం స్థానంలో అప్పటి కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా నియమించింది. ఓ దళిత నాయకుడు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోవడం దేశంలోనే అది ప్రథమం. 1960-1962 వరకు ఆ పదవిలో కొనసాగారు. ఉపాధ్యాయురాలు కృష్ణవేణితో 1954 మే7న సంజీవయ్య వివాహం జరిగింది. ఆయన 1967 ఎన్నికల ప్రచారంలో రోడ్డు ప్రమాదానికి గురై.. దీర్ఘకాలంగా కోలుకోలేకపోయారు. 1972 మే7న ఢిల్లీలో గుండెపోటుతో మృతి చెందారు.అన్నమయ్య జిల్లాలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. నిందితునిపై కఠిన చర్యలకు ఆదేశించారు సీఎం. అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ప్యారంపల్లె గ్రామంలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే బాధిత యువతికి, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు.

మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలో 1.2 లక్షల మందికి ఏఐ సాంకేతికతలో శిక్షణ కు 3 కొత్త కార్యక్రమాలను మైక్రోసాఫ్ట్ ప్రారంభించింది. సంస్థ కార్యకలాపాల విస్తరణలో భాగంగా హైదరాబాద్ గచ్చిబౌలిలో కొత్తగా నిర్మించిన భవనాన్ని సీఎం గురువారం ప్రారంభించారు. ‘మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ నడుమ సుదీర్ఘ భాగస్వామ్యం ఉంది. అంతర్జాతీయ ఆవిష్కరణలపై హైదరాబాద్ నుంచి మైక్రోసాఫ్ట్ ఎంతో ప్రభావాన్ని చూపింది. సంస్థ కార్యకలాపాల విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభి స్తాయి. వారి సాధికారతకు కూడా ఇది దోహదపడుతుంది. భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీదే. మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ‘అడ్వాంటేజ్ తెలంగాణ’కార్యక్రమం ప్రారంభమైంది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు తెలంగాణలో స్టార్టప్ వాతావరణాన్ని బలోపేతం చేస్తాయి. ఏఐ టూల్స్‌తో, ప్రపంచవ్యాప్త నెట్‌వర్క్‌తో అనుసంధానం చేస్తాయి. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఫ్యూచర్ సిటీలో ‘ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్’ను ఏర్పాటు చేస్తోంది. ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను ఈ సెంటర్ అభివృద్ధి చేస్తుంది.

# కూటమి నేతలకు అధికార మదం తలకెక్కింది

పోలీసులు వేధించి, అక్రమంగా నిర్బంధించారని చెప్పుకొచ్చారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..‘రాష్ట్రంలో రాజ్యాంగం అమలు కావటం లేదు. కూటమి ప్రభుత?ం ఏర్పడిన తర్వాత దుర్మార్గాలు, అరాచకాలు పెరిగాయి. ఎవరికీ రక్షణ లేకుండా పోయింది. తిరుపతిలో జనసేన నేత కిరణ్ రాయల్ దుర్మార్గానికి లక్ష్మి అనే మహిళ బలైంది. చివరికి ఆమె మీదనే రివర్స్ కేసు పెట్టించి పక్క రాష్ట్రాల పోలీసులతో అరెస్టు చేయించారు. రాష్ట్రంలో అరెస్టులే తమ లక్ష్యం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. కక్షలనే కర్తవ్యంగా మార్చుకున్నారుగన్నవరం కేసులో సత్యవర్ధన్‌ని పోలీసులు వేధించి, అక్రమంగా నిర్బంధించారు. సత్యవర్ధన్ నిజంగా కిడ్నాప్ అయితే పోలీసులకు ఎలా దొరికాడు?. గన్నవరం కేసులో తనను సాక్షిగా పిలిచి, ఫిర్యాదుదారుడిగా చేశారంటూ సత్యవర్ధనే జడ్జికి చెప్పాడు. దీన్ని తట్టుకోలేక వల్లభనేని వంశీ మీద అక్రమంగా మరో కేసు పెట్టి జైలులో పెట్టారు. కూటమి ప్రభుత్వం అధికార మదాన్ని తలకి ఎక్కించుకుంది. కూటమి నేతలకు ప్రజల మీద ఏమాత్రం ప్రేమ లేదు. చట్టం, న్యాయం అంటే వీరికి గౌరవం లేదు.గిట్టుబాటు ధరల్లేక రైతులు అల్లాడుతుంటే వారిని పట్టించుకోవడం లేదు. పరిపాలనను పూర్తిగా గాలికి వదిలేశారు. గన్నవరంలో టీడీపీ కార్యకర్తలే తమ పార్టీ ఆఫీసుపై దాడి చేసుకున్నారు. టీడీపీ నాయకుడు పట్టాభి ఏకంగా పోలీసుల మీద దాడులు చేయించాడు. వారి చేతిలో సీఐ కనకారావు గాయపడ్డారు. తర్వాత కేసు మొత్తాన్ని మార్చేశారు. వైఎస్సార్‌సీపీ పార్టీ ఆఫీసు మీద దాడి జరగటం, దగ్గర్లోనే అగ్ని ప్రమాదాలు జరగటంపై మాకు అనుమానాలు ఉన్నాయి. దోషులపై కనీస చర్యలు కూడా తీసుకోని చేతగాని ప్రభుత్వం ఇది. ప్రత్యర్థులపై అక్రమ కేసులు పెట్టడం దగ్గర్నుంచి జైలు పాలు చేయటం వరకు అన్నీ ప్రభుత్వ పెద్దలే నిర్ణయిస్తున్నారు అని వ్యాఖ్యలు చేశారు.

## ఆనందయ్య మందు విషయంలో అక్రమ కేసు పెట్టారు

రైల్వే కోర్టులో వాయిదాకు శుక్రవారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పుణ్యమా అంటూ కోర్టులో ముద్దాయిగా నిలబడాల్సి వచ్చిందని చెప్పారు. ఆనందయ్య మందు విషయంలో అక్రమ కేసు పెట్టారని గుర్తుచేశారు. కాకాణి ఏదేదో మాట్లాడుతున్నారని... తనకు కోట్లకు పైగా ఆస్తులున్నాయని ఆరోపణలు చేశారని అన్నారు. మలేషియాలో రూ.1000 కోట్లు ఆస్తులున్నాయని అన్నావ్. అవే ఎక్కడో చూపమంటే ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. తన అల్లుడు, తన తాత దగ్గర నుంచి వారంత కాంట్రాక్టర్లుగా ఉన్నారని వివరించారు. వారికి తాను విల్లా కొనిచ్చేదేమిటి? అని నిలదీశారు. రాందాసు కండ్రిగలో ఎకరా రూ.కోటి, లే అవుట్ వేస్తే ఎకరా రూ.3 కోట్లు అవుతుందని చెప్పుకొచ్చారు.ఎన్నికల కోడ్‌కు ఒక్క రోజు ముందు కాకాణి గోవర్ధన్ రెడ్డి 57.5 ఎకరాలు కొట్టేశారని ఆరోపించారు. ఎకరా రూ.15లక్షలకే ఆయన లాగేసుకున్నావని విమర్శించారు. ఒక్క రోజు ముందు నీ అల్లుడు ఆ కంపెనీకి సీఈఓ, అదే రోజు ప్రభుత్వం జీవో, భూములు అప్పగింత. అదేమిటో చెప్పకుండా తనపై అర్థం పర్థంలేని ఆరోపణలను కాకాణి గోవర్ధన్ రెడ్డి చేస్తున్నారని ధ్వజమెత్తారు. తన పెద్దనాన్న స్వాతంత్రం కోసం జైలుకు పోయొచ్చారని గుర్తుచేశారు.రూ.కోట్ల విలువ చేసే తమ సొంత భూములు పేదల ఇళ్లు, స్కూళ్లు, కాలేజీలకు ఇచ్చామని గుర్తుచేశారు. కాకణి కుమార్తె బాగుండాలని తాను కోరుకుంటానని చెప్పారు. 2014, 2019, 2024లో కాకాణి గోవర్ధన్ రెడ్డి సమర్పించిన అఫిడవిట్లలో ఆస్తులు ఎలా పెరిగాయో చెప్పాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. ఒక ఆఫీసు కొనుక్కుంటే తప్పా అని ప్రశ్నించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డికి సిగ్గూ శరం లేదని విమర్శించారు. స్వాతంత్రానికి ముందు తమకు ఫారిన్ కారు ఉండేదని... సినిమా హాలు, భూములు అమ్ముకున్నామని తెలిపారు.

## ఖజానా ఖాళీ.. తలలు పట్టుకుంటున్న సీఎం,డిప్యూటీ సీఎం

మల్లు భట్టివిక్రమార్క తలలు పట్టుకుంటున్నారని’ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాష్ట్ర రాజకీయాలపై ఆయన మీడియాతో మాట్లాడారు. బండి సంజయ్ ,కిషన్ రెడ్డి కోతల రాయుళ్లు.ఐటీఐఆర్ తీసుకొచ్చి బీజేపీ నేతలు మాట్లాడాలి. నేనేంటో,నా పనితనం ఏంటో రాష్ట్ర నేతలకు, ఎంపీ రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలకు తెలుసు. నా అవసరం అనుకుంటే జగ్గారెడ్డికి పదవి ఇస్తారు. జగ్గారెడ్డి పదవి ఉన్నా ..లేకున్నా పార్టీ కోసం పనిచేస్తూనే ఉంటాడు.బీజేపీ నేతలు సీఎం రేవంత్‌ను రెచ్చగొట్టి తిట్టించుకుంటారు. ఎన్నికలకు చాలా సమయం ఉంది.. పింక్ బుక్ అంటూ రెచ్చగొట్టకు కవిత. కేసీఆర్ ఖజానా ఖాళీ చేశారు. నిధులు సర్దుబాటు చేయలేక మా సీఎం, డిప్యూటీ సీఎం తలలు పట్టుకుంటున్నారు.వరంగల్‌కు రావాలంటే రాహుల్ గాంధీ భయపడతారా?..రాహుల్ గాంధీ ఒంట్లోనే భయం లేదు.. కన్యాకుమారి టూ కాశ్మీర్ పాదయాత్ర చేశారు. కేసీఆర్ కనీసం పది కిలోమీటర్లు పాదయాత్ర చేయగలరా? ఐటీఐఆర్ కోసం అవసరం అయితే కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ను కలుస్తా. ఐటీఐఆర్ ద్వారా వేల ఉద్యోగాలు తెలంగాణ నిరుద్యోగులకు వస్తాయి’ అని అన్నారు.

# తెలంగాణకు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి

మాదాపూర్: వాణిజ్యం, వ్యాపారం లేకుండా ప్రభుత్వాలు, వ్యవస్థలు నడవలేవని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. మాదాపూర్‌లోని హెచ్‌ఐసీసీలో గురువారం హైబిజ్ టీవీ బిజినెస్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ 2వ ఎడిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కీలక రంగాలలో అమూల్యమైన సేవలు అందించిన వారికి అవార్డులను అందజేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఏడాదికాలంలో ప్రభుత్వం వ్యాపారరంగ అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించిందని తెలిపారు. 2023లో తెలంగాణ అభివృద్ధి 2ఎక్స్‌గా ఉందని, రాబోయే నాలుగు సంవత్సరాలలో దాన్ని 10ఎక్స్‌కు చేరుస్తామన్నారు. తెలంగాణకు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో రూ.1.7 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రం సాధించడమే అందుకు నిదర్శనమని చెప్పారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని గుర్తించి ప్రోత్సహిస్తున్నందుకు హర్షం వ్యక్తంచేశారు. పారిశ్రామిక రంగానికి ప్రభుత్వ సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 11 మందికి లెజెండ్ పురస్కారాలను అందజేశారు. సీఎస్ఆర్ కేటగిరీలలో ఉత్తమ గ్రూప్‌గా ఐటీసీకి అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, టీజీఐఐసీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, సుచిరిండియా సీఈఓ డాక్టర్ లయన్ వై.కిరణ్, భారతీ సిమెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, హైబిజ్ టీవీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల నుంచి ప్రాణహాని ఉంది

విజయవాడ: పోలీసుల నుంచి తనకు ప్రాణ హాని ఉందని మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ న్యాయమూర్తికి ఫిర్యాదు చేశారు. ‘నాకు శ్వాసకోశ ఇబ్బంది ఉందని చెబుతున్నా పోలీసులు నా పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారు. అరెస్ట్ విషయంలో పూర్తిగా సహకరించినా నన్ను ఇబ్బందులకు గురి చేశారు. నాకు వైద్య సహాయం అందకుండా పోలీసులు ప్రతీక్షణం అడ్డుకున్నారు. అరెస్ట్ నుంచి కోర్టుకు తరలించే వరకు పోలీసులు నా పట్ల అనుచితంగా ప్రవర్తించారు’అంటూ న్యాయమూర్తికి స్టేట్‌మెంట్ ఇచ్చారు. కాగా, విజయవాడ జైల్లో ఉంటే వంశీ ప్రాణాలకు ముప్పు ఉంటుందని ఆయన కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతకుముందు, వల్లభనేని వంశీ పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన సతీమణి పంకజశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. నా భర్తను పోలీసులు ఎందుకు అరెస్ట్ చేశారో, ఏ కేసులో అరెస్ట్ చేశారో ఇప్పటికీ చెప్పలేదని వాపోయారు. గురువారం రాత్రి 14 రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్ ఇస్తూ 4%ఫ్ర-ాజవీవీ% కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కాగా విజయవాడ సబ్ జైల్‌కి పోలీసులు వంశీని తరలించారు. వల్లభనేని వంశీతో పాటు లక్ష్మీపతి, కృష్ణప్రసాద్‌ను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

# ఆర్డీఎస్ఎస్ పథకంలో చేరతాం

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలను, సాధించిన పురోగతిని వివరించారు.కేంద్రం 2021 ఆగస్టు 17న ప్రవేశపెట్టిన ఆర్డీఎస్ఎస్ పథకంలో రాష్ట్రం చేరినా, కేంద్రం పెట్టే షరతుల్లో భాగంగా వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లను బిగించే ప్రసక్తే లేదన్నారు. రామగుండంలో తెలంగాణ జెన్‌కో ఆధ్వర్యంలోనే 800 మెగావాట్ల కొత్త థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తామని తెలిపారు. గతంలో తాము పేర్కొన్నట్టు ఇందులో సింగరేణి సంస్థ భాగస్వామ్యం ఉండదన్నారు. ప్రస్తుత వేసవిలో రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 16,877 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశామని, రాష్ట్రం 21,398 మెగావాట్ల గరిష్ట విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని కలిగి ఉండడంతో ఇబ్బంది ఉండదన్నారు.రాష్ట్ర గరిష్ట విద్యుత్ డిమాండ్ 2030 నాటికి 24 వేల మెగావాట్లు, 2035 నాటికి 31,809 మెగావాట్లకు పెరగనుందని అంచనా వేశామని చెప్పారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను తీర్చేందుకుగాను ఇటీవల న్యూ ఎనర్జీ పాలసీని ప్రకటించామన్నారు. 2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. విద్యుత్ సబ్సిడీల కింద గతేడాది డిస్కంలకు 18,615 కోట్లను చెల్లించినట్టు భట్టి వెల్లడించారు.రాష్ట్ర బడ్జెట్‌ను వచ్చేనెల ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రీ బడ్జెట్ సమావేశాలను చేపట్టారు. గురువారం సచివాలయంలో ఆయా శాఖలకు కేటాయింపులకు సంబంధించి రహదారు లు - భవనాలు, బీసీ సంక్షేమ శాఖల మంత్రులు, అధికారు లతో సమావేశమయ్యారు, ఆర్అండ్‌బీకి సంబంధించి ఆర్ఆర్ఆర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని భట్టి, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికా రులను ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు సవివర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) 3డి డిజైన్లు వంటి పనులను సత్వరం పూర్తిచేయాలని, ఎలాంటి నిధుల కొరత లేదని స్పష్టం చేశా రు.ఎంత వేగంగా పనులు చేపడితే అంత వేగంగా నిధులు మంజూరు చేస్తామని భట్టి అధికారులకు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్అండ్‌బీ శాఖకు ఉన్న ఆస్తులపై నివేదిక రూపొందించాలని, విలువైన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి వచ్చే రహదారులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం మేరకు రోడ్లు, భవనాల శాఖ అధికారులు పనులు చేపట్టి నిధులు సద్వినియోగం చేయాలని ఆదేశించారు.కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణానికి ఆర్అండ్‌బీ శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో ఏవియేషన్ రంగానికి తగిన ప్రోత్సాహం అందిస్తామని మంత్రులు తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, వికాస్‌రాజ్, డిప్యూటీ సీ ఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, సెక్రటరీ దాసరి హరిచందన, ఆర్థిక శాఖ సెక్రటరీ హరిత తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్ల, గురుకులాల బకాయిలు చెల్లిస్తాం..

అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్ల, గురుకులాల అద్దె బకాయిలు వెంటనే చెల్లిస్తామని అందుకు, ప్రతిపాదనలు తీసుకురావాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ప్రీబడ్జెట్ సమావేశం నిర్వహించారు. బీసీ స్టడీ సెంటర్లు ఉద్యోగ కల్పన కేంద్రాలుగా ఉండాలని భట్టి అధికారులను ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాబ్ క్యాలెండర్‌ను అనుసరించి స్టడీ సెంటర్లలో కోచింగ్ నిర్వహించాలని కోరారు.డీఎస్సీ, బ్యాంకింగ్ వంటి పరీక్షలపైన దృష్టి సారించాలని ఆదేశించారు. ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సుల కొనుగోలు.. వాటి నిర్వహణకు అవసరమైన చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుపై కూడా సమావేశంలో చర్చించారు. ఆర్టీసీ ఆస్తులు, నిర్వహణ, ఆదాయ వనరులపై మంత్రులు అధికారులను అడిగారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప నాయకుడు దామోదరం సంజీవయ్య

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోన్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.‘దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి..పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప నాయకుడు దామోదరం సంజీవయ్యగారు. పాలనలో కూడా తనదైన ముద్రవేసి.. ప్రజల హృదయాల్లో నిలిచి పోయారు. నేడు దామోదరం సంజీవయ్య గారి జయంతి సందర్భంగా మనస్ఫూర్తిగా నివాళులు’ అని ట్వీట్‌లో పేర్కొన్నారు. ఏపీ ప్రజలకు అనేక హామీలిచ్చి మోసం చేసిన చంద్రబాబుపై 420 కేసు ఎందుకు నమోదు చేయవద్దని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వైసీపీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు నెరవేర్చని కూటమి నాయకుల కాలర్ పట్టుకునే రోజులు దగ్గర్లో ఉన్నాయని అన్నారు.గత ఎన్నికల్లో తాను అబద్ధాలు చెప్పలేకపోవడం వల్ల కూటమి కంటే మనకు 10 శాతం ఓట్లు మాత్రమే తగ్గాయని, అన్నారు. రాజకీయాల్లో విశ్వసనీత, విలువలు ఉండాలని వెల్లడించారు. రాష్ట్రంలో విద్య, వైద్యం , పారిశ్రామిక రంగాలు తిరోగమనంలో ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ఇసుక మద్యం, పేకాట మాఫియాలు నడుస్తున్నాయని ఆరోపించారు.వైసీపీ హయాంలో కరోనా వల్ల కార్యకర్తలకు చేయాల్సింది చేయలేకపోయామని, ఇకపై జగన్ 2.0 పాలనలో కార్యకర్తలకు పెద్దన్నగా ఉంటానని హామీ ఇచ్చారు. అన్యాయాలు ఎవరూ చేసినా వదిలిపెట్టబోమని, వారిని చట్టం ముందు నిలబెడతామని పేర్కొన్నారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, విడదల రజని, ఎంపీ అయోధ్య రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పిన్నెల్లి , నియోజకవర్గాల సమన్వయ కర్తలు పాల్గొన్నారు.పీలేరులో యువతిపై ప్రేమోన్మాది చేసిన దాడిని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఖండించారు. ఈ మేరకు వైఎస్ జగన్ శుక్రవారం(ఫిబ్రవరి 14) ఒక ప్రకటన విడుదల చేశారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని కోరారుబాధిత యువతి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండాలన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అందుకే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇకనైనా మహిళల భద్రతపై దృష్టిసారించాలని ప్రభుత్వానికి సూచించారు.కాగా,అన్నమయ్య జిల్లాలో శుక్రవారం ఉదయం దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రేమికుల దినోత్సవం రోజునే ప్రేమోన్మాది అమానుషానికి ఒడిగట్టాడు. ప్రేమ పేరుతో వేధించి యువతిపై యాసిడ్ దాడికి పాల్పడ్డాడు ప్రేమోన్మాది. దీంతో, వెంటనే బాధితురాలిని మదనపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చికిత్స అందిస్తున్నారు.వివరాల ప్రకారం.. అన్నమయ్య జిల్లాలోని గుర్రంకొండ మండలంలోని ప్యారంపల్లెకు చెందిన గౌతమి(23)పై ప్రేమోన్మాది గణేష్ యాసిడ్ దాడి చేశాడు. ఆమె తలపై కత్తితో పొడిచి ముఖంపై యాసిడ్ పోశాడు. దీంతో, బాధితురాలు విలవిల్లాడిపోయింది. ఈ క్రమంలో వెంటనే ఆమెను మదనపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఇటీవలే గౌతమికి పెళ్లి నిశ్చయం అయ్యింది. ఏప్రిల్ 29న ఆమెకు పీలేరు జగన్ కాలనీకి చెందిన శ్రీకాంత్‌తో పెళ్లివివాహం జరగనుంది. ఈ నేపథ్యంలోనే గౌతమి పెళ్లిపై గణేష్ రగిలిపోయాడు. దీంతో ఆమెపై దాడికి పాల్పడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తప్పకుండా తిరిగి చెల్లిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ట్విట్టర్‌లో ఎవరైనా కామెంట్ పెట్టినా, ఫేస్‌బుక్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్ పెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆమె విమర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామెంట్ చేస్తే చాలు పోలీసులు ఇంటికి వచ్చి అరెస్ట్ చేస్తున్నారని ఆరోపించారు.రాహుల్ గాంధీ తన జేబులో రాజ్యాంగాన్ని పెట్టుకొని తిరుగుతున్నారని, ఇక్కడ రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగాన్ని కాలరాస్తున్నారని ఆమె విమర్శించారు. వేధింపులకు సంబంధించి లెక్కలు ఎలా రాయాలో, ఉద్యమాలు ఎలా చేయాలో తమకు జయశంకర్ సార్ నేర్పించారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు. కార్యకర్తలందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.బీసీ బిల్లును కేంద్రానికి పంపించి చేతులు దులుపుకుందిబీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి, కేంద్రానికి పంపించి చేతులు దులుపుకుందని కవిత ఆరోపించారు. అసెంబ్లీలో ఒక్క బిల్లు కాకుండా, మూడు వేర్వేరు బిల్లులు పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యలో 46 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు, ఉద్యోగాల్లో 46 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మరొక బిల్లు పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.

# బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెసకు చిత్తశుద్ధి లేదు

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని వ్యవసాయక్షేత్రంలో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్, పలువురు నాయకులు గురువారం కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కులగణనపై బీఆర్ఎస్ చేపట్టిన నిరసనలతో ప్రభుత్వం దిగివచ్చిందని, రీ సర్వే చేపట్టిందని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేసే దాకా ప్రభుత్వంపై పోరాటానికి ప్రజలను సమాయత్తం చేయాలన్నారు. కాగా, బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ఆవిర్భవించి 25 ఏళ్లు కావస్తున్న నేపథ్యంలో.. త్వరలో సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించేందుకు ఆ పార్టీ సమాయత్తమవుతోంది.ఈనెల 19న పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో తగిన ఏర్పాట్లు చేయాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కేసీఆర్ ఆదేశించారు. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణ, పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం తదితర అంశాలపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఈ నేపథ్యంలో ఎర్రవెల్లి ఫాంహౌసలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో కేసీఆర్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. 19న నిర్వహించే విస్తృత స్థాయి సమావేశంతోపాటు ఇటీవల ప్రకటించిన సభకు సంబంధించిన తేదీ, వేదిక వంటి అంశాలపై లోతుగా చర్చించినట్లు తెలిసింది. కాగా, కులగణనలో వైఫల్యాలను డిప్యూటీ సీఎం భట్టి పరోక్షంగా అంగీకరించారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెసపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, ఆ కారణంగానే స్థానిక ఎన్నికలను మరింత ఆలస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సుదీర్ఘ విరామం తర్వాత ఈ నెల 19న పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు రానున్నారు. పార్టీ ఆవిర్భవించి ఈ ఏడాది ఏప్రిల్‌కు 25 ఏళ్లు కానుంది. ఈ నేపథ్యంలో పార్టీ రజతోత్సవాల నిర్వహణతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు ఈ నెల 19న బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభమయ్యే ఈ భేటీకి పార్టీ రాష్ట్ర కార్యవర్గంతో పాటు జిల్లా అధ్యక్షులు, తాజా, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ప్రభుత్వ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, మాజీ జెడ్పీ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీలకు పార్టీ తరఫున ఆహ్వానం పంపించారు. కేసీఆర్ అధ్యక్షత న జరిగే పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ నిర్మాణానికి సంబంధించి దిశానిర్దేశం చేస్తారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు.

బహిరంగ సభ వేదిక ఖరారు చేసే అవకాశం

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ అనుసరించాల్సిన కార్యాచ రణపైనా ఈ భేటీలో సమగ్రంగా చర్చిస్తారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఒత్తిడి పెంచడంతో పాటు ప్రజల హక్కులను కాపాడే దిశగా పార్టీ పరంగా నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశా నిర్దేశం చేస్తారు. ఈ నెలాఖరులో బీఆర్ఎస్ సత్తా చాటేలా భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని కేసీఆర్ ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో సభా వేదికను కూడా 19న జరిగే భేటీలో ఖరారు చేసే అవకాశముంది. ఆహ్వానితులు కచ్చితంగా హాజరు కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

ఆరు నెలల తర్వాత..

సుమారు ఆరు నెలల తర్వాత తెలంగాణ భవన్‌కు వస్తున్న పార్టీ అధినేత కేసీఆర్ పలు కీలక నిర్ణయాలు ప్రకటించే అవకాశముందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత ఏడాది జూలై 23న తెలంగాణ భవన్‌కు వచ్చిన కేసీఆర్ నేతలతో భేటీలో ప్రభుత్వ పనితీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టు, ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వంటి అంశాలను ప్రస్తావిస్తూ నేతలను తయారు చేసుకోవడం బీఆర్ఎస్‌కు కొత్త కాదంటూ వ్యాఖ్యానించారు. ఆ తర్వాత ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికే పరిమితం అయ్యారు. అక్కడే పార్టీ నేతలు, కార్యకర్తలతో భేటీ అవుతూ పలు అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ వస్తున్నారు.

# మా ప్రమేయం లేని ఒప్పందాలను అంగీకరించం



వాటిని తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు. ఉక్రెయిన్ రష్యా యుద్ధ విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం రష్యా అ్య దృక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్లో మాట్లాడిన విషయం తెలిసిందే. తర్వాత ఆయన జెలెన్‌స్కీతోనూ చర్చలు జరిపారు. చర్చలకు చొరవ తీసుకుంటున్నట్లు ట్రంప్ ప్రకటించాక.. జెలెన్‌స్కీ గురువారం దీనిపై తొలిసారిగా స్పందించారు. ‘ప్రతీది పుతిన్ ప్రణాళిక ప్రకారం జరగడానికి వీల్లేదు. దీన్ని మేము అంగీకరించం, అనుమతించం’ అని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. ఒక స్వతంత్ర దేశంగా మా ప్రమేయం లేని ఎలాంటి చర్చలూ మాకు ఆమోదయోగ్యం కాదని మా మిత్రదేశాలకు స్పష్టం చేస్తున్నాని తెలిపారు. శాంతి చర్చలకు ఉక్రెయిన్, యూరప్‌లను దూరంగా పెట్టడం సబబు కాదని నాటో దేశాలు పేర్కొన్నాయి. ఉక్రెయిన్‌కు నాటో సభ్యత్వం అసాధ్యమని, రష్యా ఆక్రమిత భూభాగాలను ఉక్రెయిన్ వదులుకోవాల్సి ఉంటుందని అమెరికా రక్షణ మంత్రి పీటే హెగ్సెత్ బుధవారం వ్యాఖ్యానించడంతో.. నాటో దేశాలు చర్చలు ఏకపక్షంగా ఉంటాయేమోనని ఆందోళన చెందుతున్నాయి. ఉక్రెయిన్‌కు అన్యాయం చేస్తున్నారనే వాదనను హెగ్సెత్ గురువారం ఖండించారు. ‘ఉక్రెయిన్ ప్రమేయం లేకుండా ఉక్రెయిన్ గురించి చర్చలు ఉండకూడదు. ఉక్రెయిన్ వాదనకు చర్చల్లో ప్రాధాన్యం దక్కాలి’ అని బ్రిటన్ రక్షణమంత్రి జాన్ హీలి అన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
ఆదివారం 16 - 02 - 2025

# కంటోన్మెంట్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుంది : జే.రామకృష్ణ

**బోర్డు అభివృద్ధి విషయంలో స్థానిక ఎమ్మెల్యే అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు**

**కోర్టుకు వెళితే తప్ప టిపిటి చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం నుండి బోర్డు కు రావడం లేదు**

**ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధి లో పోటీపడాలి**



**కంటోన్మెంట్, తెలంగాణ సేనా న్యూస్ 15 :** కంటోన్మెంట్ బోర్డు కు రావాల్సిన నిధుల కోసం కోర్టు మెట్లెక్కితే తప్ప నిధులు రాని పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వంలో నెలకొని ఉందని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ అన్నారు. శనివారం మహేంద్ర హిల్స్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నామినేటెడ్ సభ్యుడు జే.రామకృష్ణ మాట్లాడుతూ మా నిధులు మాకు ఇవ్వండి అంటే నిధులు ఇవ్వకుండా పనులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని తెలిపారు. న్యాయంగా కంటోన్మెంట్ బోర్డ్ కు రావాల్సిన టీపీటీ ఛార్జ్ లపై కోర్టుకు వెళ్లితే అనేక వాయిదాల అనంతరం కోర్టు తీర్పును వెలువరించిందని చెప్పారు. ఇందులో కెసిఆర్ పదేండ్ల ప్రభుత్వ హయాంలో కోర్టు కు వెళ్లి మొదటి సారి 49 కోట్లు, రెండవ సారి 33 కోట్ల టీపీటీ చార్జీలను వసూళ్లు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో కూడా టీపీటీ చార్జీల కోసం కోర్టు మెట్లు ఎక్కితే తప్ప బోర్డు కు రావలసిన చార్జీలు రావడం లేదన్నారు. కంటోన్మెంట్ బోర్డు కు ఇవ్వాల్సిన 40 కోట్ల రూపాయ లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని కోర్టు ఆదేశించిందని వెల్లడించారు.

**శిక్షణ తీసుకొని..అవగాహనతో మాట్లాడాలి : నామినేటెడ్ సభ్యుడు జే. రామ కృష్ణ**

కంటోన్మెంట్ బోర్డ్ అభివృద్ధి విషయాలలో స్థానిక ఎమ్మెల్యే అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. కంటోన్మెంట్ అభివృద్ధికి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా నిధులు తీసుకొని రాలేదని, బోర్డుకు రావలసిన టిపిటి చార్జీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో కోర్టు ను ఆశ్రయించి బకాయిలను వసూలు చేయడం జరిగిందన్నారు. కొంత మంది రోడ్ల మీద ఫ్యాషన్ షోలు చేసినంత మాత్రాన నిధులు రావు అని, ప్రజల సమస్యలపై చిత్త శుద్ధి ఉండి, నిధులు తీసుకువచ్చే సత్తా ఉండాలన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే మమ్మల్ని కొబ్బరి కాయలు కొడుతున్నారని అంటున్నారని... అవును మాకు దమ్ముంది... బిజెపి సాధించిన డబ్బులతో మేం కొబ్బరికాయలు కొడుతున్నాం పనులు చేపడుతున్నాం అని , మీకు చేత నైతే బోర్డు కు ప్రత్యేక నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. ఇప్పటివరకు కంటోన్మెంట్ బోర్డుకు ఎన్ని నిధులు తెచ్చారు, మీరు అదనంగా ఎన్ని నిధులు తీసుకు వచ్చారో చెప్పాలని అన్నారు.మీ ముఖ్యమంత్రే సున్నా ... మీరొక గుండు సున్నా మీరా.. మాపై మాట్లాడేదని, మాట్లాడే ముందు ప్రజలకు మీరేం అభివృద్ధి చేశారో చెప్పి అవగాహనతో మాట్లాడాలని హితవు పలికారు. గతంలోనే ఎమ్మెల్యేకి చెప్పామని ప్రత్యేక శిక్షణ తీసుకోవాలని, ఇప్పుడు మళ్ళీ చెప్తున్నాం ...మీరు మీ స్పీకర్ ద్వారా ముందు శిక్షణ తీసుకొని ఆ తర్వాత అవగాహనతో మాట్లాడాలని స్థానిక ఎమ్మెల్యే కు ఆయన సూచించారు . కేంద్రం ఇచ్చే నిధులకు డిఫెన్స్ నుండి వచ్చే నిధులకు తేడా తెలియని ఎమ్మెల్యే మాపై అవాకులు చెవాకులు పేల్చడమనేది హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ విజయానంద్, కో కన్వీనర్ సతీష్, సీనియర్ నాయకుడు టోపీ శంకర్, ప్రశాంత్, అశోక్, వీరవర్ధన్, విజయ్, శంకర్, అజయ్ గౌడ్, మహిళా నాయకురాలు వైశాలిని, వార్డ్ అధ్యక్షులు సంతోష్, అరుణ్, పవన్, ప్రవీణ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేవదూల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి ఏజెన్సీ ప్రాంత రైతులకు సాగునిరు, త్రాగునిరు ఇస్తారా లేదా చెప్పాలి మంత్రి సీతక్క

**డా జాడి రామరాజు నేత**



**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఫిబ్రవరి 15 :** శుక్రవారం రోజున కన్నాయిగూడెం కేంద్రంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ నాడు ములుగు ఎమ్మెల్యే గా ఆదివాసీ దళిత బహుజన వర్గాల రైతులకు దేవదూల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి ఇచ్చిన హామీ మంత్రి గా తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశుసంక్షమా శాఖ మంత్రి గా పదవి భాధ్యతలు, చేపట్టిన తర్వాత ఏజెన్సీ ఆదివాసి దళిత బహుజన మైనార్టీ వర్గాలరైతులకు ఇచ్చినమాట ప్రకారం సాగు, త్రాగునిరు అందిస్తారా లేదా చెప్పాలని అన్నారు. అదేవిదంగా నాడు ములుగు ఎమ్మెల్యే గా ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలకోసం, రైతులకోసం దేవదూల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి కాంగ్రెస్పార్టీ అధికారం లోకి రాగానే ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తడ్వాయి, మంగపేట రైతులకి దేవదూల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి మండలాలలోని గ్రామాల్లో ఉన్నా చెరువులను పునరుద్దరణ చేసి దేవదూల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి కాంగ్రెస్ అధికారం లోకి రాగానే నీళ్లు అందిస్తానానీ చెప్పి, మైదాన ప్రాంత నాయకురాలుగా ములుగు ప్రాంతానికి దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి నీళ్లు తరలించుకొని పోయిన మీరు ఏటూరునాగారం, మంగపేట, తడ్వాయి, కన్నాయిగూడెం మండలాల చెరువులను లిఫ్ట్ ఇరిగేషన్ నుండి నీళ్లు నింపి, ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలకు ఇవ్వడం లేదో మంత్రి సీతక్క చెప్పాలని అన్నారు. అదేవిదంగా ఇప్పటికైనా ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలను ఓట్లగానే చూస్తున్నా కాంగ్రెస్ తెరాస నాయకులకు ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్నా ప్రజలు స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. అలాగే దేవదూల లీఫ్ట్ ఇరిగేషన్ నుండి ఏజెన్సీ మండలాలకు సాగు నీరు, త్రాగునీరు, కావాలంటే ఆదివాసీ దళిత బహుజన వార్గాల రైతులకోసం పార్టీ ల కతీతంగా ప్రజల పక్షాన పోరాటం చెయ్యాలని అన్నారు. ప్రజల కోసం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమానికి పార్టీలకు అతీతంగా మద్దతుగాఉండాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడీ రామరాజు నేత పేరొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం

**నియంత్రణకు పకడ్బందీ చర్యలు ఇసుక అక్రమ రవాణా పై నిరంతర పర్యవేక్షణ**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.**

**ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్**





**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతూ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ఏటూరునాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు.ములుగు ఎస్పి డా. శబరీష్, పి ఐపీఎస్ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం, ఉపాధ్యాయ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్ఐ తాజుద్దీన్ శుక్ర వారం రాత్రి అటవీ శాఖ కార్యాలయం చెక్ పోస్ట్ వద్ద పోలీసు సిబ్బంది తో నిఘా పటిష్టం చేసి ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతు విస్తృతం గా తనిఖి లు చేపట్టారు.ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాడం జరిగిందన్నారు. ములుగు జిల్లా పరిధిలో ఇసుక క్వారీల పై నిఘాఏర్పాటు చేయడం జరిగింది.నిభందనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్వారీలో పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్ధానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు, నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలిని తెలిపారు. అక్రమ రవాణా పూర్తి స్థాయి లో నిర్మూలించడం లక్ష్యంగా చేసుకుని ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు. అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రవాణా సేవల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి

## సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన ఆర్టీఏ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్



**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** సచివాలయంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా ఆర్టీఏ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ కలవడం జరిగింది. నూతనంగా ఎంపికైన ఆర్టిఏ రాష్ట్ర కమిటీ సభ్యులను మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. రవాణా సేవలో ప్రజలకు తలెత్తే సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని, ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలని నూతనంగా నియమితులైన ఆర్టీఏ రాష్ట్ర సభ్యులకు సూచించారు. శనివారం రాష్ట ఆర్టీఏ కమిటీ సభ్యులు వసంత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ పార్కులు ఏర్పాటు చేయడం వారానికి రెండుసార్లు పాఠశాలలలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట ఆసుపత్రికి తీసుకువెళ్లిన వారికి రూ.5 వెలు పారితోషకం అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కృషి చేయడం జరుగుతుందన్నారు. విమానాయన రంగంలో గ్రామీణ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎయిర్ లైన్స్ సంస్థలు చరవచూపాలని అన్నారు. యువతకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి విమానాయాన రంగంలో అవకాశాలు కల్పించేందుకు అనువైన అంశాలపై ఎయిర్ లైన్స్ హెచ్ఆర్ బృందాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆర్టీఏ రాష్ట్ర కమిటీ సభ్యులు చర్చించడం జరిగిందన్నారు. ములుగులో ఆర్టీవో కార్యాలయానికి ప్రభుత్వ భూమి కేటాయించి ఆర్టీవో కార్యాలయ నిర్మాణం చేపట్టడానికి నిధులు కేటాయించాలని రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను కోరడం జరిగిందన్నారు.రోడ్డు రవాణా సౌకర్యం లేని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల నిర్మాణం చేపట్టుటకు నిధులు కేటాయించి, బస్ సర్వీసులను నిరంతరం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం కోసం కృషి చేస్తామన్నారు.

# దళిత నాయకుడు అన్నెపర్తి శేఖర్ అక్రమ అరెస్ట్ ముమ్మాటికీ కక్షసాధింపు చర్యే: అన్నెపర్తి యాదగిరి



**చండూరు, ఫిబ్రవరి 15, తెలంగాణ సేన న్యూస్ :** దళిత నాయకుడు, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్ ని అక్రమంగా ఇంటిపై దాడిచేసి అర్ధరాత్రి అరెస్ట్ చేయడం ముమ్మాటికీ కక్షసాధింపు చర్యే అని బిజెపి దళిత మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి అన్నెపర్తి యాదగిరి అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వ హామీలను, వైఫల్యాలను ప్రశ్నిస్తే కక్ష గట్టి అరాచకంగా భయభ్రాంతులకు గురిచేలా అరెస్ట్ లు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఆర్థిక లావాదేవీల కేసును సాకుగా చూపి ఒక దళిత నేతను అరెస్ట్ చేశారని, అన్ని కేసుల్లో ఇలాగే ఫిర్యాదు చేయగానే ఎటువంటి విచారణ లేకుండా అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపుతున్నారా అని ప్రశ్నించారు. నిత్యం ప్రజా సమస్యలను ఎండగడుతూ, ఎన్నికల హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తున్నందుకు, అదేవిధంగా బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ గార్ల విగ్రహాలను ఏదైనా సర్కిల్ లో ఏర్పాటు చేయాలనే విషయంలో గట్టిగా డిమాండ్ చేసినందుకు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తున్నందుకు కక్షగట్టి కావాలనే దళిత నాయకుల ఎదుగుదలను జీర్ణించుకోలేక స్థానిక అధికారపార్టీ నాయకుల ఒత్తిడి, ప్రోద్భలంతోనే ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశపూర్వకంగా అరెస్ట్ చేయించారని ఆరోపించారు. దళితులపై ఇలాంటి దాడులు, అరెస్ట్ లు చేయిస్తే చూస్తూ ఊరుకోమని పార్టీలకతీతంగా, దళిత సంఘాల ఐఖ్య వేదిక ద్వారా నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరి ంచారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్ పి టి సి అన్నెపర్తి సంతోష, బిజెపి యస్సీ మోర్చా మున్సిపల్ ప్రధాన కార్యదర్శి దుబ్బ గణేష్, అన్నెపర్తి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రాజాపూర్‌లో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్,**

**భారీ సంఖ్యలో హాజరైన గిరిజన ప్రజలు.**

**జడ్చర్ల, తెలంగాణ సేన :** రాజాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన 286వ సద్గురు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వృక్షార్చన కార్యక్రమం

**మొక్కలు నాటిన మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి**



**తెలంగాణ సేన :** రాజ్యసభ మాజీ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ జన్మదినం సందర్భంగా ముందస్తుగా మొక్కలు నాటడం జరిగిందని, దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను సహకారం చేసిన గొప్ప మానవతావాది కేసీఆర్ అని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులను నిర్మించి రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందని అన్నారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ పాలక వర్గం సభ్యులు,బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

**10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న చిన్న నాటి స్నేహితులు**



**శాలిగౌరారం తెలంగాణ సేన :** శాలిగౌరారం మండల పరిధిలోని ఊట్కూరు గ్రామానికి చెందిన గుండ్ల వెంకయ్య అనారోగ్యం తో ఇటీవలె మరణించారు.ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన బాధ లో ఉన్న వెంకయ్య కుటుంబానికి అయన కుమారుడు గుండ్ల జానయ్య చిన్న నాటి స్నేహితులు అండగా నిలబడ్డారు.శనివారం గుండ్ల వెంకయ్య పెద్ద కర్మ లో పాల్గొన్న జానయ్య చిన్న నాటి స్నేహితులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వేముల లక్ష్మణ్,మోదాల రమేష్,కప్పల వెంకన్న,చిత్తలూరి శ్రీను,మహేశ్వరం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ జాతీయ సేవ పురస్కారానికి ఎంపికైన సైకాలజిస్ట్ జ్యోతి రాజాలి



**సనత్ నగర్, ఫిబ్రవరి 15 తెలంగాణ సేన న్యూస్ :** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సందర్భంగా భాగ్య నగర్ శివాజీ సేవా సమితి కుత్బుల్లాపూర్ ఆధ్వర్యంలో ఈనెల 19న జరిగే శివాజీ జయంతి సందర్భంగా చత్రపతి శివాజీ జాతీయ పురస్కారాలు అందజేయనున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు చత్రపతి శివాజీ జాతీయ సేవా పురస్కారానికి ప్రముఖ మనస్తత్వవేత్త జ్యోతి రాజా ఎంపికయ్యారని అధ్యక్షులు నందనం దివాకర్ తెలియజేశారు. న్యూ బోయగూడ శ్రీ దీప్తి కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటుచేసి వందలాది మంది విద్యార్థులకు, యువతకు అనేక వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు నిర్వహించి, టీవీ ప్రసార మాధ్య మాల ద్వారా కౌన్సిలింగ్ ఇస్తూ వారికి సరైన దిశా నిర్దేశం చేస్తున్న జ్యోతి రాజా సేవలను గుర్తించి ఎంపిక చేశామని ఆయన తెలిపారు.

# 151 ఏళ్లుగా సత్యనారాయణ స్వామి వ్రతాలు



**సనత్ నగర్, ఫిబ్రవరి 15 తెలంగాణ సేన న్యూస్ :** న్యూ బోయిగూడలోని ఐడిహెచ్ డబుల్ బెడ్ రూమ్ కాలని అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు అంగముత్తు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ప్రతి ఏటా మహాశివరాత్రికి ముందు తమ నివాసంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం 151 ఏళ్లుగా ఆనవాయితీగా వస్తున్నదని శ్రీనివాస్ తెలిపారు. మహా శివరాత్రికి బోయగూడ నుండి ఎడ్లబండ్లపై తమ కుటుంబాలు కీసరగుట్ట లోని శ్రీ రామలింగేశ్వర ఆలయానికి వెళ్లి జాతరలో పాల్గొంటామని ఆయన తెలిపారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ హనుమాన్ దేవాలయం వద్ద శనివారం స్థానిక ఆర్యవైశ్య నాయకుడు బుద్ధ శంకరయ్య జన్మదినం సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్, అన్నదానం మహా దానం అని, బుద్ధ శంకరయ్య జన్మదినం సందర్భంగా పులిహోర పంపిణీ చేయడం అభినందనీయం అని అన్నారు ఈ కార్యక్రమంలో నోముల మహేందర్, కాశీనాథ్, కైలాస ప్రశాంత్, గంగిశెట్టి వెంకటేష్, ఉమేష్, ఉప్పల చంద్రశేఖర్, సిద్దేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణ సేన న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలకు రావాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అనగా 23 - 02 - 2025 రోజున నిర్వహించే వార్షికోత్సవ వేడుకలకు రావాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో తణుకు ఆంజనేయులు గుప్త, కొత్త శ్రీనివాస్ గుప్తా, హుస్నాబాద్ పట్టణ ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి



**తెలంగాణ సేన న్యూస్ :** సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతారం వద్ద ఉన్న సేవలాల్ మహారాజ్ మందిరం వద్ద ఘనంగా జరుపుకోవడం జరిగింది. లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్ మాట్లాడుతూ. సేవాలాల్ మహారాజ్ వేల మందిని ప్రభావితం చేసి, ప్రజలను సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ భీమా నాయక్, ధర్మనీబాయి దంపతులకు 1739, ఫిబ్రవరి 15న సేవాలాల్ జన్మించాడని అన్నారు. సేవాలాల్ మహారాజ్ మద్యం, మత్తు పదార్థాలు ముట్టకూడదని, మహిళలు భూమి మీద దేవతలు లాంటి వాళ్ళని, మహిళలను గౌరవించాలి, స్త్రీలను కించపరిచే మాటలు మాట్లాడకూడదని తెలియజేశారు. సేవాలాల్ మహారాజ్ ఒక గొప్ప వేశన లిస్టు గా, సోషియాలజిస్ట్ గా ఆంగోత్ చందులాల్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు బోడ లక్ష్మణ్ నాయక్, బోడ చందులాల్,మంజ్యజి నాయక్,స్వామి నాయక్, అజ్మీర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి సేవాలాల్ చేసిన సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్ తెలంగాణ సేన న్యూస్ 15 :** బోయిన్ పల్లి లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో నిర్వహించిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ గిరిజనుల అభ్యున్నతికి, సమాజంలో మూఢనమ్మకాలను నిర్మూలించడానికి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. హింసను విడనాడాలని శాంతియుతంగా బతకాలని ప్రబోధించారని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థు లకు సూచించారు. అదేవిధంగా కంటోన్మెంట్ ప్రాంతంలోని పలుచోట్ల నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకలు ఎమ్మెల్యే పాల్గొన్నారు. గిరిజనులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని, రెండు కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు. గిరిజనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

# ఈ నెల 22 న హన్మకొండలో డిజిటల్ మీడియా జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం

**డిజిటల్ మీడియాకు చట్టభద్ధత చేయాలి**

**మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి , డి ఎం జె యు డిమాండ్**



**హన్మకొండ, తెలంగాణ సేన న్యూస్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా డిజిటల్ మీడియా జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం ఈ నెల 22 న హన్మకొండలో నిర్వహిస్తున్నట్లు డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. హన్మకొండ లో డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరుగగా డి ఎం జే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్, వ్యవస్థాపకులు ముతేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి చందా శ్రీనివాస్ పాల్గొని భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. ఈ నెల 22 న హన్మకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా డిజిటల్ మీడియా జర్నలిస్ట్ ల ఆత్మీయ సమావేశం ఉంటుందని తెలిపారు. ప్రతి డిజిటల్ మీడియా జర్నలిస్ట్ ఈ సమావేశంలో పాల్గొని హక్కుల సాధన కై ముందుకు సాగాలని తెలిపారు. లింగంపల్లి అమర్ నాథ్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నుకున్నట్లు తెలిపారు. డిజిటల్ మీడియా కు చట్టభద్ధత చేయాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటాచారి, వేణుగోపాల్, సాంబయ్య, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవల్లోనే కాదు వార్తల్లోనూ ఫస్ట్ దటీజ్ రిలయన్స్ !




భారత బిలియనీర్ ముకేశ్ అంబానీ సారథ్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్.. ఆదాయం.. లాభాలు.. ఆ సంస్థకు ఉన్న మార్కెట్ విలువ గురించి తెలియిన వారుండరు. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్.. దేశంలోనే అతిపెద్ద కార్పొరేట్ సంస్థ. పెట్రోలియం ఉత్పత్తుల శుద్ధి మొదలు టెలికం.. రిటైల్.. సహా పలు రంగాల్లో సేవలందిస్తున్న సంస్థ రిలయన్స్ నిత్యం వార్తల్లో ఉంటుంది. ఈ ఏడాది కాలంలో న్యూస్ స్కోర్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిందని వీజీకి) నివేదిక పేర్కొంది. ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, ఫైనాన్సియల్ కంపెనీల కంటే ఎక్కువగా వార్తల్లో రిలయన్స్ నిలిచిందని తెలిపింది.గత ఐదేండ్లుగా దేశీయ కార్పొరేట్ సంస్థల్లో అగ్రస్థానంలో కొనసాగుతున్నది. వీజీకే నివేదికలో రిలయన్స్‌కు 97.43 శాతం మార్కులు వచ్చాయి. మీడియాలో ఉన్న నాలుగు లక్షలకు పైగా కంపెనీలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బిగ్ డేటా ఆధారంగా న్యూస్ స్కోరింగ్ నిర్ధారించారు. తర్వాతీ స్థానాల్లో భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హెచ్డీఎఫ్సీ బ్యాంక్, పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్, ఐసీఐసీఐ బ్యాంకు, జొమాటో, భారతీ ఎయిర్ టెల్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టీసీఎస్, ఐటీసీ, అదానీ ఎంటర్ ప్రైజెస్ ఉన్నాయని వీజీకే వివరించింది.

# వృద్ధికి బీటలు రెండేండ్ల కనిష్ఠానికి జీడీపీ పతనం

**జూలై-సెప్టెంబర్‌లో 5.4 శాతమే**

**తయారీ, గనుల రంగాలు పేలవం**

**వినిమయ శక్తి బలహీనం**

దేశ ఆర్థిక వృద్ధిరేటు దాదాపు రెండేండ్ల కనిష్ఠానికి దిగజారింది. శుక్రవారం విడుదలైన జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) వివరాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో జీడీపీ 5.4 శాతానికే పరిమితమైంది. 2022-23 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో 4.3 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ దరిదాపుల్లో వృద్ధి గణాంకాలుండటం ఇప్పుడే. కాగా, తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో ఇది 6.7 శాతంగా ఉంటే.. గత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.1 శాతంగా ఉండటం గమనార్హం. దీంతో కాలం గడుస్తున్నకొద్దీ వృద్ధిరేటు అంతకంతకూ పడిపోతున్న సంకేతాలే కనిపిస్తున్నాయి.తయారీ, గనులు నిరాశాజనకం..తయారీ, గనుల రంగాల పనితీరు నిరాశాజనకంగా ఉన్నట్టు తాజా గణాంకాల్లో తేలింది. తయారీ రంగ కార్యకలాపాలు 2.2 శాతానికి, గనుల రంగంలో ఉత్పాదకతైతే 0.01 శాతానికి క్షీణించాయి. ఏడాది క్రితం ఇవి వరుసగా 14.3 శాతంగా, 11.1 శాతంగా ఉండటం విశేషం. రియల్టీ తదితర రంగాల్లో వృద్ధి పెరిగినా అది స్వల్పమే. ఇక వినియోగదారుల కొనుగోలు శక్తి సైతం పడిపోయినట్టు స్పష్టమవుతున్నది. ఈ ఏప్రిల్-జూన్‌లో 7.4 శాతంగా ఉంటే, జూలై-సెప్టెంబర్‌లో 6 శాతంగానే ఉన్నది. దేశ జీడీపీ బలంగా ఉండాలంటే మార్కెట్‌లో డిమాండ్ ముఖ్యం. కానీ వినిమయ శక్తి తగ్గిపోతే డిమాండ్ కూడా ఉండదు.బేస్ ఇయర్ మార్పు!జీడీపీ కంప్యూటేషన్ కోసం బేస్ ఇయర్‌ను 2022-23కు మార్చాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు యోచిస్తున్నది. అంతా కుదిరితే 2026 ఫిబ్రవరి నుంచి ఇది అమల్లోకి రావచ్చంటున్నారు. బేస్ ఇయర్ మారితేనే దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి సంబంధించి కచ్చితమైన సమాచారం వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. కాగా, ప్రస్తుతం 2011-12 బేస్ ఇయర్‌గా ఉన్నది. ఈ సంవత్సరంలోని ధరల ఆధారంగానే వృద్ధిరేటును లెక్కిస్తున్నారు. గతంలో ఇది 2004-05గా ఉండేది. ఇదిలావుంటే వచ్చే జనవరి నుంచి నెలనెలా పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే అంచనాలుంటాయని కేంద్ర గణాంకాలు, ప్రణాళిక అమలు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సౌరభ్ గార్గ్ తెలిపారు. కాగా, ఈ ఆర్థిక సంవత్సరానికిగాను అక్టోబర్ నెల ముగిసే నాటికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక లోటు పూర్తి ఏడాదికాల లక్ష్యంలో 46.5 శాతంగా నమోదైంది. ప్రభుత్వ ఆదాయ-వ్యయాల మధ్య వ్యత్యాసాన్నే ఆర్థిక లోటుగా పరిగణిస్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దీన్ని రూ.16,13,312 కోట్లకు కట్టడి చేయాలని మోదీ సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నది. అయితే తొలి ఏడు నెలల్లో రూ.7,50,824 కోట్లకు వచ్చింది.రెండో త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధిరేటు 5.4 శాతానికి క్షీణించడం అసంతృప్తికరమే. అయినప్పటికీ మొత్తం ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 6.5 శాతం లక్ష్య సాధనకు వచ్చిన ముప్పేమీ లేదు.-వీ

# డిజిటల్ అరెస్టు అంటే ఏంటి

## సైబర్ మోసగాళ్ల బారిన పడొద్దంటే ఏం చేయాలి



అర్జున్ ఫోన్ రింగ్ అయింది. చూస్తే ఓ ప్రముఖ కొరియర్ సర్వీసు. 'నేనేం ఆర్డర్ పెట్టలేదే!!!' అనుకుంటూనే ఫోన్ లిఫ్ట్ చేశాడు. అవతల వైపు వ్యక్తి చాలా ప్రొఫెషనల్‌గా 'నేను మాట్లాడుతున్నది అర్జున్‌తోనేనా?' అని అడిగాడు. 'అవును చెప్పండి' అన్నాడు అర్జున్. అవతలి వ్యక్తి 'మీ పేరు మీద ఓ పార్సిల్ వచ్చింది. కానీ, ఆ కొరియర్ అనుమానాస్పదంగా అనిపించింది. చూస్తే దాంట్లో డ్రగ్స్ ఉన్నాయ్? దీన్ని మేం తీవ్రంగా పరిగణిస్తున్నాం. మీరేదైనా చెప్పాలనుకుంటే పోలీసులతో మాట్లాడండి. మీ కాల్‌ని మేం పోలీసులకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాం' అన్నాడు. ఆ మాటలు వినగానే అర్జున్ ఒళ్లంతా చెమటలు పట్టాయి. అంతలోనే 'టూ టౌన్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రణ్‌వీర్‌ను మాట్లాడుతున్నా. మత్తు పదార్థాల స్మగ్లింగ్ నేరానికి పాల్పడినందుకు గానూ.. మీపై యాక్షన్ తీసుకుంటున్నాం' అన్న మాటలు వినిపించాయి. అర్జున్‌కి కాళ్ల కింద భూమి అదిరినట్టు అనిపించింది.రెండు నిమిషాలు మౌనంగా ఉండిపోయిన అర్జున్.. కాస్త తేరుకుని 'నాకేం తెలియదు..' బాగా బతిమాలుతున్నట్టుగా అన్నాడు. అవతలి వ్యక్తి ఇంకా గంభీరంగా.. 'ఈ అడ్రస్ నీదేగా?' అని.. టపటపా అడ్రస్ చదివాడు. 'మర్యాదగా నువ్వు మాతో సహకరిస్తే సరి! లేదంటే వెంటనే అరెస్ట్ చేయాల్సి ఉంటుంది' అన్నాడు. అర్జున్ బెంబేలెత్తిపోయాడు. కంగారులో అతని మాటలు తడబడసాగాయి. అర్జున్ భయపడుతున్నాడని అవతలి వ్యక్తికి అర్థమైంది. అతన్నుంచి తనకు కావాల్సిన వివరాలన్నీ అడగడం మొదలుపెట్టాడు. అన్నిటికీ సమాధానం చెబుతూ పోయాడు అర్జున్. 'మాతో ఇలా సహకరిస్తే.. ఈ కేసు నుంచి నిన్ను తప్పిస్తా! లేదంటే ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుంది' అని కఠినంగా అన్నాడు. కస్టమ్స్ వాళ్లు వేసిన ఫైన్, కోర్టు ఫీజులు అంటూ రూ.10 లక్షలు డిమాండ్ చేశాడా వ్యక్తి. కంగారులో కేసు నుంచి బయటపడితే చాలు అనుకొని అడిగిన మొత్తం ట్రాన్స్‌ఫర్ చేశాడు అర్జున్. 'వెరీ గుడ్! నువ్వు సేఫ్. మళ్లీ కాల్ చేస్తాను' అని ఆ వ్యక్తి ఫోన్ పెట్టేశాడు. తర్వాత నో కాల్, నో కేస్! అర్జున్ అరెస్ట్ సంగతేంటని ఆరా తీస్తే.. 'డిజిటల్ అరెస్ట్ స్కామ్' అని తెలిసింది. ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న కొద్దీ.. సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. ఈ నేరాలలో డిజిటల్ అరెస్ట్ స్కామ్ ఒకటి. వీరి లక్ష్యం ఒకటే.. అయితే డబ్బు లేదంటే బాధితుల వ్యక్తిగత వివరాలు దోచుకోవడం. స్కామర్ల మాయమాటలు నమ్మితే.. మీ డిజిటల్ అరెస్ట్‌కు మీరే వారెంట్ ఇచ్చినట్టు అవుతుంది.బాధితుణ్ని రక్షిస్తామంటూనే.. అతని బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత వివరాలు తీసుకుంటారు. కొన్నిసార్లు బాధితుడి నుంచి వాళ్లు అడిగిన మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటారు. క్రిప్టోకరెన్సీ రూపంలోనూ వసూలు చేస్తారు.

### ఏంటీ డిజిటల్ అరెస్ట్

ఈ డిజిటల్ అరెస్ట్ దశల వారీగా సాగుతుంది. మొదటిది.. సంప్రదింపుల ఘట్టం ( బాధితుడికి కాల్ చేసి.. ఫెడెక్స్, డీహెచ్ఎల్.. వంటి ప్రముఖ కొరియర్ కంపెనీల నుంచి మాట్లాడుతున్నట్టు నమ్మిస్తారు. పార్సిల్‌లో అనుమానాస్పదమైనవి ఉన్నట్టు భయపెడతారు. ఈ కాల్స్ చాలావరకు ఆటోమేటెడ్‌వే ఉంటాయి. నంబర్స్ ప్రెస్ చేయడం ద్వారానే సంభాషణ సాగుతుంది. పోలీసులకు కాల్ ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాం అనడంతో మొదటి దశ ముగుస్తుంది. రెండోది భయపెట్టడం ఆందోళనలో ఉన్న బాధితుడిని ఓ నకిలీ పోలీసు భయపెడతాడు. స్మగ్లింగ్, నల్లడబ్బు లాంటి నేరాలతో లింక్ పెడతారు. బాధితుడి వివరాలు తెలుసుకుంటూ.. ఉచ్చు మరింత బిగిస్తారు. తర్వాత మూడో ఘట్టంలో బాధితుడిని మానసికంగా ఒత్తిడికి గురిచేస్తారు. తమకు సహకరించకపోతే అరెస్టు చేస్తామని బెదిరిస్తారు. కుటుంబసభ్యులు, స్నేహితులతో ఈ విషయం గురించి మాట్లాడవద్దని హెచ్చరించి వారిని ఒంటరిని చేస్తారు. ఆ తర్వాత చివరి ఘట్టమైన ఆర్థిక దోపిడీకి పాల్పడతారు. బాధితుణ్ని రక్షిస్తామంటూనే.. అతని బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత వివరాలు తీసుకుంటారు. కొన్నిసార్లు బాధితుడి నుంచి వాళ్లు అడిగిన మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటారు. క్రిప్టోకరెన్సీ రూపంలోనూ వసూలు చేస్తారు.

**ఈ డిజిటల్ యుగంలో అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. ఈ తరహా మోసానికి గురైతే, వెంటనే తగు చర్యలు తీసుకోండి.**

1. గుర్తు తెలియని వ్యక్తులు కాల్ చేస్తే వారిని గుడ్డిగా నమ్మొద్దు. పరిచయం లేని వ్యక్తులు మాట కలిపితే.. వెంటనే ఫోన్ కట్ చేయాలి. లేదంటే.. అవతలి వ్యక్తి పన్నిన ఉచ్చులో మీరు చిక్కుకునే ప్రమాదం ఉంది.

2. స్కామ్ కాల్ అనిపిస్తే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అందుకు %ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఱ.ఱఅ% సైబర్ పోర్టల్ ఉంది. అలాగే, 1930కి కాల్ చేయొచ్చు.

3. మీరేదైనా సైబర్ మోసాల్లో ఇరుక్కున్నారని అనుమానం వస్తే.. వెంటనే మీ బ్యాంకులను సంప్రదించండి. బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయాల్సిందిగా కోరండి.

4. సోషల్ మీడియా అకౌంట్లను సురక్షితం చేసుకోండి. పాస్‌వర్డ్ ఎప్పటికప్పుడు మార్చడంతోపాటు, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ ఎనేబుల్ చేసుకోండి.

5. నిజమైన పోలీసులు ఎప్పుడూ ఫోన్‌లో డబ్బులు, బ్యాంకు ఖాతాల సమాచారం అడగరు. అలా అడిగారంటే ఫేక్ అని గుర్తించండి.

6. మీ వ్యక్తిగత సమాచారాన్ని భద్రం చేసుకోండి. అందుకు తగిన సైబర్ సెక్యూరిటీ టూల్స్, టెక్నిక్స్ ఉపయోగించండి. దీంతో ఏవైనా మాలిషియస్ లింకుల్ని క్లిక్ చేసినా అవి అడ్డుకుంటాయి.

# సింధూ వైభవానికి వందేండ్లు



భారతావనికి ఎందరో వచ్చారు..శతాబ్దాలపాటు ఇక్కడ హుకుం చేశారు!దోచుకున్నంత దోచుకున్నారు!మనకు బతకడం చేతకాదని గేలి చేశారు. ఇక్కడి వాళ్లకు కట్టుబొట్టూ, నాగరికత నేర్పిందే తామని చరిత్ర రాసుకున్నారు.కానీ, మన వైభవం ఏనాటిదో చాటి చెప్పింది సింధూ నాగరికత. వేల సంవత్సరాల కిందట వందల ఏండ్లు కొనసాగిన సింధూ వైభవం.. ప్రపంచానికే పాఠం. నేటి మన మేటి జీవన విధానానికి మూలం. పరిపాలనలో సూత్రాలు, గృహనిర్మాణంలో చిత్రాలు, వ్యవసాయంలో విధానాలు.. అత్యున్నత జీవనశైలికి ఆలవాలమై, భారతదేశ అస్తిత్వాన్ని చాటి చెప్పిన సింధూ నాగరికత వైభవం వెలుగు చూసి వందేండ్లు అయింది. ఇది ప్రాచీన భారతదేశ వైభవం సింధూ నాగరికత బయల్పడిన శతాబ్ది సంవత్సరం. అయితే, చాలామందికి మనదేశ చరిత్ర, సంస్కృతి మూలాల గురించి అంతగా తెలియవనే చెప్పుకోవాలి. అసలు భారతదేశ చరిత్ర సింధూ నాగరికతతో మొదలవుతుంది. ఇది దాదాపు ఐదువేల ఏండ్ల ప్రాచీనమైంది. అంటే అంతకుముందు మనుషులు లేరని కాదు.. అదంతా ఆదిమ దశ. వాడిన వస్తువుల ఆధారంగా జీవిత విధానం తెలుసుకోవాల్సిందే! అదే సింధూ నాగరికతలో ప్రజలకు తమదైన పట్టణ ప్రణాళిక, ఆరాధన, లిపి సంప్రదాయాలు ఉన్నాయి.ఈ నాగరికత ప్రధానంగా సింధూ, దాని ఐదు ఉపనదులు, థార్ ఎడారిలో ఇంకిపోయిన సరస్వతీ నదుల కేంద్రంగా భారత్, పాకిస్తాన్ దేశాల్లో విస్తరించింది. ప్రసిద్ధ నగరాలైన హరప్పా, మొహెంజోదారో దేశ విభజనతో పాకిస్తాన్‌కు వెళ్లిపోయాయి. గుజరాత్‌లోని లోథాల్, రాజస్థాన్‌లోని కాలిబంగన్, హర్యానాలోని రాఖీగఢీ భారత్‌లో ప్రసిద్ధ స్థలాలు. పురావస్తు వివరాల జోలి అలా ఉంచితే%ఔా% భారతీయుల ఆరాధనకు సంబంధించిన కోనేరు, పశుపతి రూపంలో శివుడు, అమ్మవారి ఆరాధనకు మూలాలు సింధూ నాగరికతలోనే ఉండటం విశేషం.వందేళ్లకు ముంద సరిగ్గా చెప్పాలంటే 1924 సెప్టెంబర్ 20 కంటే ముందు నైలు నది ప్రవహించే ఈజిప్ట్, యూఫ్రటిస్-టైగ్రిస్ నదుల పరీవాహక ప్రాంతమైన మెసపొటేమియా (ఇప్పటి ఇరాక్) వంటి దేశాల్లోని అతికొద్ది నదీ తీర మైదానాలలోనే అత్యంత పురాతనమైన నాగరికతలు మనుగడ సాగించాయని నమ్మేవారు. కానీ, ఆ రోజున అప్పటి భారత పురావస్తు శాఖ అధికారి సర్ జాన్ మార్షల్ 'ఇలస్ట్రేటెడ్ లండన్ న్యూస్' పత్రికలో 'ఫస్ట్ లైట్ ఆన్ లాంగ్ ఫర్గాటెన్ సివిలైజేషన్' (దీర్ఘకాల విస్మృత నాగరికతపై తొలి వెలుగు) అనే వ్యాసం రాశాడు. దీంతో భారతదేశంలో కూడా ప్రపంచ నాగరికతలతో సమానంగా తులతూగిన నాగరికత ఒకటి వర్ధిల్లిందని మొట్టమొదటిసారిగా ప్రపంచానికి తెలిసింది.ఆ వ్యాసంలో మార్షల్ ఆనాటికి భారత్‌లో బయల్పడిన రెండు నగరాలు%ఔా% హరప్పా, మొహెంజోదారో గురించే ప్రస్తావించాడు. ఆ తరువాత గడిచిన వందేండ్లుగా జరుగుతున్న పురావస్తు తవ్వకాల్లో అలాంటివి సుమారు రెండువేల నగరాలు వెలుగు చూశాయి. ఆ నగరాలలో బయల్పడిన పురావస్తు విశేషాల విశ్లేషణ ఈ సింధూ మైదాన ప్రాంతంలో వర్ధిల్లిన నాగరికత ప్రపంచంలోని ఇతర నదీ తీర మైదాన ప్రాంతాలకు వ్యాపించిందని తెలియజేసింది.సుమారు 2350 ఏళ్ల కిందట గ్రీకువీరుడు అలెగ్జాండర్ ప్రపంచ దండయాత్రలో భాగంగా భారతదేశ వాయవ్య సరిహద్దుల వరకు వచ్చాడు. అప్పుడు ఆయన పరివారంలోని కొంతమంది హరప్పా-మొహెంజోదారో నగరాల శిథిలాలను చూశారు. అంత పెద్దదిబ్బల వెనుక చారిత్రక ఆంతర్యమేమిటో తెలియక విస్తుపోయారట. 1826లో కూడా ఐరోపా ఖండానికి చెందిన పరిశోధకుడు ఆ దిబ్బలను చూసి ఆశ్చర్యపోయాడట. ఆ దిబ్బలలో ప్రత్యేకించి హరప్పా దిబ్బలలో 1850లలో రైల్వే లైన్ల నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు పెద్ద ఎత్తున ఇటుకలను తరలించారు.దాన్ని అప్పటి భారత పురావస్తు శాఖ అధికారి అలెగ్జాండర్ కన్నింగ్హమ్ చూస్తూ ఊరకుండిపోయాడట. చివరికి 1920లో పురావస్తు శాఖ అధికారి రఖల్ దాస్ బెనర్జీ మొహెంజోదారో దిబ్బలపైనున్న 2వ శతాబ్దం నాటి కుషాను రాజుల కాలపు బౌద్ధస్తూపం, దానికి అనుబంధంగా ఉన్న బౌద్ధ ఆరామ, విహారాలను బయల్పరిచే తవ్వకాలు చేపట్టాడు. ఆ సమయంలోనే వాటి కింద అత్యంత ప్రాచీన మహానగరపు ఆనవాళ్లు ఉండటాన్ని గుర్తించాడు.అనంతరం దశాబ్ద కాలంలో (1921-31) జరిపిన తవ్వకాలలో పాకిస్తాన్‌లోని సింధ్ రాష్ట్రంలో ఉన్న మొహెంజోదారోలో అంతకుమునుపు రెండు మూడు సహస్రాబ్దుల ముందే అత్యంత ప్రాచీన పట్టణ నాగరికత వర్ధిల్లిందని తెలిసింది. అదేకాలంలో దయారామ్ సాహ్ని అనే మరో పురావస్తు శాఖ అధికారి పాకిస్తాన్ పంజాబ్ ప్రాంతంలోని హరప్పా దగ్గర చేపట్టిన తవ్వకాలలో కూడా సమకాలికంగా మరో మహానగరం వర్ధిల్లిందని తెలిసింది. సుమారు 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ రెండు నగరాలూ సింధూ నది లోయలో ఉండటం వల్ల ఈ నగర నాగరికతకు 'సింధూ లోయ నాగరికత' అనే పేరు వచ్చింది.నాగరికత విస్తృతిఆ తరువాత ఈ వందేండ్ల కాలంలో ఈ నాగరికతకు చెందిన వందలాది నగరాలు వెలుగు చూశాయి. 1947లో భారతదేశం నుంచి పాకిస్తాన్ విడిపోవడం వల్ల రెండు దేశాల్లోనూ ఇప్పటివరకు సుమారు 1500 ప్రదేశాల్లో తవ్వకాలు జరిపారు. భారతదేశంలో సింధూలోయ నగరాలు సరస్వతి, తపతి, నర్మద, గోదావరి నదుల లోయల్లో కూడా విస్తరించాయని తెలిసింది. ఇంకా దక్షిణంగా కేరళలోని నీల నది, తమిళనాడులోని వైగై నది ప్రాంతాల వరకూ ఈ నాగరికత విస్తరించిందని కూడా వాదనలు ఉన్నాయి. ఉత్తర దిశలో టిబెట్‌లోని కైలాస పర్వతం వరకూ ఈ నాగరికత వ్యాప్తి చెందిందనీ పేర్కొంటారు. ఒక రకంగా చెప్పాలంటే సింధూ లోయ నాగరికత అని తొలుత పేర్కొన్న నాగరికత క్రమంగా భారతదేశం అంతటా విస్తరించిందని తెలియవస్తున్నది.



### భారత్ నుంచే వలసలు

హరప్పా, మొహెంజోదారో నగర శిథిలాల్లో లభించిన చిత్రిత పాత్రలు (పెయింటెడ్ సెరామిక్ వేర్), లిఖిత ముద్రికలు మధ్యధరా సముద్ర తీర ప్రాంతాల్లో కూడా కొన్ని పోలికలతో లభించాయి. దీంతో సింధూ నాగరికతపై ఆ ప్రాంతాల ప్రభావం ఉందని తొలుత భావించారు. మొహెంజోదారో తవ్వకాలు చేపట్టిన రఖల్ దాస్ బెనర్జీ 'ఈ సంస్కృతికి తూర్పు మధ్యధరా ప్రాంతంలోని ఐజియా సంస్కృతితో ప్రత్యక్ష పరిచయం ఉంది' అన్నాడు. 'ఇక్కడి పెయింటెడ్ సెరామిక్ వేర్, లిఖిత ముద్రికల పోలికలు క్రీట్ దేశంలోని మినోవా పురావస్తువుల్లో కనిపిస్తాయి' అని కూడా ఆయన పేర్కొన్నాడు.ఆయనే ఇంకా 'ఇక్కడి లిఖిత ముద్రికలకు, మధ్యధరా ప్రాంతంలోని మైసేనియా యుగపు చిత్రలిపికి ఒక సామ్యత కనిపిస్తుంది' అనీ అన్నాడు. ఆయన వ్యాఖ్యల ఆధారంగా సర్ జాన్ మార్షల్ సింధూ నాగరికత పశ్చిమ దేశాల నుంచి చొచ్చుకు వచ్చిన నాగరికత అని, ఆ తరువాత యుగాల్లోనూ చోటు చేసుకున్న మానవ వలసలే భారత 'దేశీయ' సంస్కృతి వృద్ధి చెందడానికి కారణం అని అభిప్రాయం వ్యక్తంచేశాడు. అయితే, అలా అని చెప్పడానికి స్పష్టమైన కారణాలూ కనిపించవనీ ఆయనే అన్నాడు. బలూచిస్తాన్‌లో లభ్యమైన చిత్రిత పాత్రలు, ఇతర వస్తువుల్లో సింధూ లోయలోని వస్తువులతో సామ్యత ఉంది. దీంతో భాషా పరమైన కారణాల నేపథ్యంలో మధ్యధరా ప్రాంతాలతో సంబంధాలు కలిగిన ద్రావిడ జాతులు అప్పటి భారత్‌లో ప్రవేశించాయనీ సర్ జాన్ మార్షల్ అన్నాడు.ఆ తరువాత కాలంలో పలువురు పరిశోధకులు ఓ పక్క సింధూ నాగరికతకు ద్రావిడ భాషా ప్రజల మూలాలు ఉన్నాయని చెప్తూనే, బయటి దేశాల నుంచి వచ్చిన ఆర్యులు ఇక్కడి సింధూ నాగరికతను నాశనం చేసి తమ వైదిక నాగరికతను భారతదేశంలో విస్తరింపజేశారంటూ సిద్ధాంతీకరించారు. అలా భారతదేశానికి అనాది కాలం నుంచే దేశీయ స్వతంత్ర రాజకీయ, సామాజిక-సాంస్కృతిక వ్యవస్థలు లేవనే అర్థం స్ఫురించేలా వ్యాఖ్యానించారు. కానీ ఇటీవల ఢిల్లీకి వాయవ్యంగా 150 కి.మీ. దూరంలో హర్యానాలో ఉన్న రాఖీగఢ్‌లో లభించిన సింధూ నాగరికత పూర్వయుగానికి చెందిన మానవ కళేబరాల డీఎన్ఏ పరీక్షలు సింధూ ప్రజలు విదేశాల నుంచి వచ్చినవారు కాదని, ఈ దేశీయులేనని, వీరికి- అండమాన్ దీవుల్లో నివసిస్తున్న ప్రజలకూ జన్య సంబంధాలు ఉన్నాయని నిర్ధారించాయి.



### బౌధాయన శ్రౌత సూత్రంలోనూ

ఇక క్రీ.పూ. 6వ శతాబ్దానికి చెందినదిగా భావిస్తున్న 'బౌధాయన శ్రౌత సూత్ర' (18.44) లోని 'ప్రత్యయన్ అమావసుః ప్రవవ్రాజ' అనే సూత్రం 'పురూరవుడు- ఊర్వశి సంతానమైన అమావసువు వంశీకులైన గాంధార, పరశు, ఆరట్టలు పశ్చిమ ప్రాంతాలకు వలసపోయి తమ పేర్లతో గాంధార, పర్షియా, ఆరరత్ మొదలైన దేశాలను పాలించారు' అని విశదం చేసింది. టర్కీలోని బోగజ్‌కోయిలో లభించిన క్రీ. పూ. 1380 నాటి వ్యాపార సంబంధ శాసనాలు ప్రస్తావించిన ఇందర, మిత్రస్, ఉరువనస్, నాసతియ అనే దేవతలు భారత వైదిక దేవతల పేర్లే కావడం గమనార్హం.ఆ తరువాత రెండు శతాబ్దాలలో%ఔా% అంటే క్రీ.పూ.12వ శతాబ్దం నాటికి భారత్ నుంచి వలస వెళ్లిన ప్రజలు గ్రీసు దేశంలోని మినోవా-మైసేనియా సంస్కృతిని నిర్మూలించి అక్కడ తమ సంస్కృతిని ప్రవేశపెట్టారు. ఆరరత్‌లోనైతే క్రీ.పూ. 3వ సహస్రాబ్దం అంతమయ్యే నాటికే అక్కడ భారత సంస్కృతి పరిఢవిల్లింది.బౌధాయన శ్రౌత సూత్రం లోని 'ప్రాణాయః ప్రవవాజ తస్యతే కురు పాంచాలః కాశీ విదేహా ఇత్యేతద్ ఆయనం ప్రప్రాజం' అనే సూత్రం 'పురూరవ- ఊర్వశి సంతానమైన ఆయు తూర్పు వైపునకు వలసపోగా అతని సంతతివారే కురు పాంచాలులు, కాశీ విదేహులు అయ్యారు' అని ప్రస్తావించింది. క్రీ.పూ.2వ సహస్రాబ్దంలో రాజస్థాన్‌లోని బనస్ లోయలో వర్ధిల్లిన కాంస్య యుగ సంస్కృతి అక్కడి (పశ్చిమం) నుంచి తూర్పు వైపున గంగా మైదానంలో ఉన్న కురు పాంచాల, కాశీ (ఉత్తరప్రదేశ్), విదేహ (వాయువ్య బీహార్) వైపు ప్రయాణించడం పురావస్తు తవ్వకాల ద్వారా కూడా రుజువైందని భారత పురావస్తు శాఖ సంచాలకులుగా పనిచేసిన బి.బి.లాల్ చెప్పారు.

### భారతీయ సంస్కృతి మూలాలు

భారత్ పాకిస్తాన్ దేశాల్లో విస్తరించిన సింధూ-సరస్వతీ నదీ తీరాల్లో వెలసిన నగరాల తవ్వకాల ద్వారా భారత దేశ సంస్కృతికి మూల రూపాలైన ఎన్నో విషయాలు వెలుగు చూశాయి. వాటిలో మత విశ్వాసాలు, లిపికి సంబంధించిన విషయాలు బాగా ఆసక్తిని రేకెత్తించాయి. మొహెంజోదారోలో వందేండ్ల కిందట విశాలమైన మందిరం, యజ్ఞవేదిక, ఉంగరం ఆకారపు శిల్పాలు (రింగ్ స్టోన్స్), సమాధులు వెలుగు చూశాయి. ఆ తవ్వకాలు చేపట్టిన రఖల్ దాస్ బెనర్జీ ఆ విశాలమైన మందిరం మధ్యలో విగ్రహం ఉండేదేమో అన్నాడు.కానీ, తదనంతర కాలంలో మందిరంగా భావించిన ఆ నిర్మాణం విశిష్ట లక్షణాలతో విలసిల్లిన కోనేరు (గ్రేట్ బాత్) అని తేలింది. రకరకాల పరిమాణాలు, రంగుల్లో లభించిన రింగ్ స్టోన్స్ ఉపరితలం, అడుగు భాగాలు వంకరటింకరగా ఉన్నాయట. వాటిని రఖల్ దాస్ భర్తరీలు అని పేర్కొన్నాడు. భర్తరీలు అంటే నిత్యం ప్రకాశించే హోమగుండాలు అని అర్థం. ఆ తరువాతి కాలపు తవ్వకాల్లో సింధూ నాగరికత ప్రజలు పూజించిన యోని, లింగం బొమ్మలు లభించాయి. వీటి సంయోజిత రూపమే తదనంతర కాలపు శివలింగంగా పరిణమించిందని చెప్పవచ్చు.



### ద్రావిడ భాష కావచ్చు

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం మొదలైనవి ద్రావిడ భాషలు. వీటికి మూలం సింధూ ప్రజల భాష కావచ్చని కొంతమంది పురావస్తు శాస్త్రజ్ఞులు, చరిత్రకారుల అభిప్రాయం. సింధూ-సరస్వతి మైదాన నగరాల్లో లభించిన అతి ముఖ్యమైన వస్తువులు వివిధ రకాలైన చిత్రాలు, అక్షరాలతో కూడిన ముద్రికలు. వేలాదిగా లభించిన ఈ ముద్రలను స్టియటైట్, రాయి, పేస్ట్, ఏనుగు దంతాలతో చేశారు. కొన్ని రాగి కడ్డీలు కూడా లభించాయి. ఈ ముద్రికలు చాలావరకు చతురస్ర ఆకారంలో ఉన్నాయి. వాటిపైన ఇప్పటికీ సరిగా అర్థం కాకుండా ఉన్న రాతలను సర్ జాన్ మార్షల్ 'చిత్రలిపి' (పిక్టోగ్రఫిక్ స్క్రిప్ట్) అన్నాడు. వాటిపైన ఎద్దులు, కొమ్ము ఉన్న మృగం మొదలైన జంతువుల బొమ్మలు అసాధారణంగా కనిపిస్తాయి. అనంతర కాలంలో ఆ ముద్రికలపై విశేష పరిశోధన చేసిన ఐరావతం మహదేవన్ సుమారు 4 వేల ముద్రికల పైన దాదాపు నాలుగు వందల అక్షరాలతో రాసిన శాసనాలను (లెజెండ్స్) ఒక బృహత్తర నిఘంటువులో పొందుపర్చాడు. ఆయన, అస్కో పర్పోల అనే మరో విశిష్ట పరిశోధకుడు ఆ ముద్రికల పైనున్న లిపి భాష ద్రావిడ భాషలకు సంబంధించిందని భావించారు.ఒక రెండు విశిష్టమైన ముద్రికల పైన చిత్రితమైన యోగాసన మూర్తిని మార్టిమర్ వీలర్ అనే పురావస్తు శాఖ అధికారి 'పశుపతి శివుడు' కావచ్చని అభిప్రాయపడగా, ఒకరిద్దరు ఇటీవలి కాలపు పరిశోధకులు మాత్రం ఆ బొమ్మపై 'సర్ప శైలి'లో లిఖించిన అక్షరాలను 'రిషభ నామన్ కత' అని చదివి, వృషభనాథుని కొడుకు భరతుడు పాలించిన భూభాగానికే భారతదేశం అనే పేరొచ్చిందని తెలిపారు. కాగా, రెండేళ్ల కిందట చేసిన బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సింధూ లిపిని చదవడం పూర్తయిందని అన్నారు. అయినప్పటికీ ఆ లిపి, భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి తదితర విషయాలు సాధికారికంగా, శాస్త్రీయంగా ప్రజలకు ఇంకా తెలియవలసి ఉంది.

# నది ఎంత దూరం?



ఇది నా చిన్ననాటి సాహసం గురించిన ముచ్చట. అప్పుడు మా ఇంటికి కొంతదూరంలో ఉన్న చిన్ననదిని చూడాలని నాకు గొప్ప కుతూహలంగా ఉండేది. ఓరోజు ఆ నదిని ఎలాగైనా చూడాలని నిశ్చయించుకున్నాను. అయితే, మా ఇంటికి%ో% నదికి మధ్య ఓ పెద్దకొండ అడ్డుగా ఉంటుంది. దట్టమైన అడవితో నిండిన ఆ కొండ వెనక నది ఒదిగిపోయింది. కంటికి కనిపించనప్పటికి కొండ అవతల నది ఉందని%ో% అది ఎలా ఉంటుందో కూడా నాకు తెలుసు. మరి తెలుసంటే నా కండ్లతో నదిని ప్రత్యక్షంగా అయితే ఎప్పుడూ చూడలేదు. మా ఊరివాళ్ల నుంచి నది గురించి, నదీ నీళ్లలో ఉన్న చేపల గురించి, అందులోని బండల గురించి వినడం మాత్రం జరిగింది! కానీ, ఆ నది నీళ్లను నా చేతితో తాకడం, దాని గురించి ప్రత్యక్షంగా అనుభూతి చెందడం మాత్రం తీరని కోరికగా మిగిలిపోయింది. ఓరోజు నేను కొండకు ఎదురుగా ఉన్న ఓ గుట్టమీదున్న మా ఇంటి ముందు నిలబడి ఉన్నాను. నదిని గురించి కలగంటూ లోయ మొత్తం ఓసారి కలియజూశాను. నా కాళ్లకు అప్పుడు బూట్లు లేవు. లేవంటే నాకు బూట్లు కొనుక్కునే స్తోమత లేదని కాదు. ఆ సమయంలో మాత్రమే లేవని! పైగా, నాక్కూడా బూట్లు లేకుండానే తిరగడం ఇష్టం. ఎందుకంటే వెచ్చని రాళ్లు, చల్లటి గడ్డిని అనుభూతి చెందడం నాకు మహాయిష్టం కాబట్టి. ఇక బూట్లు లేకపోవడం అనేది, వాటిని నా వెంట తీసుకువెళ్లడం అనే సమస్య నుంచి గట్టెక్కించింది. అప్పుడు పదకొండు గంటల సమయం. మా అమ్మానాన్నలు బయటికి వెళ్లారు. సాయంత్రం వరకు వాళ్లు ఇంటికి రారనే సంగతి నాకు ముందే తెలుసు. దాంతో నేను నదిని ఎట్టి పరిస్థితుల్లోనూ చూడటానికి సిద్ధమయ్యాను. తినడానికి వెంట తీసుకెళ్లడానికి ఇంట్లో వెతకగా ఓ రొట్టె కనిపించింది. ఇక దారిలో ఏవైనా పండ్లు తప్పకుండా దొరుకుతాయి. మొత్తానికి చాలాకాలంగా ఎదురుచూస్తున్న సమయం ఆరోజు చిక్కిందన్నమాట. ఎందుకంటే మా అమ్మానాన్నలు ఇద్దరూ కలిసి వాళ్ల దోస్తుల ఇంటికి ఒకేసారి వెళ్లడం ఎప్పుడోగాని జరగని పని. నదిని చూసి చీకటి పడకముందే ఇంటికి రాగలిగితే, నేను ఎక్కడికి వెళ్లిందీ వారికి తెలిసే అవకాశమే లేదు. అనుకున్నదే తడవుగా, నేను రొట్టెను పేపర్‌లో చుట్టుకున్నాను. తలుపులు, కిటికీలు అన్నీ మూసేసి బయటపడ్డాను. నదికి వెళ్లే దారి వాలుగా లోయలోకి వెళ్తుంది. తర్వాత మళ్లీ ఎగువకు వెళ్లి ఎదురుగా ఉన్న కొండ చుట్టూ తిరుగుతుంది. దానిని ఊరివాళ్లు, కట్టెలు కొట్టేవాళ్లు, పాలవాళ్లు, గొర్రెలకాపర్లు, కంచర గాడిదల యజమానులు తరచుగా ఉపయోగిస్తూనే ఉంటారు. అయితే కొండకు ఆవల, నదికి దగ్గరగా ఊళ్లు మాత్రం లేవు. ఈ సంగతి కూడా నాకు గుర్తు. నడుస్తూ ఉండగా నాకు ఓ కట్టెలు కొట్టే అతను ఎదురుపడ్డాడు. ఆయనను నది ఎంత దూరం ఉందని అడిగాను. అతను పొట్టిగా, బలంగా, డబ్బా ముఖంతో గుత్తులుగా పొడుచుకు వచ్చిన కరకైన కండరాలతో ఉన్నాడు. 'ఏడు మైళ్లు' అన్నాడు. మళ్లీ తనే 'ఎందుకు?' అని అడిగాడు. నేనే మాత్రం తడుముకోకుండా 'నదిని చూడాలని బయల్దేరాను' అని చెప్పాను. 'ఒక్కడివేనా?'%ో% 'ఆ%ో% ఒక్కణ్నే'%ో% 'నదిని చేరాలంటే మూడు గంటలకుపైగా పడుతుంది మరి. మళ్లీ వెనక్కి రావాలి. చీకటి పడొచ్చు. పైగా అదంత సులువైన బాట కూడా కాదు' అని హెచ్చరికగా వివరించాడు. 'కానీ.. నేను వేగంగా నడవగలను' అనైతే అన్నాను కానీ, అప్పటివరకు నేనెప్పుడూ కూడా మా ఇల్లు, బడి మధ్య ఉన్న రెండు మైళ్ల దూరానికి మించి నడవలేదు. కట్టెలు కొట్టే అతణ్ని దాటుకుని, గుట్ట దిగువకు నడవడం కొనసాగించాను. అది చుట్టూ తిరుగుతూ, మలుపులతో ఉన్న బాట. పైగా వేగంగా నడుస్తున్న క్రమంలో నేను ఒకట్రెండు సార్లు జారిపడ్డాను. పక్కనే ఉన్న పొదల్లోకి తూలిపడ్డాను. ఇంకా నున్నగా ఉన్న పైన్ చెట్ల ముళ్ల వాలులోకి పడిపోయాను కూడా. మా ఇల్లు ఉన్న గుట్ట అంతా కూడా దట్టమైన పచ్చటి ఫెర్న్ చెట్లతో నిండి ఉంది. ఆ చెట్లన్నీ రకరకాల తీగలలో చిక్కుకుపోయి ఉన్నాయి. అప్పుడప్పుడూ ఆకులు, ఫెర్న్‌ల చాటునుంచి బంగారు రంగులో ఉన్న అడవి డాలియా పూలు తలలెత్తి తొంగి చూస్తున్నాయి. ఆ వెంటనే నేను లోయలో ఉన్నాను. దారి కూడా తిన్నగా ఎదురుగా ఉన్న పెద్దకొండ ఎగువకు వెళ్లడం మొదలుపెట్టింది. ఇంతలో ఓ అమ్మాయి ఎదురుగా వస్తుండటం నేను గమనించాను. ఆమె చేతిలో గడ్డి కోయడానికి ఓ కొడవలి ఉంది. ఆమె ముక్కుకు, చెవులకు రింగులు ఉన్నాయి. చేతులను బరువైన గాజులు కప్పి ఉన్నాయి. ఆమె మణికట్టును సుతారంగా కదుపుతూ ఉంటే గాజులు సంగీతం పలికిస్తున్నాయి. ఆ దృశ్యం ఆమె చేతులే మనతో మాట్లాడుతున్నాయా అనిపించేలా ఉంది. 'నదిని చేరుకోవడానికి ఎంత దూరం నడవాలి?' నేను ఆ అమ్మాయిని అడిగాను. అయితే, ఆమె బహుశా నదిని ఎప్పుడూ చూడలేదేమో! లేదంటే వేరే నది గురించి ఆలోచించిందో ఏమో, ఏమాత్రం తడుముకోకుండా, 'ఇరవై మైళ్లు' అని చెప్పింది. నేను నవ్వుకున్నాను. ఆ మాటలు పట్టించుకోకుండా బాట వెంబడి ఉరకడం మొదలుపెట్టాను. ఇంతలో ఒక చిలుక ఎక్కణ్నుంచో అకస్మాత్తుగా కిచకిచ అరిచింది. నీలం ఆకుపచ్చ మెరుపుతో నా తలమీదుగా తక్కువ ఎత్తులో ఎగిరింది. అది కూడా బాటవెంట నాతోపాటే కొంతదూరం వచ్చింది. నేను కూడా గాలిలో గంతులతో కూడిన దాని ఎగరడాన్ని అనుకరించాను. అలా బాట ఎత్తుకు వెళ్లేవరకు దానిని అనుసరిస్తూ ఉరికాను. ఆ చిలుక చెట్ల మధ్య మాయమైపోయింది. ఇంతలో కొండవాలుగా నీళ్ల జాలు చప్పుడు వినిపించింది. దాహంగా ఉండటంతో నీళ్లు తాగడానికి అక్కడ ఆగాను. చల్లగా, శరీరాన్ని కోసేంత పదునుగా ఉన్నప్పటికీ ఆ నీళ్లు నాలో తాజాదనాన్ని నింపాయి. మళ్లీ నడక సాగించాను. ఎండగా ఉండటంతో కాసేపట్లోనే నాకు మళ్లీ దాహం వేసింది. మిట్టమధ్యాహ్నం దాటింది. సూర్యుడు కొండ ఆవలి వైపు దిగడానికి సిద్ధమవుతున్నాడు. ఇంకా దుమ్ముతో ఉన్న బాట కూడా వేడెక్కుతున్నది. బాటమీద ఉన్న చిన్నచిన్న రాళ్లు నా కాళ్లకు చురుకు పుట్టిస్తున్నాయి. మొత్తానికి నేను కనీసం సగం దూరమైనా నడిచి ఉంటానని నమ్మకంగా ఉంది. అప్పటికి నేను నడవబట్టి గంటకు పైగానే అయ్యింది. ఎవరైనా కనిపిస్తారేమోనని కొండ మీదికీ కిందికీ చూశాను. కనుచూపుమేరలో ఇంకెవ్వరూ నాకు కనిపించలేదు. ఇక నేను బయల్దేరిన మా ఇల్లు కూడా కొండకు ఆవలివైపు వెళ్లిపోయింది. చూడాల్సిన నది జాడ కూడా కనిపించడం లేదు. నాలో నిరుత్సాహం మొదలైంది. నాకు తోడుగా ఎవరైనా ఉండి ఉంటే, నా పరిస్థితి అలా ఉండకపోయేది. కానీ నేను ఒక్కణ్ని. నాకు నీరసం ఆవహించింది. ఇంతలో కొండపైకి చూశాను. నాకు మీదుగా ఒక అబ్బాయి మేకలను తోలుకుని కిందికి వస్తున్నాడు. 'నది ఎంత దూరం?' అని అతణ్ని అడిగాను. ఆ అబ్బాయి నవ్వుతూ 'ఓ ఎంతో దూరం లేదు. కనిపించే కొండ చుట్టేసి, కిందికి దిగితే సరి' అన్నాడు. ఆకలిగా ఉండటంతో, రొట్టెను కప్పిన పేపర్ విప్పేశాను. దానిని రెండుగా చేశాను. సగం ఆ అబ్బాయికి ఇచ్చాను. కొండవారగా కూర్చుని ఇద్దరం మౌనంగా రొట్టెను తిన్నాం. ఆ తర్వాత మేం కలిసి నడుస్తూ మాట్లాడటం మొదలుపెట్టాం. మాట్లాడుతూనే ఉన్నాం. మాటల్లోపడి సూర్యుడి వేడిని గానీ, ఎండకు నా పాదాలు కందిపోవడం గానీ, అప్పటివరకు నడిచిన దూరం గానీ, ఇంకా నడవాల్సిన దూరం గురించి గానీ స్పృహే లేకపోయింది. ఇంతలో మేకలు కాసే నా సహచరుడు మరో దారిన వెళ్లిపోయాడు. నేను మరోమారు ఒంటరినయ్యాను. ఎవరైనా కనిపిస్తారేమోనని కొండ మీదికీ కిందికీ చూశాను. కనుచూపుమేరలో ఇంకెవ్వరూ నాకు కనిపించలేదు. ఇక నేను బయల్దేరిన మా ఇల్లు కూడా కొండకు ఆవలివైపు వెళ్లిపోయింది. చూడాల్సిన నది జాడ కూడా కనిపించడం లేదు. నాలో నిరుత్సాహం మొదలైంది. నాకు తోడుగా ఎవరైనా ఉండి ఉంటే, నా పరిస్థితి అలా ఉండకపోయేది. కానీ నేను ఒక్కణ్ని. నాకు నీరసం ఆవహించింది. ఏకాకినయ్యాననే స్పృహ కూడా మనసును తొలిచివేస్తున్నది. అయితే, నేను సగానికంటే ఎక్కువ దూరమే వచ్చాననడంలో సందేహం లేదు. అందుకని నేను ఇక వెనక్కి వెళ్లాలని మాత్రం అనుకోలేదు. నదిని కచ్చితంగా చూసి తీరాల్సిందే అని నిశ్చయించుకున్నాను. ఆ ప్రయత్నంలో విఫలమైతే అది తర్వాత కాలంలో నేను సిగ్గుపడాల్సిన అనుభవంగా మిగిలిపోతుంది. కాబట్టి అడుగులు వడివడిగా ముందుకే వేశాను. వేడిగా, దుమ్ముతో, రాళ్లూరప్పలతో ఉన్న బాట గుండా గుడిసెలు, కొండవాలుల్లో అంతస్తులుగా ఉన్న పొలాలను వెనక్కి నెట్టుకుంటూ ఇక పొలాలు, గుడిసెలు ఏ మాత్రమూ లేని, కేవలం అడవి, సూర్యుడు, ఒంటరితనం మాత్రమే ఉన్నచోటుకు నడుస్తూ ఉన్నాను. అక్కడ మనిషనే వాడే కనిపించలేదు. అసలు మనిషి ఉనికి పడిన జాడలే లేవు. కేవలం చెట్లూ చేమలూ, రాళ్లు, గడ్డి, చిన్నచిన్న పువ్వులు ఇంకా నిశ్శబ్దం ఆ నిశ్శబ్దం కూడా మనసుకు హత్తుకునేలా ఉంది. భయం గొల్పేదిగా కూడా! అక్కడ నా పాదాల కింద వంగిపోతున్న గడ్డి పరకలు, వినీలాకాశానికేసి చక్కర్లు కొడుతున్న ఓ గద్ద మినహా ఎలాంటి కదలికలూ లేవు. ఇంతలో, నేను ఓ భీకరమైన మలుపు తిరిగాను. గలగలలతో నీటి సవ్వడి వినిపించింది. ఆశ్చర్యచకితుణ్ని అయిపోయాను. ఆనందంలో మునిగిపోయాను. ఆ సంబరంలో కొండ దిగువకు జారాను, గంతులు గెంతాను. అలా, మంచు అంత చల్లగా ఉన్న ఆ నదిలో దూకేవరకు ఉరుకుతూనే ఉన్నాను.

# రష్యాకు వ్యతిరేకంగా జో బైడెన్ షాకింగ్ డెసిషన్



అధ్యక్ష పదవి నుంచి దిగిపోయే ముందు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ రష్యాకు వ్యతిరేకంగా షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధగతిని మార్చేలా ఆయన సంచలన నిర్ణయం చేశారు. ఉక్రెయిన్‌కు అమెరికా అందిస్తున్న దీర్ఘ శ్రేణి క్షిపణులను (ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్‌ను).. రష్యా భూభాగంపై దాడికి వినియోగించేలా ఉక్రెయిన్‌కు అనుమతిస్తున్నట్లు బైడెన్ ప్రకటించారు. దాంతో అమెరికా అందించిన దీర్ఘ శ్రేణి క్షిపణులను రష్యాపై ప్రయోగించేందుకు ఉక్రెయిన్‌కు అవకాశం దక్కినట్లయ్యింది. తాను అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత రష్యా–ఉక్రెయిన్ యుద్ధం సాధ్యమైనంత త్వరగా ముగిసిపోతుందని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతు కొనసాగుతుందని కూడా ప్రకటించారు. ఈ నేపథ్యంలో జో బైడెన్ తాజా నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# మరాఠీల మనసులో ఏమున్నది?




మహారాష్ట్రలో గత వారం కింద కొన్నిరోజుల పాటు పర్యటించినపుడు ఒక విషయం గుర్తించి ఆశ్చర్యం కలిగింది. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఓడినప్పటికీ అక్కడి ప్రజలు ఇప్పటికీ ఆ పార్టీని కోరుకుంటున్నారు. బీఆర్ఎస్ వేరే రాష్ట్రపు పార్టీ. అధికారంలో ఉండినపుడు మహారాష్ట్రలో ప్రచారం సాగించింది కొద్ది నెలలు మాత్రమే. అధికారం కోల్పోయి ఏడాది అవుతున్నది. తర్వాత కాలంలో అటు వైపు వెళ్లలేదు. ఈ మాటలన్నీ గమనించినప్పుడు మామూలుగానైతే అక్కడి ప్రజలు బీఆర్ఎస్‌ను మరిచిపోయి ఉండాలి. కానీ, పరిస్థితి ఆ విధంగా ఎంతమాత్రం లేదు. ఆశ్చర్యం కలగటం అందువల్లనే. వెళ్లింది మరాత్వాడా, విధర్భ ప్రాంతాలకు. అక్కడ నాందేడ్ వంటి ఒక ముఖ్య నగరంతో పాటు కొన్ని పట్టణాలకు, గ్రామాలకు పోయి కలిసి మాట్లాడిన వారిలో పలు వర్గాల వారున్నారు. అందువల్ల, బీఆర్ఎస్ పట్ల అభిమానం, దానితో పాటు నమ్మకం అన్నవి మహారాష్ట్ర సమాజంలో విస్తృతంగా నేటికీ నిలిచి ఉన్నాయనే అభిప్రాయానికి రాక తప్పలేదు. అందుకు కారణాలు ఏమిటన్నది వారి మాటలలోనే వినేందుకు ప్రయత్నించాను. అవి విన్న మీదట, వారందరు చెప్పిన వాటి సారాంశం ఒకేవిధంగా ఉండటం గమనించాను. అప్పుడు అర్థమైంది బీఆర్ఎస్ మహారాష్ట్రలో నేటికీ ఒక భావనగా ఎందుకు సజీవంగా ఉన్నదో. పైన పేర్కొన్న వేర్వేరు వర్గాల వారి మాటల సారాంశమేమిటో ముందుగా చూద్దాం. వారు తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం చేసిందేమిటో పదేండ్ల పాటు గమనించారు. దానిని తమ పరిస్థితులతో పోల్చి చూసుకున్నారు. కేసీఆర్ తెలంగాణలో మాట్లాడుతున్నదేమిటో వార్తలు, సమాచారం అందుతూనే ఉన్నాయి. తర్వాత తమ వద్ద సభలలో చెప్పింది ప్రత్యక్షంగా విన్నారు. మరొకవైపు తమ రాష్ట్రాలకు చెందిన వేర్వేరు పార్టీ ల నాయకులు చెప్పింది వింటూ ఈ రెండింటినీ పోల్చుకున్నారు. కేసీఆర్‌లో వారికి దేశ పరిస్థితులు, దేశాభివృద్ధి, దీర్ఘకాలిక దృష్టి విషయాలలో ఒక దార్శనికుడు కనిపించగా, ఇతర పార్టీల వారిలో కేవలం అధికారం కోసం ప్రజలకు మాయమాటలు చెప్తూ మోసగించే వారే ఉన్నారు. వీటన్నింటికి తోడు కేసీఆర్ తన ఆలోచనలేమిటో చెప్తూ పోయారు తప్ప ఇతరులను విమర్శిస్తూ గడపలేదు. అంతిమంగా, 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' అనే అద్భుతమైన నినాదాన్నిచ్చి అందరి మనస్సులను తాకారు. ప్రజల మాటల్లో రాజకీయపరమైనవి కూడా కొన్నున్నాయి. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమిని వారు నిజమైన ఓటమిగా చూడటం లేదు. రాజకీయాలలో జయాపజయాలు జరుగుతూనే ఉంటాయన్నది ఒక అభిప్రాయం. కాంగ్రెస్ ఇచ్చిన మితిమీరిన హామీలు పనిచేశాయన్నది మరొక అభిప్రాయం. దానినట్లుంచితే, బీఆర్ఎస్ తెలంగాణలో ఓడినా మహారాష్ట్రలో తన పని కొనసాగించి ఉండవలసిందన్న మాట అంతటా వినిపించింది. అట్లా చేసి ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి ఉంటే చెప్పుకోదగినన్ని స్థానాలు గెలిచి ఉండేదన్నారు వారు. కేసీఆర్ తెలంగాణలో మళ్లీ గెలిచి మరొక నాలుగేండ్ల తర్వాతనైనా సరే తిరిగి వచ్చినట్లయితే అంతే ప్రజాదరణ లభించగలదని చెప్పారు. ఇవీ సారాంశాలు. వీటిని చుట్టుకొని ఉన్న వివరాలను, అందుకు సంబంధించి ప్రజల మాటలను, వాటిని ప్రతిఫలించే మహారాష్ట్ర స్థితిగతులను చెప్పుకోవాలంటే చాలా ఉన్నాయి. వీటన్నింటిని కలిపి చూసినప్పుడు గాని, బీఆర్ఎస్ అక్కడ ఎందుకింకా సజీవంగా ఉన్నదో, కేసీఆర్ పేరు మరవలేనిదిగా మారిందో, భవిష్యత్తులో ఆయన తిరిగి తమ మధ్య కు రావాలనే కోరిక బలంగా ఉందో మనకు అర్థం కాదు. తాత్తికంగా చెప్పుకోవాలంటే, ఈ తత్తానికి మూలాలు, ఆధారాలు అక్కడి పరిస్థితులలో ఉన్నా యి. అక్కడి చారిత్రకమైన వెనుకబాటుతనంలో, రైతులూ పేదల ఘర్షణలలో, గురువులూ సంఘ సం స్కర్తలకు లభించిన ఎనలేని ఆదరణలో ఉన్నాయి. వర్తమానానికి వస్తే అన్ని పార్టీల వైఫల్యంలో, సామాన్యులలో తరతరాలుగా గూడు కట్టుకొని ఉన్న బాధ లో, నిరసనలో ఉన్నాయి. ఎక్కడైనా, ఎపుడైనా ఆర్థి క, సామాజిక స్థితిగతులు ఆ విధంగా ఉండి ఒక తాత్తికత ఏర్పడినప్పుడు ప్రజలు సహజంగానే దానినుంచి వెలికి వచ్చేందుకు ప్రయత్నిస్తారు. అం దుకు మార్గం ఒక దశలో కొందరికి ఒక సంఘ సం స్కర్త రూపంలో కనిపించవచ్చు. మరొక దశలో ఒక తిరుగుబాటు రూపంలో కావచ్చు. రాజకీయంగా చూస్తే ప్రస్తుతం కేసీఆరా, రేపు మరొకరా అన్నది కాదు ప్రశ్న. ఎవరైనా కావచ్చు. ఆదిలాబాద్ జిల్లాను దాటి మరాత్వాడా ప్రాంతంలోకి అడుగుపెట్టడమే తడవు రెండు రాష్ట్రాలకు మధ్య గల తేడా ఏమిటో కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. ఆ రోడ్లు, గ్రామాలు, పట్టణాలు, ప్రజలు, దుకాణ సముదాయాలు, రవాణా బస్సులూ, సమస్తం ఆ తేడాను ప్రతిఫలిస్తాయి. వీటన్నింటి మధ్య గమనించదగినదేమంటే భూములన్నీ సారవంతమైన నల్లరేగడివి. అయినప్పటికీ సరిహద్దుకు ఇటు అభివృద్ధి, అటు వెనుకబాటుతనం అనే ఒకే ఒక్క తేడాలోనే పైన చెప్పుకున్న తాత్తికతకు గాని, కేసీఆర్ పట్ల పొంగుకొచ్చిన ఆశలకు గాని బీజాలున్నాయి. వాటిని ఆయన ఏ కారణం చేతనైనా సరే అదేవిధంగా వదిలివేసినట్లయితే, అది అక్కడి ప్రజలకు ఒక చారిత్రక విషాదం వంటిదవుతుంది. ఈ మాట అతిశయోక్తిగా తోచవచ్చు. అవునో, కాదో అర్థం కావాలనే స్వయంగా అక్కడికి వెళ్లి ప్రజలను కలిసి మాట్లాడవలసి ఉంటుంది. పైన చెప్పినట్టు వీరు వారని గాక అన్ని వర్గాలలో, నగరాల నుంచి గ్రామాల వరకు, ఏడాది వ్యవధి తర్వాత కూడా మరొక రాష్ట్రంలో ఇటువంటి అభిప్రాయాలున్నప్పుడు, ఇది గాక మరొక మాట చెప్పగలమా?

టీఆర్ఎస్ అనే ప్రాంతీయ పార్టీని బీఆర్ఎస్ అనే జాతీయ పార్టీగా ఒక మౌలికమైన, దీర్ఘకాలికమైన దార్శనికతతో మార్చిన కేసీఆర్, ఈ విధమైన కదలికలను అంతటితో అణగారిపోకుండా చూడవలసి ఉంటుంది. అట్లా జరగకపోతే అది ఒక విషాదమవుతుంది. ఈ సందర్భంలో చర్చించుకోవలసిన ముఖ్య విషయం ఒకటున్నది. ప్రాంతీయ పార్టీని జాతీయ పార్టీగా మార్చినప్పుడు పలువురు పలు విధాలైన సందేహాలను, ప్రశ్నలను లేవనెత్తారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఓడినప్పుడు పలువురు పలు విధాలైన సందేహాలను, ప్రశ్నలను లేవనెత్తారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఓడినప్పుడు ఆ ప్రశ్నలు తీవ్రంగా మారాయి. అవి పార్టీ లోపలి నుంచి, బయటినుంచి కూడా వినిపించాయి. తిరిగి టీఆర్ఎస్‌గా మార్చాలనే ఒత్తిళ్లు పెరిగాయి. కానీ, అందుకు కేసీఆర్ నిరాకరించటం గమనించదగ్గది. ఎందుకు కాదంటున్నారో ఆయన వివరించిందీ లేనిది తెలియదు గాని, మనకుగా ఆలోచిస్తే తోచేవి కొన్నున్నాయి. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చటానికి ఏ కారణాలున్నాయో వాటికి ఇప్పటికీ అదే విలువ ఉందన్నది తమ అభిప్రాయం కావచ్చు. తెలంగాణలో ఒకసారి ఓడినంత మాత్రాన ఆ విలువ మాయమైపోదు. నిజానికి మన రాజ్యాంగం ప్రకారం చూసినా ప్రాంతీయతలకు, జాతీయతకు మధ్య వైరుధ్యమేమీ లేదు. బలమైన రాష్ట్రాలు, బలమైన కేంద్రం అనే మాట, సహకార ఫెడరలిజం అనే మరొక మాట ఉన్నాయి. కనుక వైరుధ్యమేమీ లేదని ఆ విధంగా కూడా స్పష్టమవుతున్నది. మరొక విధంగా చెప్పాలంటే, ఇంగ్లీషులో వన్ ఫర్ ఆల్, ఆల్ ఫర్ వన్ అన్నట్టు ఇది అందరి కోసం (రాష్ట్రాలు) ఒకరు (కేంద్రం), ఒకరి కోసం అందరూ వంటి స్థితి. ఈ అవగాహన గాని, రాజ్యాంగపరమైన ఏర్పాటుగాని సజావుగా సాగి ఉంటే పరిపాలనలు, పరిస్థితులు అందుకు తగినట్టే ఉండేవి. కానీ, కాంగ్రెస్ నుంచి మొదలుకొని ఫ్రంట్ ప్రభుత్వాలు తప్ప, అందరూ అందుకు విరుద్ధంగా పాలిస్తూ వచ్చారు. సమతులనం లేని అభివృద్ధి, అంతర్గత వలసలు, అధికార కేంద్రీకరణలు, ధనిక వర్గాలకు అనుకూలమైన విధానాలు, రాష్ట్రాల హక్కులను హరించటం వల్ల ఈ రాజ్యాంగ లక్ష్యాలు దెబ్బతిని ఫెడరల్ శక్తులు మామూలుకు మించి బలపడుతూ వచ్చాయి. ప్రాంతీయ పార్టీలు ఎప్పుడైనా ఉంటాయి. కానీ, ఇటువంటి కారణాల వల్ల సహకార ఫెడరలిజానికి బదులు ఫెడరల్ శక్తులకూ, జాతీయత పేరిట చలామణి అయ్యే సెంట్రలిస్టు శక్తులకు మధ్య వైరుధ్యాలు ఏర్పడి క్రమంగా తీవ్రమవుతూ పోయాయి. ఆ విధంగా చూసినప్పుడు, దేశానికి ఒక జాతీయత, జాతీయ పార్టీలు ఎట్లాగైనా అవసరం గనుక అవి ఉంటూనే, ప్రాంతీయ పార్టీలు కూడా ఒక తప్పనిసరి అవసరంగా మారాయి. ఇప్పుడు దీనినంతా పరిగణనలోకి తీసుకొని చూసినప్పుడు, కేసీఆర్‌కు తెలంగాణ ప్రయోజనాల కోసం టీఆరెస్ అవసరమైనట్టే, తెలంగాణ ఒక భాగమైన దేశ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ కూడా అంతే అవసరమనిపించితే అందులో ఆశ్చర్యం గాని, వింత గాని ఏమీ ఉండనక్కరలేదు. ఆ రెండు సూత్రీకరణలు సహజ మిత్రుల వంటివి. ద్వైతాద్వైతాల సహ ప్రయాణమది. రెండింటి మౌలిక లక్ష్యాలు, దార్శనికతల మధ్య నిజమైన అర్థంలో ఎటువంటి వైరుధ్యం కనిపించదు. రూపాన్ని బట్టి అవి వేర్వేరు కావచ్చు. కానీ, సారాన్ని బట్టి ఒకటే. తాను తెలంగాణలో చేసిన కృషి తమ వద్ద కూడా జరగాలని మహారాష్ట్ర ప్రజలు ఒక పొడగింపును చెప్పుకొన్నట్టు, ఆ పొడగింపు దేశమంతటా జరగాలన్నది ఆయన ఉద్దేశమైతే, రెండు రూపాలకూ వాటి ఉమ్మడి సారానికీ వైరుధ్యం ఎక్కడి నుంచి వస్తుంది? కనుక, స్థూలంగా కాదు, సూక్ష్మంగా ఆలోచించటం అవసరం అని మహారాష్ట్ర ఉదాహరణ చెప్తున్నది. వాస్తవానికి, రెండింటి మధ్య వైరుధ్యాన్ని ఇటువంటి స్థూలమైన దృష్టితో తెలంగాణలోని 'అర్బన్ క్రౌడ్' అనబడేది చూసింది. వారు, ప్రతిపక్షాలు కలిసి ప్రచారాలు చేసి కొందరిని నమ్మించారు. కానీ, నేను తెలంగాణ గ్రామీణులతో, పట్టణాలలోని సామాన్యులతో మాట్లాడినంతవరకు, వారికి అటువంటి వైరుధ్యమేమీ తోచలేదు, పట్టించుకోలేదు. మహారాష్ట్రలో, ఆ కాలంలో కేసీఆర్‌ను సంప్రదించిన ఇతర రాష్ట్రాల వారిలోనూ సరిగా అంతే జరిగిందనుకోవాలి.

# మానసిక ఆరోగ్యమూ ప్రధానమే!











మానసిక ఆరోగ్యానికి మన జీవితంలో నాణ్యతకు సంబంధం ఉంటుంది. ఇది సవాళ్లను, ఒత్తిళ్లను తట్టుకునేలా మనల్ని సన్నద్ధం చేస్తుంది. మనసు సానుకూలంగా ఉంటే మనం సంతోషంగా ఉంటాం. పనిలో ఉత్పాదకత పెరుగుతుంది. భావోద్వేగాలు కూడా అదుపులో ఉంటాయి. మెరుగైన మానసిక ఆరోగ్యం కోసం అనుసరించాల్సిన పది మార్గాల గురించి తెలుసుకుందాం.

### పెంపుడు జంతువుల పాత్ర

మానసిక ఆరోగ్యంలో పెంపుడు జంతువులు కూడా తమవంతు పాత్ర పోషిస్తాయి. పెంపుడు జంతువుల వల్ల సురక్షితంగా ఉన్నామన్న భావన కలుగుతుంది. ఒంటరిగా ఉన్నామనే భావన తగ్గిపోతుంది. వాటి చేష్టల కారణంగా సంతోషం కలుగుతుంది.

### పిల్లలు పెద్దలతో

రోజూ కాసేపు పెద్దలతో మాట్లాడటం, పిల్లల్ని చదివించడం, ఆడించడం వల్ల కూడా మానసిక ఆరోగ్యంపై ప్రభావం సానుకూలంగా ఉంటుంది.

### నిద్రతో హాయి

రాత్రిళ్లు నాణ్యమైన నిద్ర కూడా మానసిక ఆరోగ్య సంక్షేమానికి కీలకంగా నిలుస్తుంది. ఎనిమిది గంటల నిద్రతో శరీరంలో ఒత్తిడి స్థాయిలు తగ్గిపోతాయి. తగినంత నిద్ర లేకపోతే మాత్రం ఒత్తిడిని నియంత్రించుకోవడం కష్టమైపోతుంది.

### ఎరుకతో ఉండటం

వర్తమానాన్ని అర్థం చేసుకుని ఎరుకతో ఉండటం వల్ల ఒత్తిళ్ల నుంచి త్వరగా కోలుకుంటాం. మైండ్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ ప్రక్రియలను అనుసరించడం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు.

### మీతో మీరు

ఉరుకులు పరుగుల జీవితంలో ఒక్కోసారి ఊపిరి తీసుకోవడమూ మర్చిపోతాం. కాసేపు కూడా సంతోషంగా గడపలేని పరిస్థితి ఉంటుంది. దీంతో ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, రోజులో కాసేపు మీకంటూ కొంత సమయం కేటాయించుకోవాలి.

### రాతతో సాంత్వన

ఒత్తిడిగా అనిపించినప్పుడు.. ఏకాంతంగా కూర్చుని మీ ఆలోచనలను ఓ నోట్‌ప్యాడ్‌లో రాసుకోవాలి. ఇలా చేస్తే మనసులో గందరగోళం చెదిరిపోతుంది. ఆలోచనలు దారిలోకి వస్తాయి. అంతేకాదు.. జర్నల్ రాయడం వల్ల ఒంటరితనం భావన దూరమైపోతుంది.

### పుస్తక పఠనం

ఒత్తిడి నుంచి బయటపడటానికి మంచి మార్గం పుస్తక పఠనం. వార్తాపత్రికలు, క్లాసిక్స్, కామిక్స్, స్ఫూర్తిదాయకమైన పుస్తకాలు చదవడం మంచిది.

పది నిమిషాల నడక

ఒత్తిడి మీపై ఆధిపత్యం చలాయిస్తున్నప్పుడు ఓ పది నిమిషాల నడకతో దాన్నుంచి బయటపడొచ్చు. నడక మన శరీరంలో ఫీల్ గుడ్ హార్మోన్లు విడుదల కావడానికి దోహదపడుతుంది. కుంగుబాటు, ఆందోళనను దూరం చేస్తుంది.

### హాబీలో లీనమవడం

మీకంటూ ప్రత్యేకమైన సృజనాత్మక కార్యక్రమంలో మునిగిపోవాలి. దీంతో మీ మూడ్, సంతోషం మీద సానుకూల ప్రభావం పడుతుంది. హాబీ మీ ఆరోగ్యం, మూడ్ తదితర మానసిక విషయాలపై గొప్ప ప్రభావాన్ని చూపుతుందని నేచర్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం పేర్కొన్నది.

### మిత్రులతో మాటలు

పరిస్థితులు బాగాలేనప్పుడు.. అవి చిన్న విషయాలే అయితే మీ ఆత్మీయులతో పంచుకోవడం ఉత్తమం. మీరు అభిమానించే వ్యక్తి సాన్నిహిత్యం మీకు సాంత్వన చేకూరుస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మంచి మిత్రుల అండ మన ఆందోళన, ఒంటరితనం భావనలను తగ్గిస్తుంది.

# వైరస్‌లు క్యాన్సర్ కారకాలు



శరీరంలో ఏదైనా భాగంలో కణాల పెరుగుదల అదుపులేకుండా పెరిగి ఇతర భాగాలకు వ్యాపించడాన్ని క్యాన్సర్‌గా పేర్కొంటారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది ప్రజల అనారోగ్యానికి, మరణాలకు క్యాన్సర్ ప్రధాన కారణంగా ఉంటున్నది. ఇప్పుడు ఇతర కారకాలతోపాటు వైరస్‌లు కూడా కొన్ని రకాల క్యాన్సర్లను కలగజేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నట్టు ఆరోగ్య రంగ నిపుణులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వైరస్‌లు క్యాన్సర్‌ను ఎలా కలగజేస్తాయి, వాటిని నిరోధించడానికి ఎలాంటి వ్యూహాలను అనుసరించాలో అవగాహన ఉండాలి. ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే అతి సూక్ష్మ అంటురోగాల కారకాలే వైరస్‌లు. ఇవి బయటి వాతావరణంలో నిర్జీవులుగా ఉంటాయి. ఒకసారి జీవిలో ప్రవేశించాయంటే ఆ జీవి కణాల్లో అభివృద్ధి చెందుతూ జీవ లక్షణాలను ప్రదర్శిస్తాయి. అయితే, కొన్ని రకాల వైరస్‌లు అవి ఆశ్రయించిన (హోస్ట్) జీవి కణాల పనితీరులో కలిసిపోయేలా మార్పుచెందుతాయి. దీనివల్ల కణాల సాధారణ విధుల్లో అవాంతరాలు ఏర్పడతాయి. ఇలాంటి వాటిలో 'ఆంకోజెనిక్' లేదా 'ట్యూమర్ వైరస్‌లు'గా పిలిచే అనేక వైరస్‌లు మనుషుల శరీరంలో క్యాన్సర్ అభివృద్ధికి కారణంగా ఉంటాయి. వీటిలో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ), హెపటైటిస్ బి, హెపటైటిస్ సి వైరస్‌లు (హెచ్‌బీవీ, హెచ్‌సీవీ), లాలాజలం, ఇతర శరీర ఫ్లూయిడ్ల ద్వారా వ్యాపించే 'ఎప్‌స్టీన్ బార్ వైరస్' (ఈబీవీ), హ్యూమన్ ఇమ్యునో డెఫిషియెన్సీ వైరస్ (హెచ్ఐవీ) లాంటివి ప్రసిద్ధి చెందిన క్యాన్సర్ కారక (ఆంకోజెనిక్) వైరస్‌లుగా ఉన్నాయి. ఈ వైరస్‌లు క్యాన్సర్‌కు దారితీసే మార్గాలు వేర్వేరుగా ఉంటాయి. కాకపోతే అవి వ్యాపించే విధానం మాత్రం దాదాపుగా ఒకేలా ఉంటుంది. ఉదాహరణకు, హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) ఆంకోప్రొటీన్లను ఉత్పత్తి చేస్తుంది. ఇది కణం పనితీరు సాఫీగా సాగిపోయే ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుంది. నియంత్రణ లేకుండా కణాలు పెరిగిపోయే క్రమాన్ని ప్రోత్సహిస్తుంది. చివరికి ప్రాణాంతకమైన క్యాన్సర్ అభివృద్ధి చెందడానికి దారితీస్తుంది. అదేవిధంగా, హెపటైటిస్ బి, సి వైరస్‌లు కూడా దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్లు, ఇన్‌ఫ్లమేషన్‌కు కారణమవుతాయి. హెపటో సెల్యులర్ కార్సినోమా అనే క్యాన్సర్ అభివృద్ధి చెందే ముప్పును పెంచుతాయి. రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వ్యక్తులలో, హెచ్ఐవీ సోకిన వారిలో వైరస్ సంబంధిత క్యాన్సర్లు అభివృద్ధి చెందే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

**రోగాల భారం...**

ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో క్యాన్సర్ ముప్పు వైరల్ ఇన్ఫెక్షన్లతో ముడిపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అంచనాల ప్రకారం సంవత్సరానికి ఇరవై లక్షలకుపైగా క్యాన్సర్ కేసులు క్యాన్సర్ కారక వైరస్‌లతో (ఆంకోజెనిక్ వైరస్‌లు) సంబంధం కలిగి ఉన్నాయి. దాదాపు 90 శాతం గర్భాశయ క్యాన్సర్లకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ), కాలేయ క్యాన్సర్లలో ఎక్కువ భాగం హెపటైటిస్ బి (హెచ్‌బీవీ), హెపటైటిస్ సి (హెచ్‌సీవీ)లు కారణం అవుతున్నాయి. అయితే, వైరస్ ఇన్ఫెక్షన్లు, వాటి కారణంగా క్యాన్సర్లు రాకుండా నివారించడంలో ప్రభుత్వాలు చేపట్టే ప్రజా ఆరోగ్య కార్యక్రమాలే కీలకపాత్ర పోషిస్తాయి.

**నివారణకు బహుళ నమూనా...**

వైరస్‌ల వల్ల అభివృద్ధి చెందే క్యాన్సర్లను నిరోధించడానికి ఆయా రకాల వైరస్‌ల వ్యాప్తిని తగ్గించడం, టీకాలు వేయడం, ముందుగానే స్క్రీనింగ్ పరీక్షలు చేయడం, ఇన్ఫెక్షన్లకు తగిన చికిత్స అందించడం వంటి బహుళ నమూనా (మల్టీ మోడల్) విధానాన్ని అనుసరించాల్సి ఉంటుంది.

**టీకాలు (వ్యాక్సినేషన్)...**

క్యాన్సర్ నివారణలో టీకాలు ప్రభావవంతంగా పనిచేస్తాయని రుజువైంది. మహిళల్లో ఎక్కువగా కనిపించే గర్భాశయ క్యాన్సర్‌పై పోరాటానికి హెచ్‌పీవీ టీకా సమర్థంగా పనిచేస్తుంది. అదేవిధంగా, హెపటైటిస్ బి వైరస్‌తో వ్యాపించే కాలేయ క్యాన్సర్ ప్రాబల్యాన్ని తగ్గించడంలో హెపటైటిస్ బి టీకాలు ప్రభావవంతమైన పరిష్కారంగా చెప్పొచ్చు. ప్రజారోగ్య ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా చిన్న వయసులోనే అవసరమైన టీకాలు వేయించుకోవడం, అధిక టీకా రేట్లు నమోదు కావడానికి ప్రభుత్వాలు కృషిచేయాలి.

**స్క్రీనింగ్, ముందస్తు గుర్తింపు...**

గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్‌లు పాప్ స్మియర్ టెస్ట్, హెచ్‌పీవీ పరీక్షలు చేయించుకోవడం వంటివి వైరస్‌లతో వచ్చే క్యాన్సర్లను ముందుగా గుర్తించేందుకు ఉపకరిస్తాయి. ముఖ్యంగా ముప్పు ఎక్కువగా ఉన్న వారి విషయంలో క్యాన్సర్ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయి. చికిత్సను సులభతరం చేస్తాయి.

**యాంటీవైరల్ థెరపీ...**

హెపటైటిస్ బి వైరస్, హెపటైటిస్ సి వైరస్ వంటి దీర్ఘకాలిక వైరల్ ఇన్ఫెక్షన్లకు యాంటీవైరల్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వీటితో వైరస్ స్థాయిలను సమర్థంగా తగ్గించుకోవచ్చు. ఆ విధంగా క్యాన్సర్ అభివృద్ధి చెందే ముప్పును కూడా తగ్గించవచ్చు. హెపటైటిస్ సి చికిత్సలో ప్రత్యక్షంగా పనిచేసే డైరెక్ట్ యాక్టింగ్ యాంటీవైరల్ ఏజెంట్ల పురోగతి పూర్తి వైరస్ నిర్మూలనకు, క్యాన్సర్ తగ్గడానికి అవకాశం ఇస్తుంది.

**ప్రజా ఆరోగ్య కార్యక్రమాలు...**

వైరస్‌లు, కాన్సర్ల మధ్య ఉన్న సంబంధాన్ని ప్రజలకు తెలియజేయడంలో అవగాహన కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయి. అంటువ్యాధులు ఎలా వ్యాప్తి చెందుతాయి, టీకాల ప్రాముఖ్యం, వ్యాధుల బారినపడటాన్ని తగ్గించడానికి సురక్షిత చర్యలు తీసుకోవడం వంటివి ఈ వ్యాధుల ప్రభావాన్ని బాగా తగ్గిస్తాయి. వ్యాధి నిరోధకత పెంపు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఇన్ఫెక్షన్లు సులభంగా సోకుతాయి. కాబట్టి ఇమ్యూనిటీ బలహీనంగా ఉన్నవాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ముఖ్యంగా హెచ్ఐవీ, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి బలహీనమైన రోగ నిరోధక వ్యవస్థ ఉన్న సమూహాలు ఎదుర్కొనే ముప్పును తగ్గించడానికి తగిన టీకా కార్యక్రమాలు, స్క్రీనింగ్ చర్యలు దోహదపడతాయి. వైరస్‌లు సాధారణ జలుబు మొదలుకుని క్యాన్సర్ల వ్యాప్తి వరకు ఎన్నో ఆరోగ్య సమస్యలకు కారకాలుగా ఉంటాయి. ఈ సవాలును సమర్థంగా ఎదుర్కోవడానికి వివిధ రంగాల నుంచి సమష్టి కృషి అవసరమవుతుంది. వైరస్ ప్రేరిత, వైరస్ సంబంధిత క్యాన్సర్లను నివారించడంలో టీకాలు, స్క్రీనింగ్, యాంటీవైరల్ థెరపీలు కీలకమైన అంశాలు. ఈ రక్షణ చర్యలపై ప్రభుత్వాలు, ఆరోగ్య రంగ సంస్థలు దృష్టి సారించడం ద్వారా వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల వచ్చే క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు. ప్రాణాలను నిలబెట్టుకోవచ్చు. అంతేకాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య పరిస్థితులను కూడా మెరుగుపర్చుకోవచ్చు. అయితే, వైరస్‌లు, క్యాన్సర్ల మధ్య పరస్పర చర్యలపై అంతర్జాతీయంగా పరిశోధనలు కొనసాగుతున్నాయి. కాబట్టి, క్యాన్సర్లను నివారించే దిశగా ఔషధాలు, చికిత్సలు అభివృద్ధి చేసే దిశగా నిరంతర అధ్యయనం, కొత్త కొత్త ఆవిష్కరణలు చేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

# గుండెల్ని పిండే కాలుష్యం



భారతీయ నగరాల్లో పెరిగిపోతున్న వాయు కాలుష్యం వల్ల గుండెజబ్బులున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వస్తున్నది. వాయుకాలుష్యం ఇతరులకంటే గుండె జబ్బులున్నవారికి మరింత ప్రాణాంతకమని అమెరికా పరిశోధకులు గుర్తించారు. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ, హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సంస్థలతో కలిసి ఇంటర్‌మౌంటెన్ హెల్త్ సంస్థకు చెందిన పరిశోధకులు వాయు కాలుష్యం వల్ల ఆరోగ్య దుష్ప్రభావాలపై అధ్యయనం నిర్వహించారు. క్యూబిక్ మీటర్ గాలిలో 7 నుంచి 20 మైక్రోగ్రాముల కాలుష్య కారకాలు ఉన్న ఢిల్లీ మరికొన్ని నగరాల్లో ఈ అధ్యయనం నిర్వహించారు. గాలి కాలుష్యం 2.5 పీఎం స్థాయిలో ఉన్న ప్రాంతాల్లోని సాధారణ ప్రజలు, గుండె జబ్బుతో బాధపడే వారి నుంచి రక్త నమూనాలను సేకరించి అధ్యయనం చేశారు. వాయు కాలుష్యం వల్ల గుండె జబ్బు బాధితుల రక్త నమూనాల్లో అనేక అనారోగ్యకారకమైన మార్పులు గుర్తించారు. గుండె జబ్బులు ఉన్నవాళ్ల రక్త నమూనాల్లో ఇన్‌ఫ్లమేటరీ బయోమేకర్స్ (%జజూ27, ×ూ%-18) చాలా ఎక్కువగా ఉన్నాయని తేలింది. గుండె జబ్బులు లేనివాళ్లలో ఏ మార్పూ కనిపించలేదు. హృద్రోగులు వాయు కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని ఈ అధ్యయనం చెబుతున్నది. ఎంత జాగ్రత్తగా ఉంటే గుండెకు అంత మంచిది.

# కాళన్న స్ఫూర్తి ఎక్కడ?



'పాలనాధికారం దుర్వినియోగం చేసే/ గుండాలకు నేను ద్రోహినే/ అన్యాయాన్నెదిరించడం/ నా జన్మహక్కు నా విధి' అన్న కాళోజీని గుర్తుచేసుకోవాల్సిన సందర్భం ఇది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వారసత్వాన్ని చాటే నిర్మాణాలు చేపట్టారు. జిల్లాలకూ, ప్రాజెక్టులకు ఇంకా మరెన్నింటికో తెలంగాణ కీర్తి పతాకలు, స్ఫూర్తి ప్రతీకలుగా నిలిచిన మహానుభావుల పేర్లు పెట్టారు. కుమ్రంభీం, జయశంకర్‌సార్, కాళోజీ వంటి తెలంగాణ పోరాట పటిమకు, తెగువకు మారుపేరైన మహోన్నతుల పేర్లను నిత్య స్మరణీయాలుగా మార్చి నిజమైన నివాళి ఘటించారు. ఆ కోవలో రూపుదిద్దుకున్నదే వరంగల్‌లోని కాళో జీ కళాక్షేత్రం. ఏకశిలా నగరానికి సిగలో పువ్వులా సువిశాలమైన ప్రాంగణంలో మహా సభావేదిక నిర్మాణానికి కేసీఆర్ ప్రణాళికలు వేశారు. ఆ ప్రాంగణంలోనే కాళన్న నిలువెత్తు విగ్రహం చేయించారు. ప్రారంభోత్సవమే తరువాయి అన్న తరుణంలో సర్కారు మారింది. దాదాపుగా పూర్తయిన భవనానికి రంగులు, సున్నాలు వేసి అట్టహాసాలు చేస్తున్నది రేవంత్ ప్రభుత్వం. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండానే ఇదివరక టి సర్కార్ పూర్తిచేసిన రిక్రూట్‌మెంట్‌తో నియామక పత్రాల పంపిణీ పేరిట హంగామా చేసి పేరు కొట్టేయాలని చూసినవాళ్ల నుంచి ఇంతకంటే ఏం ఆశించగలం? ఇంతకూ కాళోజీ పేరుతో ప్రచారం పొందాలని చూస్తున్న కాంగ్రెస్ పాలకుల్లో ఆయన స్ఫూర్తి కించిత్తు అయినా ఉన్నదా అనేది అసలు ప్రశ్న. ఏడాది కావస్తున్నా ఒక్కటంటే ఒక్కటి ప్రజానుకూల నిర్ణయం తీసుకున్నారా? ఒక్క మంచిపనికి శ్రీకారం చుట్టారా? అంతదాకా ఎందుకు, ఏ అస్తిత్వం కోసం కాళోజీ లాంటి మహానుభావులు కొట్లాడారో దానినైనా కాపాడుతున్నారా? తెలంగా ణ పొడే గిట్టని పరాయి పాలకుల ముందు మోకరిల్లుతున్నారు. నీటి హక్కులను కాటగలుపుతున్నారు. ఇదంతా చాలదన్నట్టుగా ఆనవాళ్లు చెరిపేస్తామని ఎగిరెగిరి పడుతున్నారు. కాళోజీ కళాక్షేత్రం కేసీఆర్ ఆనవాళ్లలో ఒకటి కాదా? ఆ మాటకు వస్తే తెలంగాణే కేసీఆర్ అతిపెద్ద ఆనవాలుగా చరిత్రలో నిలిచిపోయింది. చెరిపేస్తే చెరిగిపోవడానికి అది నీటిమీది రాతకాదు, సువర్ణాక్షరం. ఈర్ష్యాద్వేషాలతో రగిలిపోయే చేతగాని, అనుభవం లేని పాలకు లు రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తున్నరు. ప్రజాపాలన అంటూ ప్రజాకంట క పాలన తెచ్చారు. ప్రశ్నిస్తే కేసులు అరెస్టులంటూ వేధిస్తూ పోలీసు రాజ్యం చెలాయిస్తున్నారు. కాళోజీ బ్రతికి ఉంటే ఇవన్నీ సహించేవా రా? 'దోపిడీ చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుముతం.. ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతర పెడతం' అని గర్జించాడు కదా. అంతేకాదు, తన పేరిట నిర్మించిన ప్రాంగణంలోనే పోలీ సు జులుం ప్రదర్శిస్తే ఊరుకునేవారా? 'హింస పాపమని యెంచు దేశమున హిట్లరత్వమింకెన్నాళ్లు?' అని ప్రశ్నించిన కాళోజీ నేడు రాష్ట్రాన్నే జైలుగా మార్చి ఎమర్జెన్సీ తరహా పాలన తెస్తే పోనీలే అని సరిపెట్టుకునేవారా? 'మరిచిపోకుండగ గురుతుంచుకోవాలె.. కాలంబు రాగానె కాటేసి తీరాలె' అని కాళన్న చెప్పింది ఈ తరహా పాలకుల గురించే అన్నది గుర్తుంచుకోవాలి.

# నిజం చెప్పకుంటే అబద్ధమే రాజ్యమేలుతుంది



పోరాటాల గడ్డ మన వరంగల్ ఖిల్లా. తెలంగాణ ఉద్యమ నాదాన్ని శిరస్సుపై మోసి భారతదేశానికి ప్రత్యేక రాష్ట్ర వాంఛను పరిచయం చేసింది మన వరంగల్ జిల్లానే. కాకతీయ రాజులు, సమ్మక్క-సారక్కలు అందించిన వారసత్వంతో%ా% దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పౌరుషత్వంతో పిడికిలి బిగించి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకురావడంలో ప్రధాన భూమిక పోషించిన వరంగల్ జిల్లా ప్రజానీకానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. నిన్న వరంగల్ జిల్లాకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మెప్పు పొందేందుకు గాను వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య వ్యాఖ్యలకు మనందరం సమాధానం చెప్పకపోతే అన్యాయమే రాజ్యమేలుతుంది. నిజాలను, అబద్ధాలుగా మలచాలని చూసినా, అబద్ధాలను నిజాలుగా చేయాలనే ప్రయత్నం చేసినా చరిత్ర ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైద్య రంగానికి సరితూగేలా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెడికల్ కాలేజీలు నిర్మించడమే కాకుండా వరంగల్ నడిబొడ్డున కార్పొరేట్‌ను తలదన్నేలా 24 అంతస్థులతో బహుళ ప్రజా దవాఖాన నిర్మాణం చేపట్టిన ఘనత బీఆర్ఎస్‌ది. శతాబ్ద కాలంలో జరగని అభివృద్ధిని, బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంలోనే చేసి చూపెట్టి మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని నిరూపించింది. మీ తండ్రి అయిన కడియం శ్రీహరి నాటి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేసిన వ్యాఖ్యలను ఒకసారి గుర్తుచేసుకో. ప్రజాకవి కాళోజీ నారాయణరావు ధిక్కార స్వర నినాదంతోటే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పడం లో ఎలాంటి సందేహం లేదు. ప్రజల ఐక్యతతో అందిపుచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం మరింత ప్రజ్వరిల్లాలని మన వరంగల్ ప్రత్యేక భూమిక పోషించింది. అందులో భాగంగానే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళికలతో త్రినగరాన్ని సుందరీకరించుకున్నాం. ఎన్నో అంతర్జాతీయ పరిశ్రమలను వరంగల్ జిల్లాకు తీసుకువచ్చి, వరంగల్ ఖ్యాతిని ఖండాంతరాలకు పరిచయం చేసిన నేత కేసీఆర్. కానీ, కొందరు మిడిమిడి జ్ఞానంతో వాస్తవాలను, అవాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, చరిత్ర చెరిగిపోదు కదా? కాకతీయ రాజుల చరిత్రను తిరగరాసేలా.. ముందు తరాలకు భవిష్యత్తు రహదారిని పరిచేందుకు గాను కేసీఆర్ 'మిషన్ కాకతీయ' పేరుతో ప్రతి నీటి బిందువును ఒడిసిపట్టి రేగుముళ్లతో ఉన్న పొలాలను పచ్చని మాగాణిగా మలిచారు. నాడు ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాకవి కాళోజీ నారాయణరావు ను అణచివేయాలని, రాజకీయంగా ఎదగనీయకుండా చేయాలని శతవిధాలుగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. అయితే ఆ పార్టీ నేడు నీతులు మాట్లాడుతుండటం నీచమైన రాజకీయ చర్యగా భావిస్తున్నా. కాళోజీ నామస్మరణ చేసే హక్కు కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం లేదు. నాడు వ్యతిరేకించిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు భజనలు చేయడం చూస్తుంటే 'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్నట్టుగా ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం కాళో జీ నారాయణరావుకు ప్రత్యేక గుర్తింపు ఉండాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ నేతృత్వంలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగ ల్ జిల్లా ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఆ సమావేశంలో కాళోజీ కళాక్షేత్ర నిర్మాణానికి పూనుకోవాలని తీర్మానం చేశారు. అనుకున్నదే తడవుగా ప్రత్యేక జీవో ద్వారా నిధులను విడుదల చేసి నిర్మాణ పనుల ను వేగవంతం చేశారు. ఈ క్రమంలో కరోనా మహమ్మారి కారణంగా నిర్మాణ పనులు కొం చెం ఆలస్యమయ్యాయి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చంకలు గుద్దుతూ మేమేదో చేశామన్నట్టు ఊకదంపుడు రాతలతో నిజాలను అబద్ధాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నది. చెరిపేస్తే చరిత్ర చెరిగిపోతుందా? నిజానిజాలేమిటో ప్రజలకూ తెలుసు. రాష్ట్రవ్యాప్తంగా చూసుకున్నట్టయితే వెలుగులు విరజిమ్మేలా.. కండ్లు మైమరిచేలా దశాబ్ద కాలంలో జరిగిన అభివృద్ధే తప్ప.. రాష్ట్రంలో గత ఏడాది కాలం గా జరిగిన అభివృద్ధి శూన్యం అనేది నూటికి నూరుపాళ్లు నిజం. నాటి ప్రభుత్వ ప్రగతి చక్రాలతో వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్య, వైద్యం, పర్యాటకం, సాంస్కృతిక, ఉపాధి అన్నిరంగా ల్లో కేసీఆర్ తనదైన ప్రత్యేక చొరవను చూపించారు. ఒక్క వరంగల్ జిల్లానే కాదు, రాష్ట్రం మొత్తం అభివృద్ధి పథంలో దూసుకుపోయిం ది. కానీ, నేడు రాష్ట్రంలో చీకట్లు అలుముకున్నాయి. దశాబ్ద కాలపు అభివృద్ధిపై కారుమబ్బులు కమ్ముకున్నాయి. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చా క పచ్చగా ఉన్న ప్రాంతం ఒక్కసారిగా తీరు మారింది. ఇది నేనొక్కదాన్నే చెప్తున్న వాస్తవం కాదు, రాష్ట్ర పరిస్థితిని చూసిన ప్రజలందరూ ముక్తకంఠంతో ఘోషిస్తున్నది. రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ జిల్లాకు ప్రాణం పోసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం.

హైదరాబాద్ అభివృద్ధికి ఏ మాత్రం తీసిపోకుండా వరంగల్‌కు అంతే ప్రాధాన్యం కల్పించింది తెలంగాణ తొలి ప్రభుత్వం. అభివృద్ధికి చిరునామాగా మారుస్తూ జాతీయ కంపెనీ మెగా టెక్స్‌టైల్ పార్కును సైతం తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించిన ఘనత నాటి కేసీఆర్ ప్రభుత్వానిది. అభివృద్ధి పథాన దూసుకువెళ్తున్న తెలంగాణను అణగదొక్కాలని నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాడు ఆంధ్రా తొత్తులతో కలిసి కుట్రలు చేసిన విషయం తెలంగాణలోని ప్రతీ పౌరునికి తెలుసు. ఆ కుట్రలను ఛేదించి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రత్యేక ఖ్యాతిని గడించి యావత్ ప్రపంచాన్ని మనవైపు తిప్పుకునేలా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. నిరంత రం అభివృద్ధి మంత్రంతో, సంక్షేమ పథకాల తో, ప్రజారంజకమైన పరిపాలనను అంది స్తూ.. సబ్బండ వర్గాలను గుండెకు హత్తుకున్న చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఈ ప్రాంత బిడ్డ పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలతో దేశానికి వన్నె తెస్తే, ఢిల్లీలో తన చితికి కట్టెపుల్ల కూడా ఇవ్వని కాంగ్రెస్ పార్టీ పీవీ గురించి మాట్లాడటం మరీ విడ్డూరం. జాతీయ రహదారులకు, తెలంగాణ రాష్ట్ర అంతర్గత రోడ్లను అనుసంధానం చేస్తూ అభివృద్ధి చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నిజాలను, అబద్ధాలుగా మలచాలని చూసినా, అబద్ధాలను నిజాలుగా చేయాలనే ప్రయత్నం చేసినా చరిత్ర ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైద్య రంగానికి సరితూగేలా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా మెడికల్ కాలేజీలు నిర్మించడమే కాకుండా వరంగల్ నడిబొడ్డున కార్పొరేట్‌ను తలదన్నే లా 24 అంతస్థులతో బహుళ ప్రజా దవాఖాన నిర్మాణం చేపట్టిన ఘనత బీఆర్ఎస్‌ది. శతాబ్ద కాలంలో జరగని అభివృద్ధిని, బీఆర్ఎస్ ప్రభు త్వం దశాబ్ద కాలంలోనే చేసి చూపెట్టి మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని నిరూపించింది. మీ తండ్రి అయిన కడియం శ్రీహరి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేసిన వ్యాఖ్యలను ఒకసారి గుర్తుచేసుకో. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోచుకొని అధిష్ఠానానికి చేరవేయడమే తప్ప అంతకుమించిందేమీ ఉండదు. తెలంగాణ రాష్ట్రం నలువైపులా మరింత అభివృద్ధి సాధించాలంటే అదొక్క బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని తెలుసుకో. మణిపూర్ లాంటి ఘటనలు రాష్ట్రంలో ఎన్నో చూస్తున్నాం. అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదు. ఢిల్లీకి డబ్బు ల మూటలు అప్పజెప్పడంతోనే ఆ పార్టీకి సరిపోతున్నది. అధికార జులుంతో, పోలీసు బలగాలతో గిరిజన తండాలపై దాడులు చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది. గిరిజనులు తమ భూములను అప్పనంగా అప్పజెప్పాలని రైతులకు సంకెళ్లతో బేడీ లు వేసి, అమాయకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన రాక్షస ప్రభుత్వం ఇది. ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం అంటూ పోలీసు బలగాలతో చేస్తు న్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ చరిత్రలో మిగిలిపోవడం ఖాయం.

# ఏకీకరణతో లక్ష్యం నెరవేరేనా?




దేశంలోని 43 గ్రామీణ బ్యాంకులను 28కి కుదించేందుకు గాను కేంద్రం నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 4న గ్రామీణ బ్యాంక్ చైర్మన్లకు, వాటి స్పాన్సర్ బ్యాంక్‌ల ఎండీలకు ఈ విషయాన్ని లేఖ ద్వారా తెలియజేసింది. ఒక రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ అనేది ఈ విలీనానికి ప్రధాన ప్రాతిపదిక. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఈ ప్రక్రియ పూర్తికావచ్చు. ఇదే జరిగితే తెలంగాణ రాష్ట్రం మొత్తానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ఏర్పడుతుంది. దాని పేరు 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంక్' అని ఉంటుంది. దేశవ్యాప్తంగా రాష్ట్రం పేరుతో గ్రామీణ బ్యాంక్‌ల పేర్లు మారిపోయాయి. ప్రస్తుతం తెలంగాణలో రెండు గ్రామీణ బ్యాంక్‌లు పనిచేస్తున్నాయి. 18 జిల్లాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్, మిగతా 15 జిల్లాలకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలందిస్తున్నాయి. ఈ రెండింటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ బ్యాంక్‌గా వ్యవహరిస్తున్నది. వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ తర్వా త కూడా అవి గ్రామాల్లో తమ శాఖల ను తెరవడానికి ముందుకురాలేదు. స్థాయికి తగ్గ వ్యాపారం లభించక ఇప్పటికే తమ గ్రామీణ శాఖలు నష్టాల్లో ఉన్నాయని కేంద్రానికి అవి మొర పెట్టుకున్నాయి. చివరికి ఆనాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం ఆర్బీఐ మాజీ గవర్నర్ నరసింహన్ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసింది. ఆ కమిటీ సూచనల ప్రకారం తక్కువ ఖర్చుతో 'వాణిజ్య బ్యాంకు విధానాలు, గ్రామీణ ప్రజల అవసరాలు' కలిసే రీతిలో గ్రామీణ బ్యాంక్‌ల రూపకల్పన జరిగింది. గ్రామీణ బ్యాంక్ మూలధనంలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 35 శాతం స్పాన్సర్ బ్యాంక్, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాలుంటాయి. అలా బాధ్యతలు, లాభనష్టాలు మోసేందుకు మూడింటి భాగస్వామ్యం అవసరమైంది. 1975లో ప్రథమ గ్రామీణ బ్యాంక్ యూపీలోని మొరాదాబాద్‌లో ఏర్పడింది. 1976లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల చట్టం వచ్చింది. అలా పదేండ్ల కాలంలో దేశవ్యాప్తంగా 196 గ్రామీణ బ్యాంక్‌లు విస్తరించాయి. బ్యాంక్‌ల వ్యాపార లక్ష్యం ఆర్థిక లాభం కాగా, గ్రామీణ బ్యాంక్‌ల లక్ష్యం మాత్రం సామాజిక లాభంగా ప్రభుత్వం గుర్తించిం ది. వాటి నష్టాలను నష్టాలుగా భావించలేదు. రైతులకు, గ్రామీణులకు అవి అందిస్తున్న ఆర్థిక సేవలనే లాభాలుగా పరిగణించింది. అయితే, 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణల రాకతో ప్రభుత్వరంగ సంస్థలపై కేంద్ర దృక్కోణం మారిపోయింది. నష్టా ల్లో ఉన్నవి కూడా లాభాల బాట పట్టక తప్పదు. అప్పటికే గ్రామీణ భారతంలో ప్రధాన పరపతి సంస్థగా వేళ్లూనుకున్న గ్రామీణ బ్యాంక్‌ల నిర్వహణ ఖర్చులను తగ్గించాలనుకున్నది. అలా 2004-05లో మొదలైన వీటి సంఖ్య తగ్గింపు ప్రక్రియ దశలవారీగా సాగి 2020-21 నాటికి 196 నుంచి 43కు చేరింది. ఒక రాష్ట్రంలో ఒక స్పాన్సర్ బ్యాంక్‌కు ఒకే గ్రామీణ బ్యాంకు ఉండాలనే నిబంధనతో ఉమ్మడి ఏపీలో ఉన్న 16 గ్రామీణ బ్యాంకులు 6గా మారాయి. తెలంగాణ విషయానికి వస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ అధీనంలో కరీంనగర్ జిల్లాకు చెందిన శాతవాహన గ్రామీణ బ్యాంక్, నిజామాబాద్ జిల్లాలోని శ్రీరామ గ్రామీణ బ్యాంక్, ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని శ్రీ సరస్వతి గ్రామీణ బ్యాంక్, రంగారెడ్డి జిల్లా గోల్కొండ గ్రామీణ బ్యాంక్ ఉండేవి. విలీన ప్రక్రియలో భాగంగా మార్చి 2006లో ఈ 4 గ్రామీ ణ బ్యాంక్‌లు కలిసి దక్కన్ గ్రామీణ బ్యాంకు ఏర్పడింది. ఆ తర్వాత హైదరాబాద్ జిల్లాను కూడా ఇం దులో కలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక 2014, అక్టోబర్‌లో బ్యాంక్ పేరును తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా మార్చారు. తెలంగాణలోని మిగతా ఐదు జిల్లాల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మూడు గ్రామీణ బ్యాంక్‌లున్నాయి. వాటితోపాటు ఏపీలోని శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంకు కలిసి ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్‌గా ఏర్పడింది. 2016లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ విలీనం కావడంతో తెలంగాణలోని రెండు గ్రామీణ బ్యాంక్‌ల స్పాన్సర్ బ్యాంక్ ఒక్కటైంది. స్పాన్సర్ బ్యాంక్ పరంగా గ్రామీ ణ బ్యాంక్‌లు కలిపివేస్తున్నందున టీజీబీ, ఏపీజీవీబీలు రెండు కలిసిపోవాలి. కొత్తగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ప్రతిపాదన తెచ్చినందున తెలంగాణలోని నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, మెదక్, ఖమ్మం, ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ఏపీజీవీబీ శాఖలను టీజీబీలో కలపాలి. అలా కొత్తగా 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంక్' పురుడు పోసుకుంటుంది. ఈ ఏడాది మొదట్లోనే రాష్ట్రానికి ఒక గ్రామీణ బ్యాంక్ అనే ప్రతిపాదనను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెరపైకి తెచ్చినా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏపీజీవీబీ ఉండటంతో చర్చ ముందుకు సాగలేదు. ఏపీజీవీబీ శాఖలు రెండు రాష్ట్రాల్లో ఉన్నందున ఆ వాటా లెక్కలను రెండు రాష్ట్రాలు కలిసి తేల్చుకోవాలి. నిజానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే రాష్ట్రానికి చెందిన 15 శాతం వాటా పరిస్థితి తెలుసుకొని ఉండాలి. కానీ, అలా జరగలేదు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ కాబట్టి హన్మకొండలో ఉన్న ఏపీజీవీబీ ప్రధాన కార్యాలయం తరలిపోతున్నది. పైగా ఏపీలోని గ్రామీణ బ్యాంక్‌లకు కెనరా బ్యాంక్ స్పాన్సర్ కానున్నది. ఏపీజీవీబీ వాటాను తెలంగాణలో ఎస్‌బీఐ, ఆంధ్రలో కెనరా బ్యాంకు పంపకాలు చేసుకోవాలి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టవలసిన అవసరం ఉన్నది.

### ఐఫోన్ లవర్స్‌కు గుడ్‌న్యూస్ త్వరలోనే

## ఆపిల్ నుంచి మడతబెట్టేఫోన్ వచ్చేస్తోంది



మార్కెట్‌లో ఆపిల్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్నది. ముఖ్యంగా ఐఫోన్లకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో మొబైల్ కంపెనీలు ఫోల్డబుల్ ఫోన్లపై దృష్టి సారిస్తున్నాయి. ఇప్పటి వరకు శామ్‌సంగ్, వన్‌ప్లస్ తదితర కంపెనీలు ఫోల్డబుల్ మొబైల్స్‌ని పరిచయం చేశాయి. ఆపిల్ మాత్రం ఫోల్డబుల్‌పై దృష్టి మాత్రం సారించలేదు. ప్రస్తుతం కంపెనీ ఫోల్డబుల్ మోడల్‌పై దృష్టి సారించినట్లు సమాచారం. అయితే, కంపెనీ అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. ఆపిల్ తొలి ఫోల్డబుల్ ఐఫోన్‌ని 2026 నాటికి లాంచ్ చేయనున్నదని ఓ నివేదిక తెలిపింది. ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ గత కొద్దిరోజులుగా స్థిరమైన వృద్ధిని సాధించింది. ఈ రంగంలో శాంసంగ్, హువావే, మోటరోలా తదితర ప్రధాన కంపెనీలు ముందున్నాయి. శామ్‌సంగ్ జెడ్-సిరీస్‌తో మార్కెట్‌లో ముందంజలో ఉన్నది. ప్రతి కొత్త వెర్షన్‌తో డిజైన్‌తో పాటు క్వాలిటీని సైతం మెరుగుపరుస్తూ వస్తున్నది. ఆపిల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేస్తుందన్న వార్త వినియోగదారుల్లో ఉత్సాహాన్ని పెంచింది. ఆపిల్ ఫోల్డబుల్ ఐఫోన్ మార్కెట్లో కొత్త అవకాశాలను తెరిచి, యూజర్లకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను అందించనుందని నివేదిక పేర్కొంది. ఇటీవల డీఎస్‌సీసీ (డిస్‌ప్లే సప్లై చైన్ కన్సల్టెంట్స్) నివేదిక 2019 నుంచి 2023 వరకు ప్రతి సంవత్సరం 40 వృద్ధి చెందుతున్న తర్వాత.. 2024లో మార్కెట్ కేవలం 5శాతం పెరుగుతుందని అంచనా వేస్తూ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ సవాళ్లను హైలైట్ చేసింది. 2024లో థర్డ్ క్వార్టర్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లేల డిమాండ్ సంవత్సరానికి 38శాతానికి తగ్గింది. ఫ్లెక్సిబుల్ ఓఎల్ఈడీ డిస్‌ప్లే మిలియన్ల సార్లు ఫోల్డ్ చేసినా ఎలాంటి నష్టం లేకుండా పని చేస్తుంది. ఆపిల్ కొత్త డిజైన్.. ప్రస్తుత ఐఫోన్ పీచర్స్, కొత్త ఫోల్డింగ్ మెకానిజానికి జోడించడం ద్వారా ఓ ప్రత్యేకమైన ఎక్స్‌పీరియన్స్ అందించనున్నది. ఆపిల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ అందుబాటులోకి వస్తే మార్కెట్‌పై భారీ ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆపిల్ ఉత్పత్తులు మార్కెట్లకు భారీగా డిమాండ్ ఉన్న విషయం తెలిసిందే.

### కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన

## ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి



ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్ ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరు లోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్ లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

### మిత్రమా డిసెంబర్ 31 వరకు

## చివరి అవకాశం లేకుంటే రూ.10 వేల పెనాల్టీ!




ఆదాయపు పన్ను దాఖలు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్స్‌ను తెలుసకోవడం చాలా ముఖ్యం. చిన్నపాటి పొరపాట్లు చేసినా పన్ను చెల్లింపుదారులు ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. జూలై 31, 2024 ఆదాయపు పన్ను దాఖలుకు చివరి తేదీ ఉండేది. ఈ తేదీని మిస్ అయిన వ్యక్తులు తప్పనిసరిగా డిసెంబర్ 31, 2024లోపు ఆలస్యమైన రిటర్న్‌ను ఫైల్ చేయాలి. దీని కోసం (2024-25 పన్ను దాఖలు) ఆలస్యంగా పన్ను దాఖలు రుసుము రూ.5,000 చెల్లించాలి. అన్నింటిలో మొదటిది. వాపసు ఆలస్యం ఏమిటి? దీనికి పెనాల్టీ ఎంత? మీరు పన్నులు వేయకపోతే ఏమి జరుగుతుందో చూద్దాం. ముందుగా వాయిదా వేసిన ఆదాయపు పన్ను అంటే ఏమిటి? పెనాల్టీ మొత్తం గురించి చూద్దాం.

**ఆలస్యమైన ఆదాయపు పన్ను...**

ఆలస్యమైన ఆదాయపు పన్ను ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139(1) కింద వర్తిస్తుంది. ఇది గడువు తేదీకి లేదా అంతకు ముందు చెల్లింపులు చేయని ఆదాయాన్ని సూచిస్తుంది. ఇది సెక్షన్ 139(4) కింద ఆలస్యమైన ఆదాయంగా పరిగణించబడుతుంది. జూలై 31, 2024 2023-2024 సంవత్సరానికి ఆదాయపు పన్ను ఆలస్యంగా దాఖలు చేయడానికి చివరి తేదీ. పన్ను చెల్లింపుదారులు ఈ సమయానికి వారి వ్యక్తిగత లేదా కార్పొరేట్ ఆదాయపు పన్ను రిటర్న్‌లను అంచనా వేసి దాఖలు చేసి ఉండాలి.

**చివరి తేదీ ఏమిటి?**

ఆలస్యంగా పన్ను దాఖలు చేయడానికి డిసెంబర్ 31చివరి తేదీ. మీరు ఈ తేదీలోపు మీ పన్ను రిటర్న్‌ను ఫైల్ చేయాలి. లేకుంటే పన్ను దాఖలు చేసిన వారికి రూ.10 వేలకు పైగా జరిమానా విధిస్తారు. అంటే మీ ఆదాయం రూ.5 లక్షలు దాటితే పన్ను చెల్లించకుంటే ఈ జరిమానా విధిస్తారు. అలాగే, పన్ను చెల్లింపు ఆలస్యంగా రూ.5 లక్షల వరకు జరిమానా విధిస్తారు. ఆలస్యమైన ఆదాయపు పన్నును ఎలా ఫైల్ చేయాలి? ఆదాయపు పన్ను శాఖ పన్ను ఇ-ఫైలింగ్ వెబ్‌సైట్‌కి వెళ్లండి. మీ పాన్ నంబర్‌తో లాగిన్ కావాలి. ఐటీఆర్ ఫారమ్‌పై క్లిక్ చేయండి. తగిన ఫారమ్‌ను ఎంచుకుని, ఆదాయ సమాచారాన్ని అందించండి. మూల్యాంకన సంవత్సరాన్ని ఎంచుకోండి. ఆదాయం, ఖర్చులు, బాధ్యతలతో సహా సమాచారాన్ని అందించండి. ఆదాయపు పన్ను చెల్లించండి. బకాయి ఉన్న ఆదాయపు పన్నుపై పెనాల్టీ, వడ్డీ విధించబడుతుంది. రిటర్న్‌ని సమర్పించుపై క్లిక్ చేయండి. ఆధార్ వెరిఫికేషన్ కూడా జరుగుతుంది. అలాగే, ఆన్‌లైన్‌లో ఆదాయపు పన్ను చెల్లించేటప్పుడు నెట్ బ్యాంకింగ్ ధృవీకరణ జరుగుతుంది.

# మార్కెట్లోకి హోండా థర్డ్ జనరేషన్ అమేజ్ రూ.7.99 లక్షల నుంచి ప్రారంభం




ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండా ఇండియా తన థర్డ్ జనరేషన్ సబ్ కంపాక్ట్ అమేజ్ కారు దేశీయ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.7.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమై రూ.10.89 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది. ఇవీ ఇంట్రడ్యూసరీ ధరలు అని, 45 రోజుల వరకూ బుకింగ్ చేసుకునే వారికి ఈ ధరలు వర్తిస్తాయి. వీ, వీఎక్స్, జడ్ఎక్స్ వేరియంట్లలో న్యూ అమేజ్ లభిస్తుంది. న్యూ మారుతి సుజుకి డిజైర్, హ్యుండాయ్ ఔరా, టాటా టైగోర్ వంటి పాపులర్ కంపాక్ట్ సెడాన్‌లతో పోటీ పడుతుంది. సెకండ్ లెవల్ అడాస్ షూట్ తో వస్తున్న హోండా అమేజ్ అత్యంత పాపులర్ కారు. కొల్లిషన్ మిటిగేషన్ బ్రేకింగ్, ఆటో హై బీం, అడ్వాన్స్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్, రోడ్ డిపార్చర్ మిటిగేషన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఆసక్తి గల కస్టమర్లు ఆన్‌లైన్‌లో గానీ, సమీప డీలర్ల వద్ద గానీ బుక్ చేసుకోవచ్చు. 2025 జనవరి నుంచి డెలివరీలు ప్రారంభిస్తారు. హోండా న్యూ అమేజ్ కారు 1.2 లీటర్ల, ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. హోండా లేన్ వాచ్ కెమెరా ఉంటుంది. ఇది బ్లైండ్ స్పాట్ మానిటర్ మాదిరిగా పని చేస్తుంది.

**హోండా అమేజ్ వీ వేరియంట్ ఇలా**

హోండా అమేజ్ వీ వేరియంట్ ఎంట్రీ లెవెల్ కారు. పవర్ అడ్జస్టబుల్, బాడీ కలర్డ్ ఓఆర్వీఎంస్ విత్ ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్స్, 8-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, సెమీ డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, 7- అంగుళాల ఎంఐడీ ఉంటాయి. వాయిస్ కమాండ్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, టిల్ట్ స్టీరింగ్ అడ్జస్ట్, 14 అంగుళాల స్టీల్ వీల్స్ విత్ కవర్స్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్ విత్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, షార్క్ ఫిన్ యాంటినా ఉంటాయి. హోండా అమేజ్ వీ వేరియంట్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది.

ఫ్యాబ్రిక్ అప్ హోల్‌స్టరీ, రేర్ ఆర్మ్ రెస్ట్ విత్ కప్ హోల్డర్స్, పెడల్ షిఫ్టర్స్ (సీవీటీ), కీ లెస్ ఎంట్రీ, ఎలక్ట్రికల్ ట్రంక్ లాక్ విత్ కీలెస్ రిలీజ్, ఆల్ ఫోర్ పవర్ విండోస్, 6 ఎయిర్ బ్యాగ్స్, ఏబీఎస్ విత్ ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), ట్రాక్షన్ కంట్రోల్, డే / నైట్ ఇన్ సైడ్ రేర్ వ్యూ మిర్రర్, 3- పాయింట్ సీట్ బెల్ట్స్, హెడ్ రీస్ట్రెంట్స్ ఫర్ ఆల్ సీట్స్, హిల్ స్టార్ట్ అసిస్ట్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్స్, రేర్ పార్కింగ్ సెన్సర్లు అండ్ కెమెరాలు ఉంటాయి.

**హోండా అమేజ్ వీఎక్స్ ఇలా**

హోండా అమేజ్ మిడ్ స్పెషిఫికేసన్ వీఎక్స్ ట్రిమ్ కారు మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.9.10 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.10 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. అదనంగా ఎల్ఈడీ ప్రొజెక్టర్ ఫాగ్ లాంప్స్, 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, పవర్ ఫోల్డింగ్ వింగ్ మిర్రర్స్ తోపాటు సాటిన్ మెటాలిక్ గార్నిష్ ఆన్ డాష్ బోర్డ్, పుష్ స్టార్ట్ అండ్ స్టాప్ బటన్, ఆటో హెడ్ ల్యాంప్స్, వైపర్స్, రేర్ డీఫాగర్, రిమోట్ ఇంజిన్ స్టార్ట్ (సీవీటీ), ఆటో క్లైమేట్ కంట్రోల్ విత్ మ్యాక్స్ కూల్ మోడ్, రేర్ ఏసీ వెంట్స్, వైర్ లెస్ చార్జర్, కనెక్టెడ్ కార్ టెక్ విత్ అలెక్సా కంపాటిబిలిటీ, టూ అడిషనల్ ట్వీటర్లు, రేర్ వ్యూ కెమెరా, లేన్ వాచ్ కెమెరా ఉంటాయి.

**రూ.9.70 లక్షల నుంచి అమేజ్ జడ్ఎక్స్**

టాప్ స్పెక్ జడ్ఎక్స్ ట్రిమ్ కారు డ్యుయల్ టోన్ 15-అంగుళాల వీల్స్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి హోండా సెన్స్ అడాస్ ఫీచర్లు, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్, లేన్ కీపింగ్ అసిస్ట్, ఆటో హై బీం తదితర ఫీచర్లు ఉంటాయి. రేడియంట్ రెడ్ మెటాలిక్, ఒబ్సిడియాన్ బ్లూ పెరల్, గోల్డెన్ బ్రౌన్ మెటాలిక్, మీటరాయిడ్ గ్రే మెటాలిక్, లునార్ సిల్వర్ మెటాలిక్, ప్లాటినం వైట్ పెరల్ రంగుల్లో అమేజ్ కారు లభిస్తుంది. 1.2 లీటర్ల 4-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్లలో లభిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 90 హెచ్పీ విద్యుత్ %-% 110 ఎన్ఎం టార్చ్ వెలువరిస్తుంది. సీవీటీ మోడల్ కారు లీటర్ పెట్రోల్ పై 19.46 కి.మీ, 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ 18.65 కి.మీ మైలేజీ ఇస్తుంది. మూడేండ్లు స్టాండర్డ్ వారంటీతోపాటు దాన్ని అపరిమిత దూరంతోపాటు ఏడేండ్ల వరకూ పొడిగించుకునే అవకాశం ఉంటుంది. అప్ రైట్ గ్రిల్లె, ట్విన్ పాడ్ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్, సింపుల్ అండ్ నీట్ బంపర్ డిజైన్ విత్ ప్రొజెక్టర్ ఫాగ్ ల్యాంప్స్ తదితర ఫీచర్లు ఉంటాయి.

### సరికొత్త మ్యూచువల్

## ఫండ్ ఇన్వెస్ట్ చేస్తే లాభాల పంటే



ఇది ఒక ఈక్విటి ఫండ్ లాంటిది. ఇందులో కొన్ని ఫండ్స్ సమ్మేళాలను కలిగి ఉంటుంది. అందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ లాభాలు పొందవచ్చు. యాక్టివ్ మమూమెంట్ ఫండ్ ప్రణాళిక. యూనియన్ మ్యూచువల్ ఫండ్ తన కొత్త ఫండ్ ఆఫర్ %-% యూనియన్ యాక్టివ్ మొమెంటం ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఊపందుకుంటున్న స్టాక్‌లలో పెట్టుబడి వ్యూహాన్ని అనుసరించి, ఫ్యాక్టర్-బేస్డ్ ఇన్వెస్టింగ్‌లోకి ప్రవేశించడాన్ని ఇది సూచిస్తుంది. మొమెంటం ఫండ్ నవంబర్ 28, 2024 నుండి సభ్యత్వాల కోసం ఓపెన్ చేయగా, ఇప్పుడు ముగియనున్నట్లు ప్రకటించింది. ఫండ్ (న్యూ ఫండ్ ఆఫర్ ) నవంబర్ 28న సబ్‌స్క్రిప్షన్‌ల కోసం ప్రారంభించగా, డిసెంబర్ 12, 2024న క్లోజ్ కానుంది. అయితే సబ్‌స్క్రిప్షన్‌లు కేటాయింపు నుండి 5 పని దినాలలోపు తిరిగి తెరవనున్నారు. యూనియన్ యాక్టివ్ మొమెంటమ్ ఫండ్ ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్. మొమెంటం థీమ్‌ను అనుసరించే స్కీమ్. ఇది మొమెంటం చూపించే స్టాక్‌లలో పెట్టుబడి పెడుతుంది. యూనియన్ యాక్టివ్ మొమెంటం ఫండ్, యాజమాన్య పరిమాణాత్మక నమూనాను అనుసరిస్తుంది. ఈ ఫండ్ పెట్టుబడిదారులకు స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడానికి నియమ నిబంధనలతో అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. మొమెంటంకు సంబంధించిన వివరాలను అందిస్తుంది. అయితే ఈ పెట్టుబడులు పూర్తిగా నియమ నిబంధనలపై ఆధారపడి ఉంటాయి. ఇందులో ఇన్వెస్ట్ చేయడం, పెట్టుబడిదారులకు లాభాలు అందించడం, వారి సమస్యలను సులభతరం చేస్తుంది. అంతేకాదు పెట్టుబడులపై నిరంతరం పర్యవేక్షిస్తుందని కో-ఫండ్ మేనేజర్ గౌరవ్ చోప్రా తెలిపారు. ఇది ఒక ఈక్విటి ఫండ్ లాంటిది. ఇందులో కొన్ని ఫండ్స్ సమ్మేళాలను కలిగి ఉంటుంది. అందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ లాభాలు పొందవచ్చు. యాక్టివ్ మమూమెంట్ ఫండ్ ప్రణాళిక 15 ఏళ్లుగా పలు రకాల ఫండ్స్ ఫాలో అవుతూ యూనియన్ యాక్టివ్ ఫండ్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది. ధర పెరుగుదల, స్థిరమైన లాభాలు, ఈక్విటి మొదలైన వాటితో ట్రస్ట్ ముందుకు సాగుతోంది. అంతేకాకుండా ఈ ట్రస్ట్‌పై పెట్టుబడిదారుల నమ్మకాన్ని చేకూరుస్తోంది. ఈ ఫండ్ పెట్టుబడిదారులకు సరైన స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేయడానికి మంచి వ్యూహాలను అందిస్తుంది. అలాగే ఈ ఫండ్‌లో పెట్టుబడులపై పూర్తిగా నియమ నిబంధనలతో ఉంటాయి. సంజయ్ బెంబాల్కర్, హెడ్ ఈక్విటీ జోడించారు, "మొమెంటం పెట్టుబడిదారులు ఎలా వ్యవహరిస్తారు అనే దాని గురించి ఈక్విటీ హెడ్ సంజయ్ బెంబాల్కర్ మాట్లాడారు. ఇన్వెస్టర్లకు సరైన సమాచారం అందించడం, స్టాక్ ధరలను పెంచడం, పెట్టుబడిదారులు లాభాలు అర్జించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. అన్ని స్కీమ్ సంబంధిత వివరాలు పూర్తిగా తెలుసుకొని ఇన్వెస్ట్ చేయడం మంచిది.

### వికారాబాద్ కుర్రోడి సత్తా రూ.2 కోట్ల

## ప్యాకేజీతో అమెజాన్‌లో కొలువు




తెలంగాణ కుర్రోడు దిగ్గజ వ్యాపార సంస్థ అమెజాన్ లో భారీ ప్యాకేజీతో కొలువు దక్కించుకున్నాడు. ఎక్కడో మారుమూల గ్రామంలో చదువుకుని అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన అమెజాన్ లో ఉన్నత కొలువు దక్కడంటై గ్రామస్థులతో పాటు, తల్లిదండ్రులు సైగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతానికి చెందిన ఓ యువకుడు ఏకంగా గ్రోబల్ ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్‌లో ఏడాదికి రూ.2 కోట్ల వార్షిక ప్యాకేజీతో కొలువు దక్కించుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇప్పటికే ఆఫర్ లెటర్ కూడా అందుకున్నాడు. ఈ క్రమంలో సోమవారం నుంచి ఉద్యోగంలో చేరేందుకు సిద్ధమయ్యాడు. అతనెవరో.. ఏం చదువుకున్నాడో.. ఆ వివరాలు మీకోసం.. వికారాబాద్ జిల్లాలోని బొంరాస్‌పేట మండలం తుంకిమెట్ల గ్రామానికి చెందిన అర్బాజ్ ఖురేషీ గురించే మనం చర్చిస్తుంది. అర్బాజ్ ఖురేషీకి చిన్నప్పటి నుంచే చదువుపై మక్కువ ఎక్కువ. ఐఐటీ పట్నాలో బీటెక్‌లో సీటు దక్కించుకున్న అర్బాజ్ ఖురేషీ 2019లో ఖురేషీ కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ డిగ్రీ పూర్తి చేశాడు. బీటెక్ మూడో ఏడాదిలో ఉండగానే.. ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ మెషిన్ లెర్నింగ్ ఎక్స్‌పర్ట్ గేల్ డయాస్ వద్ద 3 నెలలు ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేశాడు. ఆ తర్వాత బెంగళూరులోని మైక్రోసాఫ్ట్ రీసెర్చ్‌లో ఉద్యోగం రావడంతో.. అక్కడ రెండేళ్ల పాటు జాబ్ చేశాడు. అనంతరం అమెరికాకు వెళ్లి, అక్కడ యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ నుంచి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%), మెషిన్ లెర్నింగ్‌లో ఎంఎస్ పూర్తి చేశాడు. తాజాగా ప్రఖ్యాత వ్యాపార దిగ్గజం అమెజాన్ ఐటీ సంస్థలో కొలువు దక్కించుకున్నాడు. ఏకంగా రూ.2 కోట్ల వార్షిక వేతనంతో సోమవారం నుంచి విధుల్లో చేరనున్నాడు. ఖురేషీ తండ్రి యాసిన్ ఖురేషీ కూడా తెలంగాణలో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్‌గా ప్రస్తుతం పని చేస్తున్నారు. అర్బాజ్ ఖురేషీకి దక్కిన అరుదైన అవకాశం పట్ల తల్లిదండ్రులతో పాటు, గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.

### త్వరలో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా త్వరలో ఐపీఓకు రానున్నది. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ'కి ముసాయిదా పత్రాలు సమర్పించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఈ ఐపీఓ జరుగబోతున్నది. రూ.15,237 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళుతోంది. ఈ ఐపీఓలో ఎల్‌జీ ప్రమోటర్ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐఎన్సీ 10.18 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మోర్గాన్ స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, బోఫా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ బుక్, జేపీ మోర్గాన్ సంస్థలు ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27 వేల కోట్ల నిధులు సేకరించిన కొన్ని రోజులకే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళ్లడం ఆసక్తికర పరిణామం. దేశంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.. వాషింగ్ మిషన్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు విక్రయిస్తున్నది.

## 25 ఏళ్లు.. రూ.85 లక్షల కోట్లు

### ఎఫ్‌డీఐలకు అడ్డాగా భారత్.. డీపీఐఐటీ




సరళీకృత ఆర్థిక విధానాలతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)కు భారత్ కేంద్రంగా మారుతోంది. 2000 సంవత్సరం సెప్టెంబరు నుంచి 2024 సెప్టెంబరు మధ్య కాలంలో మన దేశం 1,03,340 కోట్ల డాలర్ల (సుమారు రూ.84.5 లక్షల కోట్లు) ఎఫ్‌డీఐని ఆకర్షించింది. పారిశ్రామిక, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డీపీఐఐటీ) ఆదివారం ఇందుకు సంబంధించిన గణాంకాలు విడుదల చేసింది. ఈక్విటీ పెట్టుబడులు, ఆ పెట్టుబడులపై వచ్చిన ఆదాయాన్ని తిరిగి పెట్టుబడిగా పెట్టడం, ఇతర మూలధన పెట్టుబడులన్నీ ఎఫ్‌డీఐ కోవలోకి వస్తాయి. ఈ పాతికేళ్లలో మన దేశానికి వచ్చిన మొత్తం ఎఫ్‌డీఐలో 25 శాతం ఒక్క మారిషస్ నుంచే రావడం విశేషం. సింగపూర్ (24 శాతం), అమెరికా (10 శాతం), నెదర్లాండ్ (7 శాతం), జపాన్ (6 శాతం), యూకే (5 శాతం), యూఏఈ (3 శాతం) వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# బ్లాక్ డ్రెస్‌లో టైగర్ బ్యూటీ దాంతో ఈ అమ్మడు



బ్లాక్ డ్రెస్‌లో టైగర్ బ్యూటీ 'సేవ్ ది టైగర్స్' వెబ్ సిరీస్‌తో పాటు రొమాంటిక్ సినిమాలో కీలక పాత్రలో నటించిన దేవియాని శర్మ ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తోంది. ఢిల్లీలో జన్మించిన ఈ అమ్మడు తెలుగు సినిమాల్లో రాణించేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. ఉత్తరాది ముద్దుగుమ్మల స్థాయిలో అందాల ఆరబోత చేస్తూ సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తోంది. నటిగా ఇప్పటికే నిరూపించుకున్నప్పటికీ ఆఫర్లు ఆశించిన స్థాయిలో రావడం లేదు. దాంతో ఈ అమ్మడు సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేస్తూ కన్నుల విందు చేసే ప్రయత్నం చేస్తోంది. దేవియాని శర్మ దాదాపు రెండు లక్షల మంది ఫాలోవర్స్‌ని ఇన్‌స్టాగ్రామ్ లో కలిగి ఉంది. తన ఇన్‌స్టా ఫాలోవర్స్ కోసం రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, తన వ్యక్తిగత విషయాలను, తన ప్రాజెక్ట్‌లకు సంబంధించిన విషయాలను షేర్ చేసుకుంటూ ఉంటుంది. తాజాగా ఇన్‌స్టాలో ఈమె షేర్ చేసిన ఫోటో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఎప్పటిలాగే అందమైన ఫోటోను షేర్ చేయడం ద్వారా దేవియాని శర్మ వార్తల్లో నిలిచింది. ఇంత అందంగా ఉన్న ఈ అమ్మడికి దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదని, రావాల్సిన ఆఫర్లు రావడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. బ్లాక్ కలర్ ఔట్ ఫిట్ లో క్లీవేజ్ షో చేస్తూ, బ్లాక్ కలర్ నెక్లెస్ ధరించిన దేవియాని శర్మ కవ్వించే విధంగా చూస్తూ, కుర్రకారు గుండెలను పిండేసే విధంగా ఫోజ్ తో కన్నుల విందు చేస్తుంది. ఈ మధ్య కాలంలో దేవియాని శర్మ షేర్ చేసిన ఫోటోల్లో ఇదే బెస్ట్ ఫోటో అంటూ కొందరు కామెంట్స్ చేస్తూ ఉంటే, బ్లాక్ డ్రెస్ లో చాలా బాగున్నారు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి మేకోవర్ తో సినిమాలో నటిస్తే మంచి గుర్తింపు వస్తుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఈ ఫోటోలు నెటిజన్స్ ను తెగ ఆకర్షించడంతో పాటు వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలతో పాటు దేవియాని శర్మ ఇన్‌స్టాగ్రామ్‌లో... అందం కళ్లను ఆకర్షిస్తుంది, కానీ దేశీ అమ్మాయి మాత్రం హృదయాన్ని ఆకర్షిస్తుందని కామెంట్ పెట్టింది. నిజంగానే ఈ అమ్మడు కళ్లకు అందంగా కనిపించడంతో పాటు, హృదయాన్ని సైతం ఆకర్షిస్తోంది. ఎంతో మంది గుండెలను ఈ ఫోటోలతో కొల్లగొడుతున్న దేవియాని శర్మ ముందు ముందు అయినా టాలీవుడ్ లో బిజీ అవ్వాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా ఇతర భాషల్లోనూ ఈమె ప్రయత్నాలు సాగించడం మంచిది. ముఖ్యంగా కోలీవుడ్‌లో ఇలాంటి ముద్దుగుమ్మలకు మంచి అవకాశాలు లభిస్తాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



# 'అఖండ 2'లో ఈ భామకు ఛాన్స్?

'కంచె' బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ బోల్డ్ ఫ్యాషన్ ఎంపికలు ఎప్పుడూ ఆశ్చర్యపరుస్తాయి. ట్రెడిషనల్ లుక్ లోను హాలి కంటెంట్‌ని అందించడంలో ప్రగ్య ప్రత్యేకత వేరు. ఇటీవల లోదుస్తుల బ్రాండ్ల ప్రచారంలో స్పీడ్ పెంచిన ప్రగ్య, కెల్విన్ క్లెయిన్ లాంటి పాపులర్ బ్రాండ్ కి ప్రచారం చేసింది. ప్రతిసారీ ప్రగ్య బోల్డ్ ఫోటోషూట్లు అంతర్జాలంలో సంచలనంగా మారాయి. / కానీ ఇప్పుడు దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రగ్య ఫ్యాషన్ ఎంపికలు హాట్ టాపిక్ గా మారాయి. ఇటీవలే తన స్నేహితురాళ్లు రకుల్ ప్రీత్ సింగ్, మంచు లక్ష్మితో కలిసి దీపావళి పార్టీలో సందడి చేసింది ప్రగ్య. ముంబైలో జరిగిన ఈ పార్టీలో స్నేహితులంతా ఫుల్‌గా చిల్ అయ్యారు. పార్టీ నుంచి ప్రగ్య ట్రెడిషనల్ అవతార్ కి సంబంధించిన ఫోటోలు వైరల్ అయ్యాయి. ఇంతలోనే ఇప్పుడు మరో కొత్త లుక్ తో అభిమానుల ముందుకు వచ్చింది. ఈసారి సాంప్రదాయ లెహంగా ధరించిన ప్రగ్య పాక్షికంగా అందాలను ఎర వేసే స్లీకీ బ్లౌజ్‌లో మత్తెక్కించింది. తుహినా శ్రీవాస్తవ రూపొందించిన అద్భుతమైన ఆకుపచ్చ రంగు దుస్తులు మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఎంపిక చేసుకున్న దుస్తులకు తగ్గట్టుగా డిజైనర్ ఆభరణాలు అంతే ఆకట్టుకున్నాయి. ప్రగ్య అందమైన స్టైల్, ఆహార్యం యువతరాన్ని క్లీన్ బౌల్డ్ చేస్తున్నాయి.ఈ ఘనత ఇటీవల ప్రగ్య ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహించిన 'ఖేల్ ఖేల్ మే' అనే కామెడీ డ్రామాలో గ్లామరస్ క్వీన్ పాత్రలో కనిపించింది. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్, తాప్సీ పన్ను, వాణి కపూర్, ఫర్దీన్ ఖాన్, అమ్మీ విర్క్, ఆదిత్య సీల్ సహ తారాగణం. ఈ సినిమా తర్వాత ప్రగ్య ఎన్బీకే 109లో నటిస్తోందని, 'అఖండ 2'లోను బోయపాటి అవకాశం కల్పిస్తున్నారని ప్రచారమవుతోంది. కానీ దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.





# మరోసారి డోస్ పెంచిన 'రాజా సాబ్' భామ

చూపు తిప్పుకోకుండా చేసే అందం, ఆకట్టుకునే అభినయంతో సినిమా రంగంలో తనదైన మార్కును చూపిస్తూ దూసుకుపోతోన్న లేడీ మాళవిక మోహనన్. ఫేమస్ సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్ కుమార్తెగా సినీ ప్రపంచానికి పరిచయం అయిన ఈ అమ్మడు.. 2013లోనే హీరోయిన్‌గా ప్రయాణాన్ని మొదలు పెట్టింది. కానీ, ఆ తర్వాత అంత వేగంగా సినిమాలు చేయడంలో మాళవిక విఫలం అయింది. మలయాళ ఇండస్ట్రీ నుంచి హీరోయిన్‌గా వచ్చిన మాళవిక మోహనన్.. ఆ తర్వాత దక్షిణాదిలోని అన్ని భాషల్లోనూ సినిమాలు చేసింది. అయితే, సుదీర్ఘమైన ప్రయాణంలో కొన్నింటిలో మాత్రమే మెరిసింది. ఇక, ఇప్పుడు మాళవిక మోహనన్.. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తోన్న 'ది రాజా సాబ్'లో హీరోయిన్‌గా చేస్తోంది. అలాగే, కార్తీ సరసన 'సర్దార్ 2' సినిమాను కూడా చేస్తూ ఫుల్ బిజీగా గడుపుతోంది. గతంలో కంటే ఇప్పుడు ఎంతో వేగంగా సినిమాలు చేస్తోన్న మాళవిక మోహనన్.. వీలైనంత ఎక్కువ సమయాన్ని సోషల్ మీడియాలోనే గడుపుతోంది. ఆ విషయం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ రూట్లోనే అమ్మడు తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్‌కు సంబంధించిన ఎన్నో విషయాలు, విశేషాలను తన అభిమానులతో పంచుకుంటోంది. తద్వారా తన ఫాలోయింగ్‌ను పెంచుకుంటోంది. సౌత్ ఇండియన్ హీరోయిన్, అందాల భామ మాళవిక మోహనన్ సోషల్ మీడియా వేదికగా ఊహించని గ్లామర్ ను హైలెట్ చేస్తోంది. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో ఈ స్టార్ డాటర్ మరింత ఎక్కువగా గ్లామర్ డోస్ పెంచేసింది. ఇందులో భాగంగానే తాజాగా మాళవిక మోహనన్ డిజైనర్ ట్రేడీషనల్ డ్రెస్‌లో దిగిన కొన్ని ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకుంది. మాళవిక మోహనన్ తాజాగా షేర్ చేసిన ఫొటోల్లో ఆమె అందాలు ఓ రేంజ్‌లో హైలైట్ అవుతున్నాయి. ఇంకేముంది.. ఈ పిక్స్‌కు నెటిజన్ల నుంచి అదిరిపోయే రీతిలో స్పందన లభిస్తోంది. ఫలితంగా 'ది రాజా సాబ్' హీరోయిన్ షేర్ చేసిన ఈ ఫొటోలు క్షణాల్లోనే ఫుల్ వైరల్ అయిపోయాయి. ఇక, ఈ పిక్స్‌కు చాలా మంది కుర్రాళ్లు తమదైన రీతిలో కామెంట్లను చేస్తూ హైలైట్ చేస్తున్నారు.



# సైలెంట్ కిల్లర్‌లా టాలీవుడ్‌లో కన్నడ బ్యూటీ



ఇటీవలి కాలంలో నిధి అగర్వాల్, రష్మిక మందన్న, నభా నటేష్, కృతి శెట్టి లాంటి కన్నడ భామలు తెలుగు సినీపరిశ్రమలో వరుసగా అవకాశాలు అందుకుంటున్న సంగతి తెలిసిందే. మలయాళీ భామలతో పోటీపడుతూ కన్నడం నుంచి కథానాయికల హవా టాలీవుడ్ లో పెరిగిందనడానికి ఇది సూచిక. ఇప్పుడు మరో కన్నడ బ్యూటీ టాలీవుడ్‌లో ఆరంగేట్రంతోనే వేవ్స్ క్రియేట్ చేస్తోంది. సైలెంట్ కిల్లర్ లా దూసుకొస్తున్న ఈ బ్యూటీ పేరు రుక్మిణి వసంత్. 2023లో కన్నడ దర్శకుడు హేమంత్ రావ్ తెరకెక్కించిన 'సప్త సాగరదాచే ఎల్లో - సైడ్ అండ్ సైడ్ %దీ% చిత్రాలలో రుక్మిణి తన చక్కటి నటనతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఆ తర్వాత కేజీఎఫ్ ప్రశాంత్ నీల్ కథ అందించిన భగీరలోను నటించింది. ఈ చిత్రం ఇటీవలే విడుదలైంది. నటిగా రుక్మిణికి మంచి మార్కులు పడ్డాయి. అదే క్రమంలో రుక్మిణి వసంత్‌కి టాలీవుడ్ లో విజయ్ దేవరకొండ సహా పలువురి సినిమాల్లో ఆఫర్లు వచ్చాయి. అయితే ఇంతలోనే రామ్ పోతినేని సరసన నటించేందుకు ఓకే చెప్పిందని కథనాలొచ్చాయి. రుక్మిణి వసంత్‌ను పలువురు చిత్రనిర్మాతలు సంప్రదించారని, వాస్తవానికి దాదాపు డజను స్క్రిప్టులు విన్నా కానీ దేనికీ సంతకం చేయడానికి పెద్దగా ఆసక్తి చూపలేదని తెలిసింది. కానీ చివరికి రామ్ పోతినేనితో కలిసి ఒక చిత్రానికి సంతకం చేసిందని సమాచారం. రవికిరణ్ కోలాతో కలిసి విజయ్ దేవరకొండ చిత్రంలో ఆమె నటిస్తుందని పుకార్లు వచ్చాయి.. కానీ ఆమె దానిని తిరస్కరించిందని కూడా కథనాలొచ్చాయి.తమిళంలో టాప్ స్టార్స్ విజయ్ సేతుపతి, శివకార్తికేయన్‌లతో సినిమాలకు సంతకాలు చేసింది. శివ రాజ్‌కుమార్ భైరతి రణగల్, భగీరా సహా పలు కన్నడ చిత్రాలలోను రుక్మిణి నటిస్తోంది. సేతుపతి సినిమా త్వరలో విడుదలకు రానుంది. ఇందులో తన షూటింగ్‌ను రుక్మిణి ముగించింది. శివకార్తికేయన్‌తో దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తెరకెక్కిస్తున్న చిత్రం ప్రస్తుతం సెట్స్‌పై ఉంది. శివరాజ్ కుమార్ భైరతి రణగల్ అనే చిత్రంలోను రుక్మిణి కథానాయిక. ఈ సినిమా ట్రైలర్ ఇటీవలే విడుదలై ఆకట్టుకుంది.రుక్మిణి వ్యక్తిగత విషయాలు పరిశీలిస్తే ఆసక్తికరం. అశోక చక్ర గ్రహీత కల్నల్ వసంత్ వేణుగోపాల్ కుమార్తె ఈ ప్రతిభావని. లండన్‌లోని రాయల్ అకాడమీ ఆఫ్ డ్రామాటిక్ ఆర్ట్స్ నుండి నటన నుండి పట్ట భద్రురాలైంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332